# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,78, | పేజీలు -12 | గురువారం - 15 - జనవరి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు..
## 14 రోజుల్లో రూ.52 వేలు పెరిగిన వెండి



ఫ్యూచర్ మార్కెట్లో ఒక్కరోజే రూ.12 వేలకు పైగా పెరిగిన వెండి ధర

రూ.1.43 లక్షల వద్ద ట్రేడ్ అవుతున్న 10 గ్రాముల బంగారం ధర

## నోటీసులు ఇస్తే సరిపోతుంది కదా... ఇంత దౌర్జన్యం అవసరమా?: కేటీఆర్



- తెలంగాణలో ముగ్గురు జర్నలిస్టులను పోలీసులు కిడ్నాప్ చేశారన్న కేటీఆర్
- రాజ్యాంగ హక్కులను రేవంత్ సర్కార్ కాలరాస్తోందని తీవ్ర ఆరోపణ
- ఇదేనా మీ 'మొహబ్బత్ కీ దుకాన్' అంటూ రాహుల్ గాంధీకి ప్రశ్న
- మీడియాపై దాడులు రేవంత్ పాలనకు నిదర్శనమని విమర్శ
- బెయిల్ వచ్చే సెక్షన్లకే ఇంత దౌర్జన్యమా అని నిలదీత



## ములుగు జిల్లాను తొలగిస్తున్నారని ప్రచారం... స్పందించిన మంత్రి సీతక్క

- ములుగు జిల్లాను తొలగిస్తారనే ప్రచారాన్ని విశ్వసించవద్దన్న మంత్రి
- పలు యూట్యూబ్ ఛానళ్ల ద్వారా జిల్లాపై తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని విమర్శ
- జిల్లా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టీకరణ

# 16, 17, 18 తేదీల్లో తొలి విడత.. ఫిబ్రవరి 3 నుంచి మలి విడత

### ముఖ్యమంత్రి జిల్లాల పర్యటన షెడ్యూల్ ఖరారు

జిల్లాల పర్యటన ఇలా..

| తేదీ | ప్రాంతం |
|---|---|
| జనవరి 16 | నిర్మల్ |
| జనవరి 17 | జడ్చర్ల, మహబూబ్‌నగర్ |
| జనవరి 18 | పాలేరు, ఖమ్మం |
| ఫిబ్రవరి 3 | మిర్యాలగూడ |
| ఫిబ్రవరి 4 | జగిత్యాల |
| ఫిబ్రవరి 5 | చేవెళ్ల |
| ఫిబ్రవరి 6 | భూపాలపల్లి |
| ఫిబ్రవరి 7 | మెదక్ |
| ఫిబ్రవరి 8 | నిజామాబాద్ |

మున్సిపల్ ప్రచారం, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, 'ఉపాధి హామీ'నిరసనలు

బహిరంగ సభలతో పాటు వీలున్న చోట్ల కార్నర్ మీటింగ్‌లు



హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాల పర్యటన ఈ దఫా త్రిముఖ వ్యూహంతో ముందుకు సాగనుంది. త్వరలోనే మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో ప్రచారం, పలుచోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు ఉపాధి పథకం నుంచి మహాత్మాగాంధీ పేరును తొలగించడానికి నిరసనగా సభలు నిర్వహిస్తారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లాల వారీగా రెండు దఫా ల పర్యటనకు షెడ్యూల్ ఖరారైంది. మిగతా.. 2లో

## రాహుల్ గాంధీ పర్యటన అనంతరం.. డి.కె. శివకుమార్ ఆసక్తికర పోస్టు



మంగళవారం నాడు మైసూరులో పర్యటించిన రాహుల్ గాంధీ

రాహుల్ గాంధీ పర్యటన వేళ మరోసారి చర్చనీయాంశంగా మారిన సీఎం మార్పు అంశం

## 40 ఏళ్లుగా ఉగ్రవాదంపై కెనడాకు చెబుతున్నాం.. కానీ! భారత రాయబారి విమర్శలు





ఉగ్రవాదాన్ని అరికట్టడంలో 40 ఏళ్లుగా విఫలమవుతున్నారని ఆగ్రహం

భారత వ్యతిరేక కుట్రలకు ఒట్టావా కేంద్రంగా మారుతోందని ఆరోపణ

# రూ.126 కోట్ల ప్రాజెక్టుకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన

కృష్ణమ్మ జలాలు వెంకన్న చెంతకు చేరేలా..!

నారావారిపల్లెలో ముగ్గుల పోటీని తిలకిస్తున్న చంద్రబాబు



తిరుపతి: శ్రీశైలం నుంచి వస్తున్న కృష్ణా జలాలతో తిరుమల, తిరుపతి తాగునీటి ఎద్దడి తీర్చేందుకు రూ.126 కోట్లతో చేపట్టిన పనులకు చంద్రగిరి మండలం మూలపల్లె వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం శంకుస్థాపన చేశారు. నీవా బ్రాంచి కాలువ నుంచి కల్యాణి జలాశయం, మూలపల్లె, కంటిమడుగు, వెంకట్రాయుని, నాగపట్ల చెరువులకు నీరు మళ్లించి 1,150 ఎకరాల ఆయకట్టు స్థిరీకరించడంతో పాటు 5లక్షల మంది ప్రజల తాగునీటి ఇక్కట్లు తీర్చే ఈ ప్రాజెక్టు శిలాఫలకాన్ని సీఎం ఆవిష్కరించారు. ఎ.రంగంపేట-భీమవరం రోడ్డు నుంచి శేషాచల లింగేశ్వరస్వామి ఆలయం వరకు నిర్మించిన రహదారిని ప్రారంభించారు. రూ.4.27 కోట్లతో నిర్మించిన విద్యుత్తు ఉపకేంద్రం, నారావారిపల్లె సీహెచ్‌సీలో సంజీవని ప్రాజెక్టు, మిగతా.. 2లో



# కుంభమేళా స్థాయిలో మేడారం జాతర నిర్వహణకు ఏర్పాట్లు

- మేడారం జాతరకు 3 కోట్ల మంది.. చరిత్రలో తొలిసారి భారీ ఏర్పాట్లు
- రికార్డు స్థాయిలో రూ. 251 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- సుమారు 3 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా
- సమాచారం కోసం 'మై మేడారం' వాట్సాప్ చాట్‌బాట్ ప్రారంభం
- ట్రాఫిక్ పర్యవేక్షణకు డ్రోన్ల వినియోగం



హైదరాబాద్: ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగ అయిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరను కుంభమేళా తరహాలో మిగతా.. 2లో



## బీజేపీతో పొత్తుపై విజయ్ పార్టీ స్పందన

- తమిళనాడులో పెరుగుతున్న ఎన్నికల వేడి
- డీఎంకేను ఓడించే లక్ష్యంతో ముందుకు సాగుతున్న విజయ్
- బీజేపీతో కలిసే ప్రసక్తే లేదన్న టీవీకే డిప్యూటీ జనరల్ సెక్రటరీ

## కేంద్ర మంత్రి నివాసంలో పొంగల్ వండిన ప్రధాని నరేంద్ర మోదీ

- కేంద్ర మంత్రి మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు
- ప్రపంచవ్యాప్తంగా తమిళులకు శు భాకాంక్షలు తెలిపిన మోదీ
- తమిళనాడు సాంస్కృతిక వారసత్వాన్ని ప్రశంసించిన మోదీ



ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పొంగల్ వంటకం తయారు చేశారు. ఢిల్లీలోని కేంద్ర మంత్రి మురుగన్ నివాసంలో జరిగిన పొంగల్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ తొలుత పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పొంగల్ వండి, గోవులకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు తదితరులు మిగతా.. 2లో

## తొలిసారిగా ఏఐ సాంకేతికతతో 'కేర్ అండ్ గ్రో' యాప్ అమ్మ చేతిలోనే పిల్లల భవిత



నారావారిపల్లె వేదికగా ప్రారంభించిన సీఎం చంద్రబాబు

రాష్ట్రవ్యాప్తంగా అమలుకు శ్రీకారం

తిరుపతి: పిల్లల ఎదుగుదల అంటే పౌష్టికాహారం, ఎత్తు, బరువు మాత్రమే కాదు.. అంతకుమించిన 'మేధోసంపత్తి' అని చాటిచెప్పేలా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో ఓ విప్లవాత్మక కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. ఆరేళ్లు నిండేలోపే 90% మెదడు ఎదుగుదల పూర్తవుతుందన్న శాస్త్రీయ వాస్తవాన్ని ఆధారంగా చేసుకుని.. చిన్నారుల సమగ్ర వికాసమే లక్ష్యంగా ఏఐ సాంకేతికతతో రూపొందించిన 'కేర్ అండ్ గ్రో' మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి నారావారిపల్లెలో ప్రారంభించారు. మిగతా.. 2లో



## భారత్ లో పర్యటించనున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ

- జెలెన్‌స్కీ త్వరలో భారత్ పర్యటనకు రానున్నారన్న ఉక్రెయిన్ రాయబారి ఒలెక్సాండర్ పోలిష్‌చుక్
- ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై విస్తృత స్థాయి చర్చలు జరగనున్నాయని వెల్లడి
- సంయుక్త కమిషన్ సమావేశాన్ని నిర్వహించేందుకు రెండు దేశాలు సిద్ధమవుతున్నాయన్న ఒలెక్సాండర్

## భారత్ లో పర్యటించనున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ

ఢిల్లీ: ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలొదిమిర్ జెలెన్‌స్కీ త్వరలో భారత పర్యటనకు రానున్నారని ఉక్రెయిన్ రాయబారి ఒలెక్సాండర్ పోలిష్‌చుక్ వెల్లడించారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో జెలెన్‌స్కీ సమావేశమవుతారని, ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై విస్తృత స్థాయి చర్చలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. భారత్, ఉక్రెయిన్ సంయుక్త కమిషన్ సమావేశాన్ని నిర్వహించేందుకు రెండు దేశాలు సన్నద్ధమవుతున్నాయని ఆయన తెలిపారు. గుజరాత్‌లో జరిగిన ఓ అధికారిక కార్యక్రమంలో పోలిష్‌చుక్ మాట్లాడుతూ.. అధ్యక్షుడు జెలెన్‌స్కీ భారత దేశాన్ని సందర్శించేందుకు అంగీకరించారని చెప్పారు. ఈ సంయుక్త కమిషన్ సమావేశం ప్రభుత్వ స్థాయి వేదికగా ఉండి, సహకారానికి సంబంధించిన నిర్దిష్ట రంగాలపై చర్చలకు అవకాశం కల్పిస్తుందని వివరించారు. ముఖ్యంగా ఔషధాలు, పరిశ్రమలు, ఓడరేవుల అభివృద్ధి, పర్యాటకం వంటి రంగాల్లో ఉన్న వ్యాపార అవకాశాలపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు. గుజరాత్‌లో అందుబాటులో ఉన్న సామర్థ్యాలపై ఉక్రెయిన్ ప్రత్యేక ఆసక్తి చూపుతోందని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న రష్యా – ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు శాంతి చర్చలు జరుగుతున్నప్పటికీ, ఇప్పటివరకు స్పష్టమైన ఫలితం కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ శాంతి చర్చలకు మధ్యవర్తిత్వం వహించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఇదివరకే ప్రకటించారు. ఇటీవల రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్ పర్యటన సందర్భంగా కూడా యుద్ధాన్ని విరమించాలని ప్రధాని మోదీ ఆయనను కోరిన విషయం విదితమే.

## ములుగు జిల్లాను తొలగిస్తున్నారని ప్రచారం...
### స్పందించిన మంత్రి సీతక్క

హైదరాబాద్: ములుగు జిల్లాను తొలగిస్తున్నారంటూ జరుగుతోన్న ప్రచారంపై మంత్రి సీతక్క స్పందించారు. తెలంగాణలో ఇటీవల జిల్లాల పునర్వ్యవస్థీకరణ అంశం చర్చకు దారి తీసింది. వివిధ జిల్లాలు రద్దవుతున్నాయంటూ ఆయా జిల్లాల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. అయితే, ఈ ప్రచారాన్ని ఆయా జిల్లాలకు సంబంధించిన అధికార పార్టీ నాయకులు ఎప్పటికప్పుడు ఖండిస్తున్నారు. జనగామ జిల్లా రద్దవుతోందంటూ రెండు రోజుల క్రితం ప్రచారం జరగగా, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఖండించారు. తాజాగా ములుగు జిల్లాపై అలాంటి ప్రచారం సాగుతోంది. ములుగు జిల్లాను తొలగిస్తున్నారని జరుగుతోన్న ప్రచారాన్ని విశ్వసించవద్దని మంత్రి సీతక్క అన్నారు. పలు యూట్యూబ్ ఛానళ్ల ద్వారా జిల్లాపై తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై, కాంగ్రెస్ పార్టీపై బురద జల్లేందుకే ఈ విధంగా ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జిల్లాల పునర్విభజన శాస్త్రీయంగా జరగలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. అందుకే మరోసారి జిల్లాల పునర్విభజన గురించి ముఖ్యమంత్రి మాట్లాడారని తెలిపారు. ములుగు జిల్లా అభివృద్ధిపై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని ఆమె తెలిపారు. ఎందరో పోరాటాలు, త్యాగాల వల్ల ములుగు జిల్లా ఏర్పడిందని అన్నారు.

### భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు..
## 14 రోజుల్లో రూ.52 వేలు పెరిగిన వెండి

ఢిల్లీ: ఫ్యూచర్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు భారీగా పెరగాయి. భౌగోళిక ఉద్రిక్తతలతో పాటు అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు ఖరీదైన లోహాల ధరల పెరుగుదలకు దోహదపడ్డాయి. ఇరాన్‌లో పౌరుల ఆందోళనలు, ఉక్రెయిన్-రష్యా మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు బంగారం, వెండి ధరల పరుగుకు అనుకూలంగా మారాయి. ఫ్యూచర్ మార్కెట్‌లో కిలో వెండి ధర ఒక్కరోజే రూ.12 వేలకు పైగా పెరగగా, కొత్త సంవత్సరంలో రూ.52 వేలు పెరగడం విశేషం. ఫ్యూచర్ మార్కెట్‌లో కిలో వెండి ధర మార్చి డెలివరీ కాంట్రాక్ట్ ఈరోజు రూ.12,803 పెరిగి రూ.2.87 లక్షలకు చేరుకుంది. బంగారం 10 గ్రాములు రూ.1.43 లక్షల వద్ద ట్రేడ్ అవుతోంది. వెండి ధర నాలుగు రోజుల్లోనే రూ.35 వేలు పెరిగింది. గత ఏడాది డిసెంబర్ 31 నాటికి రూ.2.35 లక్షలుగా ఉన్న వెండి ధర 2026లో రూ.52 వేలు పెరిగింది. ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం ఫిబ్రవరి కాంట్రాక్ట్ ఒక్కరోజులో రూ.932 పెరిగి రూ.1.43 లక్షలకు చేరుకుని సరి కొత్త రికార్డును నమోదు చేసింది.

స్పాట్ బంగారం ధర

హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల స్పాట్ గోల్డ్ ధర రూ.1,47,600, 22 క్యారెట్ల పసిడి రూ.1,31,650గా నమోదయింది. స్పాట్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.2,88,300గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం ధర రూ.4,638.75 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతుండగా, వెండి డాలర్ల 90 డాలర్ల ఎగువన కొనసాగుతోంది.

### నోటీసులు ఇస్తే సరిపోతుంది కదా...
## ఇంత దౌర్జన్యం అవసరమా?: కేటీఆర్

హైదరాబాద్: తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ముగ్గురు జర్నలిస్టులను పోలీసులు అపహరించారని ఆరోపిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో మీడియాపై దమనకాండ కొనసాగుతోందని ధ్వజమెత్తారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి ఆయన ఘాటుగా స్పందించారు. "రాహుల్ గాంధీ గారూ.. మీరు నడుపుతున్న 'మొహబ్బత్ కీ దుకాన్' తెలంగాణ శాఖ, పౌరుల రాజ్యాంగ హక్కులను ఎలా కాలరాస్తోందో గమనిస్తున్నారని ఆశిస్తున్నా" అని కేటీఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. మంగళవారం రాత్రి రాష్ట్ర పోలీసులు ముగ్గురు జర్నలిస్టులను అపహరించారని, ఒకరి ఇంటి తలుపులు బద్దలుకొట్టి మరీ లోపలికి ప్రవేశించారని ఆరోపించారు. కేవలం బెయిల్ ఇవ్వదగిన సెక్షన్లు ఉన్న కేసులో, బీఎన్ఎస్ సెక్షన్ 35 ప్రకారం నోటీసులు ఇస్తే సరిపోయేదానికి ఇంత దౌర్జన్యం అవసరమా అని ఆయన ప్రశ్నించారు. మీడియా, డిజిటల్ మీడియాపై ఈ తరహా అణచివేత ధోరణి ఇప్పుడు రేవంత్ రెడ్డి పాలనకు ఒక నమూనాగా మారిందని కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటన ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

## రాహుల్ గాంధీ పర్యటన అనంతరం..
### డి.కె. శివకుమార్ ఆసక్తికర పోస్టు

కర్ణాటక: కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశం గత కొన్నేళ్లుగా చర్చనీయాంశంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నిన్న కర్ణాటకలో పర్యటించిన సందర్భంగా ఈ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ సోషల్ మీడియాలో చేసిన ఒక పోస్ట్ ఆసక్తికర చర్చకు దారి తీసింది. "ప్రయత్నాలు విఫలమైనప్పటికీ ప్రార్థనలు ఎన్నటికీ విఫలం కావు" అంటూ ఆయన చేసిన పోస్ట్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. రాహుల్ గాంధీ మంగళవారం మైసూరులో పర్యటించిన విషయం విదితమే. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ తదితర ముఖ్య నేతలతో ఆయన కొంతసేపు సమావేశమయ్యారు. రాష్ట్రంలో అధికార పంపిణీ వ్యవహారంపై వారి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. అధికార మార్పిడి అంశంపై స్పష్టతనివ్వాలని సిద్ధరామయ్య కోరినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో శివకుమార్ చేసిన ట్వీట్ ప్రాధాన్యత సంతరించుకుంది.

### 40 ఏళ్లుగా ఉగ్రవాదంపై కెనడాకు చెబుతున్నాం.. కానీ!
## భారత రాయబారి విమర్శలు

ఢిల్లీ: కెనడా గడ్డ నుంచి జరుగుతోన్న ఉగ్రవాద కుట్రల గురించి తాము పదేపదే చెబుతున్నప్పటికీ, దానిని అరికట్టడంలో కెనడా 40 సంవత్సరాలుగా విఫలమవుతోందని కెనడాలోని భారత హైకమిషనర్ దినేశ్ పట్నాయక్ విమర్శించారు. భారత్ వ్యతిరేక కుట్రలకు ఒట్టావా కేంద్రంగా మారుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కెనడా మీడియా సంస్థ సీబీసీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసులో భారత్‌పై ఆరోపణలు చేయడాన్ని ఆయన ఖండించారు. నాలుగు దశాబ్దాలుగా కెనడా దేశాధినేతలు ఎవరైనా ఉగ్రవాద కట్టడికి చర్యలు చేపట్టారా అని ప్రశ్నించారు. భారత్ ఆధారాలు సమర్పించిన వివిధ కేసుల్లో ఒక్కరికైనా శిక్ష పడిందా అని నిలదీశారు. ఉగ్రవాదం విషయంలో కెనడా ద్వంద్వ ప్రమాణాలను పాటిస్తోందని ఆయన ఆరోపించారు. ఉగ్రవాదుల గురించి భారత్ మాట్లాడినప్పుడు ఆధారాలు కావాలని డిమాండ్ చేస్తోన్న కెనడా ప్రభుత్వం, మన దేశంపై ఆరోపణలు చేసినప్పుడు మాత్రం ఆధారాలు చూపించడం లేదని అన్నారు. నిజ్జర్ హత్యలో భారత ఏజెంట్ల పాత్రపై కచ్చితమైన సమాచారం ఉందని కెనడా చెబుతున్నప్పుడు, అందుకు తగిన ఆధారాలు చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. నిజ్జర్ హత్యకు సంబంధించి కెనడాలో నలుగురు వ్యక్తులపై కేసు నమోదయిందని, కానీ భారత ప్రభుత్వంపై ఎలాంటి అభియోగాలు లేవని ఆయన స్పష్టం చేశారు.

## బీజేపీతో పొత్తుపై విజయ్ పార్టీ స్పందన

తమిళనాడు: తమిళనాడులో ఎన్నికల వేడి పెరుగుతోంది. ప్రముఖ సినీ నటుడు విజయ్ సొంత పార్టీ టీవీకేను స్థాపించి ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో అధికార డీఎంకేను ఓడించాలనే లక్ష్యంతో ఆయన ముందుకు సాగుతున్నారు. మరోవైపు, పొత్తులకు సంబంధించి పలు వార్తలు కూడా హల్ చల్ చేస్తున్నాయి. బీజేపీతో విజయ్ పార్టీ పొత్తు పెట్టుకుంటుందనే ప్రచారం కూడా సాగుతోంది. ఈ అంశంపై టీవీకే డిప్యూటీ జనరల్ సెక్రటరీ నిర్మల్ కుమార్ పూర్తి క్లారిటీ ఇచ్చారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ... తమ పార్టీ సైద్ధాంతికంగా బలమైన పునాదిపై నిలబడిందని, ప్రత్యర్థులు ఎన్ని కుట్రలు చేసినా వెనక్కి తగ్గేది లేదని గట్టిగా చెప్పారు. బీజేపీతో మాకు ఎలాంటి సైద్ధాంతిక పొంతన లేదు, అందుకే ఆ పార్టీతో కలిసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. టీవీకే సొంత బలంతోనే, స్వతంత్రంగా ప్రజల ముందుకు వెళుతుందని ఆయన పేర్కొన్నారు. ఇక విజయ్ తాజా సినిమా 'జన నాయగన్' సెన్సార్ వివాదంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన మద్దతు వ్యాఖ్యలను టీవీకే హార్దికంగా స్వాగతించింది. భావప్రకటన స్వేచ్ఛను అడ్డుకుంటున్న తరుణంలో రాహుల్ మద్దతు తమకు భారీ బలాన్నిచ్చిందని పార్టీ వర్గాలు తెలిపాయి. రాహుల్ గాంధీ "జన నాయగన్‌ను బ్లాక్ చేయడం తమిళ సంస్కృతిపై దాడి" అంటూ మోదీని టార్గెట్ చేశారు. "మోదీజీ, తమిళ ప్రజల స్వరాన్ని అణచివేయలేరు" అని ట్వీట్ చేశారు.

### కేంద్ర మంత్రి నివాసంలో పొంగల్ వండిన
## ప్రధాని నరేంద్ర మోదీ

మొదటి పేజి తరువాయి

కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. పొంగల్ పండుగ సందర్భంగా తమిళనాడు ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమిళులకు మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రాష్ట్ర రైతులను, తమిళనాడు సాంస్కృతిక వారసత్వాన్ని ప్రశంసించారు. పొంగల్ పండుగ తమిళుల గొప్ప సంప్రదాయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. "ప్రియమైన భారతీయులారా, వణక్కం. పొంగల్ సందర్భంగా మీకు, మీ కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు.

## రూ.126 కోట్ల ప్రాజెక్టుకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన

మొదటి పేజి తరువాయి

నారావారిపల్లె సీహెచ్‌సీలో సంజీవని ప్రాజెక్టు, నైపుణ్య శిక్షణ భవనాన్ని ప్రారంభించారు. తిరుపతిలోని రుయా ఆసుపత్రి ఆవరణలో రోగుల సహాయకుల వసతిభవనం, ఎస్వీయూలో బాలుర, బాలికల వసతిగృహాలను వర్చువల్‌గా ప్రారంభించారు. ఎస్వీయూలో ప్రయోగశాల, అకడమిక్ భవనం రెండో అంతస్తు, ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 'సంజీవని' ప్రాజెక్టును చిత్తూరు జిల్లాకు విస్తరిస్తున్నట్టు సీఎం ప్రకటించారు. సోమవారం రాత్రి కుమారుడు, మంత్రి నారా లోకేశ్‌తో కలిసి స్వగ్రామం నారావారిపల్లెకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం గ్రామంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో కుటుంబసభ్యులతో కలిసి పాల్గొన్నారు.

దేవాంశ్, ఆర్యవీర్ ఆటలు చూసి మురిసి

నారావారిపల్లెలోని మైదానంలో 'శాప్' ఆధ్వర్యంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు 14 రకాల క్రీడాపోటీలు నిర్వహించారు. సమీప గ్రామాల నుంచి 74మంది విద్యార్థులు పాల్గొన్నారు. మంత్రి లోకేశ్, బ్రాహ్మణిల కుమారుడు దేవాంశ్, విశాఖ ఎంపీ శ్రీభరత్, తేజస్వినిల కుమారుడు ఆర్యవీర్ వారితో కలిసిపోయారు. కుర్చీలాట, లెమన్ అండ్ స్పూన్, గోనెసంచితో నడక తదితర పోటీల్లో దేవాంశ్, ఆర్యవీర్ పాల్గొన్నారు. పోటీలు జరిగినంత సేపు చంద్రబాబు, భువనేశ్వరి, లోకేశ్, బ్రాహ్మణి, నందమూరి వసుంధర ఉల్లాసంగా కనిపించారు. విజేతలకు చంద్రబాబు, భువనేశ్వరి బహుమతులు పంపిణీ చేశారు. శ్రీభరత్, తేజస్విని పోటీలు, బహుమతుల ప్రదానోత్సవాన్ని వీడియో తీశారు. అంతకుముందు తితిదే కల్యాణ మండపం ప్రాంగణంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించగా ముఖ్యమంత్రి దంపతులు, బ్రాహ్మణి పరిశీలించారు. సీఎం చంద్రబాబు తొలుత ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నారావారిపల్లె, కందులవారిపల్లె గ్రామస్థులను ఆప్యాయంగా పలకరించారు. భువనేశ్వరి మహిళలతో ముచ్చటించారు. 'కేర్ అండ్ గ్రో'కు ప్రశంసలు: నారావారిపల్లెలో ప్రకృతి వ్యవసాయ, చిరుధాన్యాల స్టాళ్లను సీఎం చంద్రబాబు పరిశీలించారు. అంగన్వాడీ చిన్నారుల్లో శారీరక, మానసిక లోపాలను గుర్తించి సరిదిద్దే 'కేర్ అండ్ గ్రో' కార్యక్రమాన్ని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా పిల్లలను ఆప్యాయంగా పలకరించారు. గతంలో పశువులు 30 శాతమే చూలు కడుతుండగా 'ఎద క్రమబద్ధీకరణ' ప్రాజెక్టుతో అది 63 శాతానికి పెరిగిందని ముఖ్యమంత్రికి కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు.

### తొలిసారిగా ఏఐ సాంకేతికతతో
## 'కేర్ అండ్ గ్రో' యాప్

మొదటి పేజి తరువాయి

'ఆంధ్రా మదర్స్ చైల్డ్ సక్సెస్' పేరుతో ఈ యాప్ అందుబాటులోకి వచ్చింది.

పౌష్టికాహారం ఒక్కటే సరిపోదు

అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల శారీరక ఆరోగ్యంపైనే దృష్టిపెడతారు. కానీ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈ యాప్‌తో పిల్లల మెదడు పనితీరు, భాషా నైపుణ్యాలు, సామాజిక ప్రవర్తన, గ్రహణశక్తి లాంటి కీలకాంశాలను పరీక్షిస్తారు. 0-6 ఎర్లీ చైల్డ్‌హుడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా స్వర్ణనారావారిపల్లెలో పైలట్ ప్రాజెక్టుగా 8 అంగన్‌వాడీ కేంద్రాల్లోని 271 మంది పిల్లలపై జరిపిన పరీక్షల్లో సానుకూల ఫలితాలు వచ్చాయి. స్క్రీనింగ్ తర్వాత 4% పిల్లల్లో తీవ్రమైన ఎదుగుదల లోపాలు ఉన్నట్లు గుర్తించారు. వాటిని సరైన సమయంలో గుర్తించకపోతే వారు భవిష్యత్తులో వెనుకబడిపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఏఐ సాయంతో ఇంటివద్దే శిక్షణ

స్క్రీనింగ్: అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు ఏఐ ఆధారిత స్క్రీనింగ్ ద్వారా 20 నిమిషాలపాటు తెలుగులోనే సులభమైన ప్రశ్నలు వేసి, వారి మెదడు వికాసాన్ని అంచనావేస్తారు. పరీక్ష తర్వాత పచ్చరంగు వస్తే పిల్లల ఎదుగుదల బాగున్నట్లు, ఎరుపు వస్తే వెనకబడి ఉన్నట్లు గుర్తిస్తారు. వ్యక్తిగత ప్రణాళిక: అందరికీ ఒకే రకమైన పాఠాలు కాకుండా, వెనకబడిన పిల్లలకు ప్రత్యేకమైన 'కస్టమైజ్డ్ బ్రెయిన్ డెవలప్‌మెంట్ ప్లాన్' ఇస్తారు. బుక్‌లెట్లు, ఆడియో, వీడియో కృత్యాలను యాప్ ద్వారా అందిస్తారు.

తల్లులే టీచర్లు

యాప్‌లో సూచించిన కృత్యాలను (ప్రాబ్లమ్ సాల్వింగ్, మోటార్ స్కిల్స్) తల్లులు ఇంట్లోనే చేయించాలి. పిల్లలు ఆ పనులు చేస్తున్నప్పుడు వీడియో తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. నిపుణులు వాటిని పరిశీలించి పిల్లల ప్రగతిని ట్రాక్ చేస్తారు. ఆరునెలలకోసారి పరీక్షించి పిల్లల్లో వచ్చిన మార్పును గమనిస్తారు. ఉదాహరణకు ఒక పిల్లాడు సరిగ్గా మాట్లాడలేకపోతే, అతనికి 'స్పీచ్‌థెరపీ' లాంటి చిన్నచిన్న వ్యాయామాలు చేయించి, ఆ వీడియోలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. అందుకే ఈ విధానంలో తల్లుల పాత్ర కీలకం.

ఫలితాలు అద్భుతం.. గణాంకాలే సాక్ష్యం

పైలట్ ప్రాజెక్టులో భాగంగా తల్లులు 813 రకాల కృత్యాలను ఇంట్లోనే పూర్తిచేయగా.. రెండోసారి నిర్వహించిన స్క్రీనింగ్‌లో 60% పిల్లల్లో గణనీయమైన అభివృద్ధి కనిపించింది.

### 16, 17, 18 తేదీల్లో తొలి విడత..
## ఫిబ్రవరి 3 నుంచి మలి విడత

మొదటి పేజి తరువాయి

16 నుంచి షురూ

తొలి విడతలో ఈనెల 16, 17, 18 తేదీల్లో ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాలకు వెళ్తారు. అక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడంతోపాటు పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తారు. నిర్మల్, మహబూబ్‌నగర్‌లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలకు హాజరవుతారు. 19వ తేదీన మేడారం వెళ్తారు. అదే రోజు సింగపూర్, అమెరికా దేశాల పర్యటనకు వెళ్తారు. ఫిబ్రవరి 1న హైదరాబాద్ తిరిగి వస్తారు. మరుసటి రోజు వీలును బట్టి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

రెండో విడతలో ఆరు రోజులు

ఫిబ్రవరి 3 నుంచి మలి విడత జిల్లాల పర్యటనకు శ్రీకారం చుడతారని సీఎంవో వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు ఖరారైన షెడ్యూల్ ప్రకారం ఆయున ఫిబ్రవరి 3వ తేదీ నుంచి ఆరు రోజుల పాటు ఆరు ఉమ్మడి జిల్లాల్లో పర్యటిస్తారు. వరుసగా నల్లగొండ, కరీంనగర్, రంగారెడ్డి, వరంగల్, మెదక్, నిజామాబాద్ జిల్లాలకు వెళతారు. తొలి దఫా తరహాలోనే వీలును బట్టి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తారు. కార్యకర్తలతో సమావేశాలు, కార్నర్ మీటింగ్‌ల ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. ఆయా ప్రాంతాల్లో బహిరంగ సభలకు హాజరవుతారు. ఇక ఉపాధి హామీ పథకం విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా పార్టీ ఆధ్వర్యంలో బహిరంగ సభలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సభలను విజయవంతం చేసే బాధ్యతను స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఆయా జిల్లాల మంత్రులు, ఇన్‌చార్జి మంత్రులకు టీపీసీసీ అప్పగించనుంది. కాగా చివరి రోజు, రెండు రోజుల్లో సీఎం వెళ్లే మెదక్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన షెడ్యూల్ ఇంకా పూర్తి స్థాయిలో ఖరారు కావాల్సి ఉంది.

## కుంభమేళా స్థాయిలో మేడారం జాతర నిర్వహణకు ఏర్పాట్లు

మహా జాతరను కుంభమేళా తరహాలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 28 నుంచి 31 వరకు జరిగే ఈ జాతరకు సుమారు 3 కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం సచివాలయంలో మంత్రులు సీతక్క, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి ఈ జాతర కోసం రూ. 251 కోట్లు మంజూరు చేశారని మంత్రులు తెలిపారు. భక్తుల రద్దీ, ట్రాఫిక్‌ను పర్యవేక్షించేందుకు డ్రోన్లను ఉపయోగించాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం జాతర సమాచారం, పార్కింగ్, రూట్ మ్యాప్ వివరాలతో ప్రత్యేక మొబైల్ యాప్, క్యూఆర్ కోడ్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రులు జాతర ప్రత్యేక లోగోను ఆవిష్కరించారు. భక్తుల కోసం 'మై మేడారం' పేరుతో ఒక వాట్సాప్ చాట్‌బాట్‌ను కూడా ప్రారంభించారు. 76589 12300 నంబర్‌కు మెసేజ్ చేయడం ద్వారా తెలుగు, హిందీ, ఇంగ్లిషు భాషల్లో జాతరకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని పొందవచ్చు. రద్దీ, పార్కింగ్, ఆర్టీసీ బస్సు సౌకర్యం వంటి వివరాలు దీని ద్వారా తెలుసుకోవచ్చు. సీఎం రేవంత్ రెడ్డికి భక్తుల కష్టాలు తెలుసని, అందుకే రాబోయే వందేళ్ల అవసరాలకు సరిపడా శాశ్వత అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని మంత్రి సీతక్క గుర్తుచేశారు. తెలంగాణతో పాటు ఏపీ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక నుంచి వచ్చే భక్తుల కోసం సరిహద్దుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

## మానవాళికి పెద్ద ముప్పు ఏఎంఆర్



అహ్మదాబాద్: యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్(ఏఎంఆర్) మానవాళికి అతిపెద్ద ముప్పు అని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యానించారు. రోజురోజుకు అధికమవుతున్న ఈ సవాలును ఎదుర్కొనేందుకు అనుగుణంగా నిర్దిష్ట ప్రణాళికను తయారుచేయాలని నిపుణులను ఆయన కోరారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఉన్న బయోటెక్నాలజీ పరిశోధనా కేంద్రానికి చెందిన బయోకంటైన్మెంట్ ఫెసిలిటీ-బీఎస్ఎల్ 4కు మంగళవారం శంకుస్థాపన చేసిన ఆయన ఈ మేరకు మాట్లాడారు. ఔషధాలపై ప్రజల్లో అవగాహన అవసరమని అమిత్‌షా నొక్కిచెప్పారు. "ఏఎంఆర్ అనేది యాంటీబయోటిక్స్‌కు వ్యతిరేకంగా అభివృద్ధి చెందిన నిరోధకత. ఈ విజ్ఞానశాస్త్రాన్ని మరింత కచ్చితం, దృఢంగా చేసేందుకు పరిశోధనలు అవసరం. గర్భిణుల్లో ఏఎంఆర్ తల్లి నుంచి బిడ్డకు వ్యాపిస్తుంది. దీనిని అరికట్టేందుకు నిర్దిష్ట ప్రణాళిక అవసరం. అంటువ్యాధులను నివారించడం, భవిష్యత్తు తరాలను ఏఎంఆర్ నుంచి రక్షించడం మన లక్ష్యం. యాంటీ బయోటిక్స్‌పై కోర్సును పూర్తి చేయకపోవడం, వీటిపై అవగాహన లేకుండా వైద్యులు మందులు సిఫార్సు చేయడం. డాక్టర్ సూచనలు లేకుండా విపరీతంగా యాంటీ బయోటిక్స్‌ను వాడటం వంటివి ఈ పెనుముప్పుకు ప్రధాన కారణాలు. వీటిపై ఏఎంఆర్ అనేది వ్యక్తులకే కాదు, మొత్తం సమాజానికి తీవ్ర ముప్పు. ఇది పుణెలోని వైరాలజీ ల్యాబ్ తర్వాత రెండో అతిపెద్ద, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న మొట్టమొదటి ల్యాబొరేటరీ" అని అమిత్ షా వ్యాఖ్యానించారు.

## కుక్కకాట్లకు భారీ పరిహారం



దిల్లీ: కుక్కకాటు బాధితులకు భారీ పరిహారం చెల్లించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశిస్తామని సుప్రీంకోర్టు తెలిపింది. కుక్కకాటు ఘటనల్లో వాటి ప్రేమికుల్ని, వాటికి ఆహారం పెట్టేవారిని కూడా జవాబుదారీగా చేస్తామని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి.అంజారియాల ధర్మాసనం హెచ్చరించింది. సంస్థల ప్రాంగణాలు, రహదారులపై వీధికుక్కల్ని తొలగించాలంటూ 2025 నవంబరు 7న ఇచ్చిన ఉత్తర్వులపై అనుకూల, ప్రతికూల వాదనల్ని వింటున్న ధర్మాసనం మంగళవారం తీర్పు వెలువరించింది. "కుక్క కరవడం వల్ల ఏ ఒక్కరు గాయపడినా, ప్రాణాలు కోల్పోయినా.. వారు పిల్లలైనా, పెద్దలైనా మేం మాత్రం ఆయా రాష్ట్ర ప్రభుత్వాల నుంచి భారీ పరిహారం అడుగుతాం. ఎందుకంటే- వీధి కుక్కలను నియంత్రించడానికి నిబంధనలు పాటించాల్సిందిగా గత ఐదేళ్లుగా మేం చెబుతున్నా దానిని అమలు చేయడంలో రాష్ట్రాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయి. వీధికుక్కలకు ఆహారం పెట్టేవారూ ఈ ఘటనలకు బాధ్యత వహించాల్సి ఉంటుంది. మీకు ఈ జంతువులపై అంత ప్రేమ పొంగిపోతుంటే వాటిని మీ ఇళ్లకే ఎందుకు తీసుకువెళ్లకూడదు? వీధి కుక్కల సమస్య భావోద్వేగపూరిత అంశమని అంటున్నారు. మీ భావోద్వేగం కుక్కలపై మాత్రమేనా? మేం మనుషుల గురించి కూడా ఆందోళన చెందుతున్నాం. కుక్కలు మనచుట్టూ తిరుగుతూ, కరుస్తూ, భయపెట్టడమేమిటి?" అని జస్టిస్ నాథ్ ప్రశ్నించారు. దానితో జస్టిస్ మెహతా ఏకీభవించారు. 'ఒక తొమ్మిదేళ్ల పిల్లాడిపై కుక్కలు దాడిచేస్తే ఎవరిని జవాబుదారీని చేయాలి? దానికి తిండిపెట్టిన సంస్థనా? ఈ సమస్యపై మేం కళ్లు మూసుకుని కూర్చోవాలని మీరు కోరుకుంటున్నారా?' అని ఆయన ప్రశ్నించారు.

## 'బీజేపీ రూపొందించిన ఏఐ టూల్స్‌ను వాడటం వల్లే..'



కోల్‌కతా: బీజేపీ-ఈసీ టార్గెట్‌గా పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మరోసారి ఆరోపణలు చేశారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో జరుగుతునన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) లో ఇప్పటివరకూ 54 లక్షల ఓటర్లను తొలగించారని మండిపడ్డారు. ప్రస్తుతం 'సర్' ఇంకా ఓటర్ల జాబితా సవరణ చేస్తున్న క్రమంలో కోటి వరకూ ఓటర్లను తొలగించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని విషయం అర్థమవుతుందన్నారు. బీజేపీ తయారు చేసిన ఏఐ టూల్స్‌ను ఈసీ వాడటం వల్లే ఇంత పెద్ద ఎత్తున ఓట్ల తొలగింపు జరుగుతుందని మండిపడ్డారు. తొలగించబడిన ఓటర్లలో మహిళలు, మైనార్టీలు, పేదలు ఎక్కువగా ప్రభావితం అవుతున్నారన్నారు. 2002 నాటి పాత ఓటరు జాబితాలను డిజిటైజ్ చేయడానికి బీజేపీ రూపొందించిన కృత్రిమ మేధస్సు (ఏఐ) టూల్స్ వాడటం వల్ల తప్పులు జరుగుతున్నాయని మమతా స్పష్టం చేశారు. గత 20 ఏళ్లలో చేసిన సవరణలను పట్టించుకోకుండా, ప్రజలు తమ గుర్తింపును మళ్లీ నిరూపించుకోవాల్సి వస్తోందని అన్నారు. ఈ తొలగింపులు బీజేపీ వ్యూహంలో భాగమని, టీఎంసీ ఓటర్లను బలహీనపరచడమే లక్ష్యంగా ఉందన్నారు.

### మహిళా ఐఏఎస్‌పై మీడియాలో కథనం..
## తీవ్రంగా స్పందించిన సజ్జనార్




హైదరాబాద్: మహిళల, రాజకీయ నాయకుల ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యవహరించడం సరికాదని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ అన్నారు. ఇటీవల ఓ మహిళా ఐఏఎస్ అధికారి, ఒక మంత్రిపై మీడియాలో వచ్చిన కథనాలు వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఈ అంశంపై ఆయన స్పందిస్తూ, మీడియా ద్వారా మహిళల ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నాలను ఖండించాలని కోరారు. మహిళా అధికారులపై ఉద్దేశపూర్వకంగా దాడులు చేయడం ఆందోళన కలిగిస్తోందని ఆయన అన్నారు. ప్రజా జీవితంలో మహిళలను అవమానించడం క్రూరత్వమని, మహిళా ఉద్యోగులపై వ్యక్తిగత దూషణలు ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. ఒక వ్యక్తి వ్యక్తిత్వంపై దాడి చేయడం అంటే వారి పురోగతిని అడ్డుకోవడమేనని పేర్కొన్నారు. మహిళలను గౌరవించని సమాజం భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని హెచ్చరించారు. భవిష్యత్తు అంతా మహిళలదేనని గుర్తెరగాలని ఆయన సూచించారు.

## : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత అల్పాహారం దుప్పట్ల పంపిణీ.



మిర్యాలగూడ జనవరి 14 (లోకల్ గైడ్,తెలంగాణ )మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా హాస్పిటల్ నందు లయన్స్ క్లబ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో దాతల సహకారంతో గత 1033 రోజుల నుంచి జరుగుతున్న ఉచిత అల్పాహార పంపిణీ,ఉచిత దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నల్గొండ జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,న్యాయవాది పాశం రవీందర్ రెడ్డి గైనకాలజీ డాక్టర్ మంజుల తదితరులు. ఈ సందర్భంగా చింత రెడ్డి మాట్లాడుతూ..లయన్స్ క్లబ్ మిర్యాలగూడ అధ్యక్షులు నాయుడు అధ్యక్షతన దాతల సహకారంతో నిర్విరామంగా కొనసాగుతున్న ఉచిత అల్పాహార పంపిణీ నిరుపేదలైన రోగులకు వారికి సహకరిస్తున్నఅటెండర్స్ కు ఎంతో సహకారంగా ఉందని అన్నదానం అన్నింటికంటే మిన్నదని



దుప్పట్ల పంపిణీ ప్రశంసనీయమని కొనియాడారు. మరి కొంతమంది దాతలు లయన్స్ క్లబ్ వారికి సహకరించాలని కోరుతూ తన వంతుగా 10000 రూపాయలుఅందజేస్తున్నాననితెలియజేశారు ఈ కార్యక్రమంలో వేణుగోపాలరావు ,ఎండి సలీం, మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్,లయన్స్ క్లబ్ సభ్యులు మురారి,భాగ్యలక్ష్మి,రాంరెడ్డి,శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి ని దర్శించుకున్న మంత్రి సురేఖ, ఎమ్మెల్యే నాగరాజు ..



హనుమకొండ జిల్లా ప్రతినిధి జనవరి 14(లోకల్ గైడ్ న్యూస్):భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు హన్మకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలో గల ప్రసిద్ధ శైవ క్షేత్రం ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో దేవాదాయ, ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖల మంత్రివర్ కొండ సురేఖ తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్వామివారిని దర్శించుకున్నారు.. తొలుత బ్రహ్మోత్సవాలకు మంత్రి సురేఖ కి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు..ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మంత్రి కొండ సురేఖ కి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారి ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలు అందజేశారు...తదనంతరం బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను మంత్రి, ఎమ్మెల్యే, పరిశీలించారు. భక్తులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయా లేదా అని భక్తులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు...అదేవిధంగా ఐనవోలు జాతర సందర్భంగా ఏర్పాటు చేసినఓబస్, బస్టాండ్ ను ప్రారంభించి బస్సులో ప్రయాణించిన మంత్రి సురేఖ ఎమ్మెల్యే నాగరాజు..ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూభోగి పర్వదినం సందర్భంగా ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఐనవోలు ఆలయం భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి, బ్రహ్మోత్సవాలు, జాతరల నిర్వహణకు అన్ని విధాలా సహకారం అందిస్తోందని స్పష్టం చేశారు.బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, వైద్య సేవలు, భద్రత వంటి అన్ని సౌకర్యాలు కల్పించేలా అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. స్వామివారి కృపతో రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, శ్రేయస్సు, సుభిక్షం కలగాలని ఆకాంక్షించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ,భోగి పర్వదినం సందర్భంగా ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం తనకు అపారమైన ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. ఐనవోలు మల్లికార్జున స్వామి ఆలయం తెలంగాణకే కాదు, దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ప్రాచీన శైవక్షేత్రమని పేర్కొన్నారు..బ్రహ్మోత్సవాల నిర్వహణలో ఆలయ కమిటీ, దేవాదాయ శాఖ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయడం అభినందనీయమని అన్నారు. భక్తుల సౌకర్యాల దృష్ట్యా తాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలు, భద్రత మరింత మెరుగుపర్చాలని అధికారులను కోరారు..భోగి పండుగ రైతులకు, ప్రజలకు పాత కష్టాలను విడిచిపెట్టి కొత్త ఆశలతో ముందుకు సాగాలనే సందేశాన్ని ఇస్తుందని తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సుభిక్షం కలగాలని, అలాగే ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి కృపతో వర్ధన్నపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు...ఈ కార్యక్రమంలో మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఆలయ ఈవో సుధాకర్, కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు



మిర్యాలగూడ జనవరి 14 (లోకల్ గైడ్ తెలంగాణ) సంక్రాంతి పండుగ సందర్భంగా రావులపెంట గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు.ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని వేములపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు ప్రారంభించి మాట్లాడారు.



కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. అనంతరం పోటీలో పాల్గొన్న మహిళలు ఐదుగురిని ఎంపిక చేసి వారికి బహుమతులు అందజేయడం జరిగింది.మొదటి విజేతగా గెలుపొందిన ఇంద్ర పెల్లి చెందన కు 10,116/- దాత మజ్జిగపు శంకర్ రెడ్డి, రెండవ విజేత గా గెలుపొందిన బాబాల ప్రత్యూష కు 7,116/- దాత హిందూపురం రావులపెంట, మూడో విజేతగా ధరణికోట భవ్యలక్ష్మి కు 5'116/- దాత తరికొప్పుల వెంకయ్య జ్ఞాపకార్థం తరికొప్పుల అనిల్ కుమార్, నాలుగో విజేత గా ఇంద్ర పెల్లి విజిత కు 3,116/- దాత నన్నబోయిన చక్రి అన్నపురెడ్డిగూడెం, ఐదో విజేతగా ఎం శ్రీలత కు 1,116/- ధాత అమ్మ ఫౌండేషన్ వారు విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నంద్యాల శ్రీరామ్ రెడ్డి, సర్పంచ్ సందర బోయిన చంద్రయ్య, ఉపసర్పంచి పళ్ళ గోవర్ధన్, వార్డ్ మెంబర్ ఇంద్రపల్లి నవ్య నరేష్, మాజీ ఉపసర్పంచ్ తరి సైదులు, కోలాటం మాస్టర్ పల్లా ప్రసాద్,గ్రామపంచాయతీ సిబ్బంది, అమ్మ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన.



ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ జనవరి 14(లోకల్ గైడ్ తెలంగాణ)ప్రత్యేక పథకం అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా 17 కోట్లతోలి మిర్యాలగూడ పట్టణంలో నిర్వహిస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలో భాగంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్ నందు సీసీ రోడ్డు శంకుస్థాపన చేయడం జరిగింది..అనంతరం సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ తో కలిసి పట్టణంలోని ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ ప్లాట్లు దరఖాస్తూ పత్రాలను విడుదల చేసారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో వివిధ పథకాల ఇప్పటివరకు 400 కోట్ల రూపాయల ఫండ్ తీసుకొని రావడం జరిగింది అని అన్నారు..ఆ నిధుల ద్వారానే గతంలో ఫెయిల్యూర్ అయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం, నూతన మంచినీటి పైపు లైన్, మంచి నీటి ట్యాంకర్ల నిర్మాణం, పార్కుల సుందరికరణ, ఎన్ ఎస్ పి క్యాంప్ గ్రౌండ్, గౌట్ జూనియర్ కళాశాలలో వాకింగ్ ట్రాక్ నిర్మాణం, టాకా రోడ్డు విస్తీర్ణం, సీసీ రోడ్ల నిర్మాణం లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించుకొని పనులను కొనసాగించడం జరుగుతుంది.. అలాగే పట్టణంలో సొంత ఇల్లులేక బాధ పడుతున్న నిరుపేద కుటుంబాల సొంత ఇంటికలను నెరవేర్చందుకు.. మిర్యాలగూడ పట్టణంలో ప్రత్యేకంగా సొంత స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్ళు, స్థలం లేనివారికి ప్రభుత్వ స్థలం ఇచ్చేందుకు,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కిలి విజ్ఞప్తి చేయడంతో వెంటనే మంజూరు చేయడం జరిగింది.. కావున ప్రతిఒక్కరు జనవరి 16 వ తేదీ వరకు సబ్ కలెక్టర్, ఎమ్మార్వో,



మున్సిపల్ కమిషనర్ కార్యాలయాల్లో దరఖాస్తూ చేసుకోండి అర్హులైన ప్రతిఒక్కరికి అందజేస్తామని తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్స్, ఇంచార్జులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఈదమ్మ మాంధాత దేవాలయంలో కుంకుమ అర్చన



మిడ్జిల్ జనవరి 14(లోకల్ గైడ్):మిడ్జిల్ మండకేంద్రం లోని ఈదమ్మ మాంధాత దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అమ్మవారి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో కుంకుమ అర్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మవారికి హారతి సమర్పించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి చేతుల మీదుగా 11వ వార్డు (విలీన గ్రామాలు)లో రూ.2 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



(లోకల్ గైడ్):ఎల్లారెడ్డి పురపాలక సంఘం పరిధిలోని 11వ వార్డు (విలీన గ్రామాలైన లింగారెడ్డిపేట)లో మున్సిపల్ నిధుల ద్వారా రూ.2 కోట్ల వ్యయంతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు మదన్ మోహన్ గారు శంకుస్థాపన చేశారు.అదేవిధంగా,



రెడ్డిపేటలో కమ్యూనిటీ హాల్ మరమ్మతుల నిమిత్తంమున్నూరు కాపు సంఘానికి రూ.5 లక్షలుముదిరాజ్ సంఘానికి రూ.5 లక్షలుమంజూరు కాపీలను ఎమ్మెల్యే గారు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఎస్సీ వాడలో అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.లింగారెడ్డిపేట ప్రాథమిక పాఠశాల ఏర్పాటు కోసం తెలంగాణ ప్రజా ప్రభుత్వం జీవోను మంజూరు చేసిందని తెలిపారు.ఈ పాఠశాల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతాయని హామీ ఇచ్చారు.గత ప్రభుత్వ వైఫల్యాలు ప్రస్తుత అభివృద్ధిపై ఎమ్మెల్యే గారి స్పష్టతగత ప్రభుత్వము చేయలేని అనేక అభివృద్ధి పనులను, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అమలు చేస్తున్నానని ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు తెలిపారు.కొత్త బస్ స్టాండ్సెంట్రల్ లైటింగ్నూతన రోడ్లు, డ్రైనేజీలుపెద్ద చెరువు (మినీ ట్యాంక్ బండ్) సుందరీకరణపేదలకు ఇందిరమ్మ ఇండ్లుప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించడంవంటి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయనే అంశంపై తీవ్రంగా మండి పడ్డారు.అభివృద్ధే తమ జవాబు అని, ప్రజలే తమ బలం అని స్పష్టం చేశారు.ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని,ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిలో నెంబర్1 స్థానంలో నిలిపే లక్ష్యంతో ముందుకు సాగుతున్నానని తెలిపారు.అభివృద్ధి పనుల్లో ఎక్కడా రాజీ పడేది లేదని,ప్రతి వార్డు, ప్రతి కాలనీ సమగ్ర అభివృద్ధే తమ ధ్యేయమని స్పష్టం చేశారు.ఇట్లు,ఎమ్మెల్యే కార్యాలయంఎల్లారెడ్డి నియోజకవర్గం

### 18న సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు...

## జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ

సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్



ఖమ్మం :లోకల్ గైడ్:జనవరి 18న ఖమ్మం జిల్లాలో సీఎం పర్యటన ఉన్న నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.జిల్లా ఇంచార్జి కలెక్టర్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి లతో కలిసి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి పరిధిలో శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు, ఇతర కార్యక్రమాల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనవరి 18న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో నర్సింగ్ కళాశాల ప్రక్కన హెలీ ప్యాడ్ ను డిజిసిఏ స్టాండర్డ్ ప్రకారం ఏర్పాటు చేయాలని, అక్కడ ఫైర్ వాహనం సిద్ధంగా ఉంచాలని అన్నారు. సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. వైద్యులతో కూడిన బృందాన్ని ప్రోటోకాల్ ప్రకారం 108 వాహనంతో సహా ముఖ్యమంత్రి కాన్వాయ్ లో ఉంచే విధంగా సిద్ధం చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ కోసం మంచి వాహనాలను ఎంపిక చేయాలని ఇంచార్జ్ కలెక్టర్ సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లాలో చేస్తున్న కార్యక్రమ వివరాలను శాఖల వారీగా అందించేందుకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ వెంట ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళకు కుట్టుమిషన్ అందజేత




లోకల్ గైడ్ :లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోలయన్స్ క్లబ్ కోశాధికారి గద్దె నీరజ పుట్టినరోజు పురస్కరించుకొని నిరుపేద మహిళకు సాయిబాబా మందిరంలో లయన్ మెంబర్ తిరుపతి శ్రీనివాసరావు చొరవతో కుట్టు మిషన్ ను ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతులు మీదుగా బుధవారం జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా ఎంతో మంది నిరుపేదలను ఆదుకుంటూ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో ముందుందని ఆయన తెలిపారు ఇందిరమ్మ కాలనీకి చెందిన ప్రమాదవశాత్తు గాయపడిన మహిళకు లగడపాటి ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో పదివేల రూపాయలు అందించామని అదే స్ఫూర్తితో ఎంతోమంది చదువుకు దూరమైన నిరుపేద విద్యార్థులను గతంలో కూడా ప్రభాకర్ రావు ఆదుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఇదే స్ఫూర్తితో ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న క్లబ్ కోశాధికారి గద్దెనీరజ ఎల్ సి ఎఫ్ ఐ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు పుట్టినరోజు కూడా ఈరోజు జరుపుకోవడం ఆనందదాయకమని ఆయన అన్నారు ప్రతి క్లబ్ సభ్యులు తమ తమ పెళ్లిరోజులు పుట్టినరోజులు సేవా కార్యక్రమాలకు సేవ ద్వారా అందించి అర్హులైన నిరుపేదలను అందర్నీ ఆదుకోవాలని సూచించారు. లయన్స్ క్లబ్ సభ్యులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలను మురళీకృష్ణ తెలియజేశారు పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి లయన్స్ క్లబ్ సభ్యులందరూ ఇరువురికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావు సాయిబాబా మందిరం కోశాధికారి లగడపాటి బోస్ తిరుపతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

### ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో

## గ్రామ కమిటీ సమావేశం



మేడ్చల్ జిల్లా, మూడుచింతలపల్లి మున్సిపల్ : లోకల్ గైడ్ రిపోర్టర్ :మూడు చింతలపల్లి మున్సిపల్ గ్రామ కమిటీ సమావేశము కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మూడు చింతలపల్లి మున్సిపల్ అధ్యక్షులు దోసకాయల వెంకటేశం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో రానున్న రోజుల్లో ఎలక్షన్లో ఏ విధంగా ముందుకు వెళ్లాలో చర్చించతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలో సూచించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, మూడు చింతలపల్లి విలేజ్ అధ్యక్షులు భూపాల్ రెడ్డి , లక్ష్మారెడ్డి వేణుగోపాల్ రావు, వెంకటరమణా రెడ్డి, జక్రిపోతుల నరసింహులు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లానాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ప్రజలు భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ, ‌ ‌. సంస్కృతి-సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండుగ వేళ తెలుగు లోగిళ్లు అలనాటి అనుభూతులకు వేదికలుగా మారుతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ పండుగ సమయానికి తమ స్వగ్రామాలు, ఇళ్లకు చేరుకొని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకించి ఉదయాన్నే వేసే ముగ్గులు, గొబ్బెమ్మలు, అక్కడి సందడి ఎంతో ఆనందాన్ని ఇస్తుందని చెప్పారు. ధాన్యం ఇళ్లకు చేరే ఈ సమయంలో రైతులతో పాటు సమాజంలోని అన్ని వర్గాల వారు సిరిసంపదలతో ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారని పేర్కొన్నారు.గ్రామాలతో పాటు పట్టణాల్లో కూడా భోగి మంటలు, రంగురంగుల ముగ్గులు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల పాటలు, గాలిపటాల సందడి పండుగ శోభను మరింత పెంచుతాయని అన్నారు. ఇళ్లల్లో పిండివంటలు, పశువుల అలంకరణలతో సంక్రాంతి పండుగ ఒక ప్రత్యేక వాతావరణాన్ని సంతరించుకుంటుందని తెలిపారు.గాలిపటాలు ఎగురవేసే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రజలంతా పండుగను ప్రశాంతమైన, సురక్షిత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

## శ్రీజ మిల్క్ సెంటర్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



మిడ్జిల్ జనవరి 14(లోకల్ గైడ్):మిడ్జిల్ మండల పరిధిలోని కొత్తూరు గ్రామం లో తెలంగాణ రాష్ట్రంలో శ్రీజ మిల్క్ సెంటర్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగలో భాగంగా భోగి రోజున కల్వకుర్తి డైరీ బీఎంసీ పరిధిలోని మహిళలకు ముగ్గుల పోటీలు, చిన్నారులకు పతంగుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన




మహిళలు, చిన్నారులకు శ్రీజ డైరీ తరఫున బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా శ్రీజ సంస్థ సీఈఓ వీడియో కాల్ ద్వారా మహిళా రైతులతో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఒక్క బిల్లులో లక్ష రూపాయలు ఆదాయం పొందే స్థాయికి ఎదగాలని సూచించారు. మహిళా రైతులు మరింత ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాములుశ్రీజ డైరీ తెలంగాణ రాష్ట్ర ఏసీఓ యుగంధర్ రెడ్డి, పీఐబీ ఎగ్జిక్యూటివ్ మహేష్, కొత్తూరు పాలమిత్ర గంగాధర్, తదితరులు పాల్గొన్నారు"

## ఆర్థిక సహాయం అందించిన జెకే ట్రస్ట్.



జడ్చర్ల జనవరి 14 లోకల్ గైడ్.జడ్చర్ల నియోజక వర్గం నావాబుపేట మండల కేంద్రంలో,సంక్రాంతి పండుగ సందర్భంగా రెండు రోజుల చొప్పున పండగ ఖర్చులకు, నవాబుపేట్ గ్రామ ప్రజలకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున 2863 మంది లబ్ధి దారులకు వి.నరసింహా చారి జె కె ట్రస్ట్ మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మరియు మాజీ మండల ఏ ఎం సీ.చైర్మన్ వారి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.

## సోమగూడెం పాతబస్తీ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని సోమగూడెం పాతబస్తీ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల సందర్భంగా బుధవారం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ టోర్నమెంట్ కు కాసిపేట ఎస్సై ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరై పోటీలు ప్రారంభించారు.అనంతరం గెలుపొందిన టీంకు పెద్దనపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కల్వల శరత్ కుమార్ బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు యువత చెడు మార్గంలో నడవకుండా చెడు వ్యసనాలకు బానిస కాకుండా అందరు ఐక్యమత్యంగా ఉంటు ముందుకెళ్లాలని సూచించారు.ప్రతిరోజు వ్యాయామం క్రీడల పట్ల ఆసక్తి కనబరుస్తు జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొండబత్తుల రామచందర్,చింతల భీమయ్య,నారిశెట్టి వెంకన్న,వెల్ది శ్రావణ్,పులికోట వంశి,బందర్ వినయ్,జీవుల లక్ష్మణ్,బండారి బీరయ్య,భాను సందీప్,గొట్టం చంద్రశేఖర్ గ్రామంలోని యువత పాల్గొన్నారు

## : యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

రియల్టర్ బొమ్మనబోయిన రాజేందర్ యాదవ్



తొర్రూర్ (లోకల్ గైడ్)యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని రియల్టర్ బొమ్మనబోయిన రాజేందర్ యాదవ్, అమ్మాపురం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ముద్దం వీరారెడ్డి లు అన్నారు. బుధవారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో నేతాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను బొమ్మనబోయిన రాజేందర్ యాదవ్, ముద్దం వీరారెడ్డిలు కలిసి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలు శారీరక, మానసిక దృఢత్వానికి దోహదపడతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలని, క్రీడల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కోటగిరి చైతన్య కృష్ణ, రామ్మూర్తి, మాజీ సర్పంచ్ కడెం యాకయ్య, మాజీ వార్డు సభ్యుడు మాచర్ల అరవింద్, పాలకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బొమ్మనబోయిన రాజేష్ యాదవ్, నేతాజీ యూత్ సభ్యులు బూరుగు వీరేష్ గౌడ్, నవీన్ గౌడ్, రాంబాబు గౌడ్, అజయ్, లక్ష్మీకాంత్, సిహెచ్. వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షరానికి ఆంక్షలు ప్రశ్నిస్తే కటకటలేనా

నిజం చెబితే నిర్బంధమేనా? జర్నలిస్టుల అరెస్టు వెనుక అసలు కథ

ఇది మీడియా స్వేచ్ఛపై నేరుగా దాడి

తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ ఎన్ యూజే-ఐ




భూపాలపల్లి (లోకల్ గైడ్ ప్రతినిధి)సీనియర్ జర్నలిస్టులైన దొంతు రమేష్,చారి,సుధీర్లను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (ఎన్.యూజే-ఐ) తీవ్రంగా ఖండిస్తుందని టిఎస్ జేయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తడుక సుధాకర్,జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ లు తెలిపారు.బుధవారం మాట్లాడుతూఈ అరెస్టులు మీడియా స్వేచ్ఛను హరించే చర్యలని అన్నారు.ఈ అరెస్టుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం,వీడియో స్వేచ్ఛగా రాయొద్దు,ప్రభుత్వాన్ని ప్రశ్నించొద్దు,అధికారంలో ఉన్నవారి మీద కథనాలు రాస్తే జైలు తప్పదు అని చెప్పాలనుకుంటున్నట్టుగా ఈ చర్యలు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు.ఒక పత్రికలో లేదా మీడియాలో ఒక అంశంపై కథనం వచ్చినప్పుడు,అందులోని నిజానిజాలపై అధికారులు విచారణ జరిపించాలి.కానీ ఆ అంశాన్ని బయటికి తీసుకొచ్చిన జర్నలిస్టుల మీదే కేసులు పెట్టి వేధించడం ప్రజాస్వామ్యంలో ఎక్కడా సమంజసం కాదన్నారు.అనేక సోర్స్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ ఆధారంగానే కథనాలు తయారవుతాయన్నారు.ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన మంత్రులు, అధికారులు మీద ఆరోపణలు వస్తే,ఆ ఆరోపణల నిజానిజాలు నిగ్గు తేల్చాల్సింది ప్రభుత్వం,తప్పు ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి కానీ ఆ పని చేయకుండా,జర్నలిస్టుల మీద పడి కేసులు పెట్టడం అంటే,ప్రభుత్వంలో ఉన్నవారు ఏం చేసినా చెల్లుతుందనే సంకేతాన్ని ప్రజలకు ఇవ్వడమేనని చెప్పారు.ఏ వ్యక్తిగత ఫిర్యాదు లేకుండా,ఆ కేసులో పేర్లు లేకున్న కేవలం ఒక సంఘం ఫిర్యాదును ఆధారం చేసుకొని జర్నలిస్టులను అరెస్ట్ చేయడం పూర్తిగా తప్పని, ఇది చట్టం కాదనీ ,ఇది భయపెట్టే ప్రయత్నం అన్నారు.ప్రభుత్వం ఈ కేసు ను వెంటనే ఎత్తివేసి,జర్నలిస్టులను బేషరతుగా విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు.మీడియా స్వేచ్ఛపై దాడులు ఆపకపోతే పెద్ద జర్నలిస్ట్ ఉద్యమంగా మారుతుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు గట్టు రవీందర్,సంయుక్త కార్యదర్శులు కడపాక రవి,పల్నాటి రాజు,మారెపల్లి చంద్ర మౌళి, భూపాల్,జగన్, కారుకూరి సతీష్ హేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగ వాలీబాల్ పోటీ ఏర్పాటు చేసిన గ్రామ సీనియర్ నాయకులు



మేడ్చల్ జిల్లా( లోకల్ గైడ్ ), మూడు చింతలపల్లి మున్సిపల్ : లోకల్ గైడ్ : మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని లక్ష్మాపూర్ లో బుధవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు గ్రామ సీనియర్ నాయకులు బండి జగన్నాథం, మరియాల వీరేశం గుప్తాతో కలిసి ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయలవెంకటేశం హాజరయ్యారు. ఈ సందర్భంగ దోసకాయ వెంకటేశం మాట్లాడుతూ ఇలాంటి పోటీలు నిర్వహించడం యువకులను క్రీడల పట్ల ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. యువతి, యువకులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని, క్రీడలు అంటే నాకు కూడా చాలా ఇష్టం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సీనియర్ నాయకులు వేణుగోపాలరావు, వైద్యనాథ్, మంద స్వామి, కటికల గోపి అంగడి కృష్ణ, మురళి గౌడ్, సంతోష్ గౌడ్, బండి రవీందర్, శంకర్ గౌడ్, సందీప్, బాలకృష్ణ, ప్రేమ్ కుమార్, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ మరియు గ్రామ సిబ్బంది మధ్య కుదురని సమన్వయం



జనగామ టౌన్ ( లోకల్ గైడ్ ):-జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచు గ్రామ సిబ్బందితో కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారని గ్రామంలో గ్రామసభ నిర్వహించకుండా వార్డు మెంబర్ల సలహాలు తీసుకోకుండా ఏకపక్ష ధోరణితో నిర్ణయాలు తీసుకుంటున్నాడని గ్రామ వార్డు మెంబర్లు , ఉపసర్పంచ్ మరియు గ్రామ సిబ్బంది ఎంపీ ఓ మరియు గ్రామ పంచాయితీ సెక్రెటరీ కి వినతి పత్రంతో విన్నవించుకున్నారు గత ఎన్నికల్లో గ్రామ సిబ్బంది కుటుంబ సభ్యులు తమకు ఓటు వేయలేదని కక్షపూరితంగా తమను వేధిస్తున్నాడని సిబ్బంది తెలియజేశారు మేము విధుల్లో చేరినప్పటికీ తమకు ఎటువంటి పని అప్పజెప్పకుండా తనే ట్రాక్టర్ తో చెత్తను ఎత్తిపోస్తున్నట్టు ఫోటోలు దిగి పేపర్లో వేయించుకుని మమ్మల్ని బధనం చేస్తున్నాడని తెలియజేశారు కావున ఈ విషయాన్ని కల్పించుకుని పై అధికారులు మా యొక్క సమస్యను పరిష్కరించాలని కోరినారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పర్వత సుమన్ రావు గ్రామ వార్డు మెంబర్స్ భైరగోని బాలరాజు, భైరగోని రుక్కమ్మ, కొలిపాక రోజ, అనుముల రాణి, కొత్తపల్లి భారతి మరియు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు

## వాసవి క్లబ్ వనితఆధ్వర్యంలో ఘనంగా భోగి ఉత్సవాలు



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా,: మకర సంక్రాంతి పండుగ సందర్భంగా వాసవి క్లబ్ & వనిత క్లబ్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డు, నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో భోగి మంటల కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం వాసవి క్లబ్ అధ్యక్షులు సంబు అపర్ణ శ్రీనివాసులుఅధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ పండుగలువిద్యార్థులకు తెలిపే సాదనాలుగా వున్నాయి అని అన్నారు అందుకే మన పండుగలు కుటుంబ సభ్యుల తోనే కాకుండ మన సమాజం తో జరుపుకోవాలని పిలుపునిచ్చారు అనంతరం వాసవి క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ వాస రమేష్ మాట్లాడుతూ వాసవి క్లబ్ నిధులు కేవలం వైశ్య కులానికి సంబంధించిన వారితో నిధులు సేకరించి సమాజంలోఅన్ని వర్గాల ప్రజలకు సేవ చేయడమే వాసవి క్లబ్ ఉద్దేశమని అన్నారు ఈ కార్యక్రమంలో వాసవి మరియు వనిత క్లబ్ కార్యదర్శులు కోశాధికారులు స్వాతి నాగరాజు పూర్వ అధ్యక్షులు కొట్ర బాలాజీ వాస లక్ష్మి రాఘవేందర్ బొడ్డు వెంకటరమణ గంధం ప్రసాద్ కందూరు లక్ష్మిలక్ష్మణ్ లతో పాటు అవోపా నాయకులు సువర్ణప్రసాద్ కంచర్ల శ్యామ్ సుందర్ లతో పాటు కాలనీ సభ్యులు పెద్ద సంఖ్యలో మహిళలు , వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పంపిణీ చేయాలి

మున్సిపల్ ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి ముఖ్య కార్యకర్తల సమావేశంలో జూలకంటి రంగారెడ్డి



మిర్యాలగూడ జనవరి 14 (లోకల్ గైడ్ తెలంగాణ )అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి పేదలను ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో మిర్యాలగూడ నియోజవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం కట్టించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వృధాగా ఉన్నాయని వాటిని లబ్ధిదారులను పంపిణీ చేయాలని కోరారు. అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించి తక్షణమే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇండస్థలాలు ఇస్తామని ఎన్నికల్లో ప్రకటించిందని రెండు సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు దాని ప్రస్తావన చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల దృశ్య దరఖాస్తులను స్వీకరిస్తున్నారని చెప్పారు. స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ళ స్థలాలు ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే పంపిణీ చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. లేనిపక్షంలో ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులను ఓడించేలా ప్రజలలో చైతన్యవంతులు చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గారెంటీ హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రజా ప్రభుత్వంలో పేదలకు సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కలిసి వచ్చే పార్టీలతో కలిసి పోటీ చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో సత్తా చాటేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహించే అభ్యర్థులను మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. 2026 పార్టీ సభ్యత్వం సభ్యులు ఈనెల 20 లోపు చెల్లించి సహకరించాలని కోరారు. ఈనెల 19న నల్గొండలో తెలంగాణ రైతు సంఘం సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగే నిరసన ప్రదర్శన సభకు, ఈ నెల 25న హైదరాబాదులో ఐద్వా జాతీయ మహాసభల సందర్భంగా జరిగే బహిరంగ సభకు మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శులు రవి నాయక్, పాతూరి శశిధర్ రెడ్డి, పట్టణ కార్యదర్శులు డ డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, రొండి శ్రీనివాస్, రెవిడాల పరశురాములు, వినోద్ నాయక్ తిరుపతి రామ్మూర్తి గోవర్ధన, ఊర్మిళ, సత్యనారాయణ రావు కోడి రెక్క మల్లయ్య తదితరలు పాల్గొన్నారు.

## మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి

ఐద్వా జిల్లా కార్యదర్శి కె. గీత



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని 23వ వార్డు రాఘవేంద్ర కాలనీలో ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి కందికొండ గీత మాట్లాడుతూ మహిళల్లో పిల్లల్లో ఎంతో సృజనాత్మక శక్తి ఉంటుందని దాన్ని వెలికి తీసే ప్రయత్నంలో ఇది ఒక భాగమేనని తెలిపారు అంతేకాక ఆడపిల్లల్ని పుట్టనిద్దాం చదవనిద్దాం ఎదగనిద్దాం బ్రతకనిద్దాం అంటూ ఆడపిల్లలపై జరుగుతున్న అన్యాలను వ్యతిరేకించాలని తెలిపారు పేదవారికి ఆర్థిక స్తోమత తగ్గిపోయి ఉన్నవారికి ఎస్సీ ఎస్టీలకు బీసీలకు అది చదువుకున్నంత కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వాలు ఉచిత విద్యను వైద్యాన్ని ఉచితంగా ప్రభుత్వాలు అందించాలని కోరారు అలాగే సమాన పనికి సమాన వేతనం మహిళలకు కూడా ఉండాలని తెలిపారు ఇంట్లో గృహిణిలు ఎంతో శ్రమ చేస్తారని ఆశ్రమకు అసలు గుర్తించలేదని తెలియజేశారు వాళ్ళ శ్రమ ని ఇంటిలో వాళ్లు సమాజం ప్రభుత్వాలు గుర్తించాలని తెలిపారు అంతేకాక మహిళల హక్కులు నిదావిధిగా అమలు చేయాలని వారికి చదువుకునే హక్కు ఉద్యోగం చేసే హక్కు అమలు చేయాలని మరియు భూమిపై హక్కు కల్పించాలని గీత కోరారు మహిళలను బయటకి రాకుండా వంటింటికే పరిమితం చేయాలనుకునే మనువాదాన్ని మహిళలంతా ఐక్యంగా తిప్పికొట్టాలని అన్నారు ఈ ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతగా నిర్మల టీచర్ గారు వ్యవహరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు కాలనీవాసులు అంజనమ్మ నవనీత స్వాతి మల్లీశ్వరి యామిని ఉమా ఉష శ్రీదేవి మొదలగువారు పాల్గొన్నారు

## సెయింట్ మెరిస్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా వాలిబాల్ టోర్నమెంట్ బ్రోచర్ ఆవిష్కరణ

24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి



ఖమ్మం : లోకల్ గైడ్:ఖమ్మం బోనకల్ రోడ్ సెయింట్ మేరీస్ స్కూల్ గ్రౌండ్ లో సెయింట్ మెరిస్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా వాలిబాల్ టోర్నమెంట్ బ్రోచర్ ను 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి ఆవిష్కరించారు . ఈనెల ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో 24 , 25 , 26 తేదీల్లో జిల్లాస్థాయి మెగా వాలీబాల్ టోర్నమెంట్ను నిర్వహించడం జరుగుతుందని ఈ పోటీలలో ఖమ్మం జిల్లా స్థాయి టీం లు పాల్గొంటాయి . ఈ టోర్నీ మొదటి బహుమతి 30,000 , రెండవ బహుమతి 20,000 , మూడవ బహుమతి 10,000 అని అన్నారు . ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు గంగిశెట్టి శ్రీనివాసరావు , కే బాబా , రఫీ , షఫీ , అస్లాం , సంజీవరావు , తాజుద్దీన్ లు మాట్లాడుతూ టైంకి రాని టీమ్ ని క్రాస్ చేయబడును అని , ఫ్లెడ్ లైట్లతో ఆట నిర్వహించబడును , అంపైర్ దే తుది నిర్ణయం అని పేర్కొన్నారు

## స్నేహం ఐక్యతను పెంపొందించాలి మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు

మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య



ఖమ్మం జిల్లా : కారేపల్లి : లోకల్ గైడ్ రిపోర్టర్ : సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పి వై ఎల్ పి ఓ డబ్ల్యు పి డి ఎస్ యు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సింగరేణి మండలం టేకులగూడెం గ్రామంలో యువతీ యువకులను ఉత్సాహ పరిచేందుకు సంక్రాంతి సందర్భంగా మరియు స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామపంచాయతీ సర్పంచిగా గుమ్మడి సందీప్ ఉపసర్పంచిగా బిక్కసాని భాస్కరరావు,



వార్డ్ మెంబర్లు ఏకగ్రీవమైన సందర్భంగా విజయోత్సవ సభ క్రికెట్ వాలీబాల్ టోర్నమెంట్, గ్రామీణ క్రీడలు ముగ్గులు, శంషా నిమ్మకాయ, కుండ కొట్టుడు పోటీలు నిర్వహించడం జరిగింది.అనంతరం ప్రజాపంథా మండల కార్యదర్శి సర్పంచ్ గుమ్మడి సందీప్ అధ్యక్షతన జరిగిన సభలో గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ విజయోత్సవ సభ సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ వాలీబాల్ గ్రామీణ క్రీడలు ముగ్గుల పోటీలు, నిమ్మకాయ శంషా ఆట డాన్స్ పోటీలు నిర్వహించడం వలన యువతి యువకుల్లో ఐక్యత, స్నేహం,సుహృద్భావ వాతావరణం, మానసిక ఉల్లాసం, ఆత్మీయత పెరుగుతాయని అన్నారు. నేడు సమాజంలో విష సంస్కృతి,అవిద్య, అజ్ఞానం, మూఢనమ్మకాలు, పేదరికం, మోసాలు,స్త్రీలపై అత్యాచారాలు,ప్రభుత్వాలు మద్యపాన వ్యాపారాలు చేయడం,త్రాగిన ప్రజలు ప్రక్కదారులు పట్టడం వలన,శ్రమ సంస్కృతి మరుగున పడిపోతుందని, పెట్టుబడిదారీ వర్గాలు లాభ పడుతున్నాయని అన్నారు. ప్రజలను విభజించి పాలించే పరిస్థితులు నేడు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. సినిమాలు, టీవీ సీరియల్లో ప్రజలలో ఈర్ష ద్వేషాలు, పగ, కక్షలు, కార్పన్యాలు పెంచుతున్నయనీ అన్నారు. కుటుంబాలలో కలతలు, తగాదాలు సృష్టిస్తున్నాయని వారు విమర్శించారు. ప్రజా వ్యతిరేకమైన సాహిత్యాన్ని నిషేధించాలని వారు డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో మాస్ లైన్ రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ గుమ్మడి అనురాధ, రాఘబోయిన గూడెం సర్పంచ్ సురేష్ మాస్, లైన్ డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు గోకినపల్లి లలిత పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్ పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృధ్వి మండల నాయకులు గుగులోత్ తేజ నాయక్ ధరావత్ సక్రు పులకాని సత్తిరెడ్డి వడ్డే వెంకటేశ్వర్లు వేములపల్లి వీరన్న సూర్య పాక అనసూయ సరోజిని వార్డు మెంబర్లు మిరియా ముత్తి సుబ్బారావు గుమ్మడి నరసింహారావు దోమల సీత కొడెం రమణ గోగ్గిళ్ళ కృష్ణ మూడెం లక్ష్మి కనకరాజు గుమ్మడి చైతన్య పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడిలో రికార్డు సాధించిన వారిని సన్మానించిన కలెక్టర్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన వేముల మానస శ్రీనివాస్ కుటుంబ సభ్యులను మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ బుధవారం ప్రత్యేకంగా అభినందించారు.మానసకు రామాయణంలో రికార్డు వస్తే,శ్రీనివాస్ కు వాస్తులో డాక్టరేట్ సాధించారు.పిల్లలు వెన్నెల,శ్రీ నిత్య కు కూచిపూడిలో గిన్నిస్ వరల్డ్ రికార్డు వచ్చింది.జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా వారిని ఆహ్వానించి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## హౌసింగ్ బోర్డు విద్యానగర్‌లో అంగరంగ వైభవంగా భోగి సంబరాలు.



మిర్యాలగూడ జనవరి 14 (లోకల్ గైడ్,తెలంగాణ)తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి సంబరాలు హౌసింగ్ బోర్డు విద్యానగర్ కాలనీలో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. బుధవారం తెల్లవారుజామునే కాలనీ వాసులందరూ ఏకమై భోగి మంటలు వేసి పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఈ వేడుకలకు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి నాయకత్వం వహించారు. కాలనీ నడిబొడ్డున ఏర్పాటు చేసిన భోగి మంటను ఆయన స్వయంగా వెలిగించి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మన సాంప్రదాయాలను గౌరవిస్తూ, కాలనీ వాసులందరూ ఒకే కుటుంబంలా కలిసి మెలిసి పండుగ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఈ భోగి మంటలు మన జీవితాల్లోని కష్టాలను తొలగించి, కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటున్నాను. కాలనీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి“ అని పిలుపునిచ్చారు.

## ఆల్ ఇండియా బి బి జే వి సి బి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం.



వనపర్తి జిల్లా (లోకల్ గ్రేడ్) జనవరి 14......ఆల్ ఇండియా బి బి జే వి సి బి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సిరివాటి రమేష్ ఆధ్వర్యంలో బి,జే,ఎచ్,పి,ఎస్,కల్చరల్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు,దాతల సహకారంతో ఆపదలో ఉన్న సిరివాటి సుగ్రీవుడు నా/నా రామచంద్రయ్య మనాజిపేట గ్రామం, ఘనపురం మండలం వనపర్తి జిల్లా నివాసి,ఇటీవలే ప్రమాదంలో కాలు తీవ్రమైన గాయం కారణంగా హాస్పిటల్ లో చేరడం జరిగింది.షుగర్ కారణంగా కాలు పాదం, మెడిమే భాగంలో ఉన్న బోన్ పూర్తిగా క్షీణించి పోవడం వల్ల తప్పని పరస్థితుల్లో ఆపరేషన్ చేసి డాక్టర్స్ కాలు“ తీసివేయడం జరిగింది. ట్రైడెంట్ హాస్పిటల్ శంషాబాద్ హైదరాబాద్,హాస్పిటల్ లో కర్చులకు అతనితో ఉన్న వరకు కర్చుపెట్టుకోడం జరిగింది. పెద్దమందడి మండల యూత్ ఫెడరేషన్ అధ్యక్షులు కప్పేరి చెంద్ర శేఖర్ నా దృష్టికి తీసుకురావడంతో, స్వయంగా మాట్లాడి తన పరిస్థితిని గమనించి, ఈ విషయాన్ని మీ ముందు పెట్టడం జరిగింది. ఈ కుటుంబానికి పెద్ద దిక్కు కాబట్టి ఈ బాధిత కుటుంబానికి మొత్తం 16,400/- రూపాయలు సిరివాటి రమేష్ అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కప్పేరీ చేంద్రశేఖర్,మోతే ఎల్లమ్మ, మోతే గణేష్, సిరివాటి మహేందర్, పాల్గొనడం జరిగింది.సహకారం అందించిన ప్రతీ ఒక్కరికీ ప్రతేక కృతజ్ఞతలు తెలిపారు.

## చర్లలో గృహజ్యోతి లబ్ధిదారులకు ఉపముఖ్యమంత్రి లేఖలు పంపిణీ చేసిన విద్యుత్ శాఖ సిబ్బంది



భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ఉపముఖ్యమంత్రి హార్దిక విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్రంలో ఉచిత విద్యుత్ పొందుతున్న రైతులకు 200 యూనిట్లు వాడుకుంటున్న గృహజ్యోతి వినియోగదారులకు నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రీటింగ్ లెటర్ పంపించారు. దీనిని మండలంలోని విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ప్రతీ వినియోగదారుడికి అందజేస్తూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందించేస్తూ 200 యూనిట్లు విద్యుత్తు వినియోగించుకోవాలని, విద్యుత్తును పొదుపుగా వాడాలని, రైతులు వ్యవసాయ మోటార్ల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ పీ ప్రభాకర్ రావు, ఏఈ డీ వెంకటేశ్వరరావు, సబ్ ఇంజనీర్ బీ యుగేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సమక్షం లో బి ఆర్ ఎస్ పార్టీ లో చేరిన జాంద్ర సంఘం నాయకులు.



జడ్చర్ల జనవరి 14 లోకల్ గైడ్.మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సమక్షం లో బి ఆర్ ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో, జంద్ర సంఘానికి చెందిన నాయకులు, సంఘం సీనియర్ నాయకులు ఈశ్వరయ్య,సంఘం సభ్యులు రామస్వామి, దోమ వెంకటేష్,స్వామి, అశోక్,శ్రీనివాసులు, బుచ్చన్న,జ్ఞానేశ్వర్, ఆనంద కుమార్,రాఘవేంద్ర ప్రసాద్,బాలరాజు మరియు పలువురు నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ వారికి పార్టీ క్యాంపు కార్యాలయం లో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్య క్రమంలో మూడ మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు రామలింగం, సీనియర్ నాయకులు పాల సతీష్, పవన్ కుమార్, వేదావత్ నరేందర్, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, మరియు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవం.. మత ఐక్యతా మహోత్సవం..

జాంగిర్ పీరు దర్గాలో 15వ తేదీ నుంచి ఉర్సుఉత్సవాలకు రంగం సిద్ధం..

సీఎం రేవంత్ సహా ప్రముఖులకు ఆహ్వానం..

ఉత్సవాలకు ప్రభుత్వం ద్వారా రూ.14.01 లక్షలు విడుదల..

ఏర్పాట్లు పరిశీలించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్



లోకల్ గైడ్ కొత్తూరు.మత ఐక్యత క్షేత్రంగా విరాజిల్లే జహంగీర్ పీర్ దర్గాలో ఉర్సు ఉత్సవం మరో సమైక్యత మహోత్సవంగా జరగనుంది. ఈనెల 15వ తేదీ నుంచి జరగనున్న ఉత్సవాలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. బుధవారం ఏర్పాట్లను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఇక్కడ కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం ప్రభుత్వం ద్వారా రు. 14.1 లక్షలు మంజూరు చేశారు. ఈనెల 15వ తేదీ గురువారం రోజున ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు 25 రజ్జబ్ మురుజ్జబ్1447 హిజ్రి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సాయంత్రం 4.45 కు విందు కార్యక్రమం, అనంతరం నాతియా ముషాయిరా, ఇషా నమాజ్, అనంతరం కవాలి కార్యక్రమాలు ఉంటాయి. ఇక 16వ తేదీన 26 రజ్జబ్ ఉల్ మురజ్జబ్, జైసా ఫైజాన్ ఔలియా, ఇషా నమాజ్ అనంతరం కవాలి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇక చివరి రోజు అయిన 17వ తేదీన ఖత్మే ఖురాన్ కార్యక్రమం ఉంటుంది. ఫజర్ నమాజ్ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తారు. ప్రముఖులకు ఆహ్వానంఈ సందర్భంగా చివరి రోజున జరిగే కార్యక్రమాలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తోపాటు, ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి శ్రీధర్ బాబు, అజహారుద్దీన్, ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లతోపాటు ప్రముఖులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మాట్లాడుతూ పవిత్రమైన దర్గాలో ఇలాంటి కార్యక్రమాలు భక్తులకు ఎంతో అనుభూతిని ఇస్తాయని అన్నారు. ఈ ఏడాది కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిందని అన్నారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. దర్గా వద్ద 14 లక్షల రూపాయల నిధులతో ఉర్సు ఉత్సవాల పనులు చేపట్టామని వారికేడ్లు విద్యుత్ దీపాలు రోడ్లు రక్షణకు సంబంధించిన కంచెలు చెరువు వద్ద ఏర్పాటు చేసినట్లు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మీడియాకు తెలిపారు.

## దర్గాను దర్శించుకున్న “ఎల్గనమోని బ్రదర్స్“ ఉర్సు ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు

జహంగీర్ పీర్ దర్గాలో ఉర్సు సందడి మొదలు



లోకల్ గైడ్ కొత్తూరు.పరమ పవిత్ర పుణ్యక్షేత్రం కులమతాలకు అతీతంగా విరాజిల్లుతున్న హజరత్ జహంగీర్ పీర్ దర్గా ఉర్సు ఉత్సవాలలో భాగంగా మొట్టమొదటి గుసూల్ షరీఫ్ కార్యక్రమం బుధవారం తెల్లవారుజామున ప్రారంభమైంది. ఉర్సు ఉత్సవాలకు ముందు దర్గాలో గుసుల్ షరీఫ్ సంప్రోక్షణకార్యక్రమం సందర్భంగా భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ షాద్ నగర్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ ఎల్గనమోని రవీందర్ యాదవ్, మురళీకృష్ణ యాదవ్ సోదరులు ఈ కార్యక్రమానికి హాజరై బాబాకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆధ్యాత్మిక చింతనతో కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు కలిసిమెలిసి ప్రార్థనలు నిర్వహించుకోవాలని ఎంతో చారిత్రాత్మకమైన ప్రదేశంగా ఉన్న హజరత్ జహంగీర్ పీర్ దర్గా పుణ్యక్షేత్రం వల్ల ప్రతి ఒక్కరి జీవితంలో సుఖ సంతోషాలు వెల్లి విరియాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లలిత గోపాల్ నాయక్, మేళ్ళగూడ తండా సర్పంచ్ రవి నాయక్ నాయకులు పెంటనోళ్ళ యాదగిరి, శ్రీరాములు, ముఖీద్, సాలి, కుమార్, ఇంద్రసేనా రెడ్డి, అంజి రెడ్డి, గోపి నాయక్, యాదగిరి, నరసింహా చారి, లడ్డు, కొట్యా నాయక్ తదితరులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## తండా యువత అన్ని రంగాల్లో రాణించాలి.. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చింతకుంటతండా ప్రీమియర్ లీగ్ సీజన్ 2 పూర్తి..

విజేతలుగా హైదరాబాద్ జట్టు..రన్నర్ గా చెన్నై జట్టు..




లోకల్ గైడ్ జిల్లేడు చౌదరిగూడెం:గిరిజన తండాల్లోని యువత శారీరకంగా దృఢంగా ఉంటారని మీరు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. బుధవారం చింతకుంట తండాలో ముగిసిన చింతకుంట తండా ప్రీమియర్ లీగ్ సీజన్ 2 ముగింపు వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విన్నర్గా నిలిచిన హైదరాబాద్ టీంకు మొదటి బహుమతి చెన్నై టీంకు రెండవ బహుమతి అందజేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో రాణించే విధంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. యువత చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు క్రీడల్లో రన్నించే వారికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు హఫీజ్, సర్పంచ్ దేవి రామ్ చరణ్, గ్రీన్ చాలెంజ్ మండల కోఆర్డినేటర్ వినోద్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు ఈట గణేష్, వెంకటేశ్వర్ రెడ్డి, మాన్య నాయక్, చింతకుంట తండా మాజీ సర్పంచ్ హరినాయక్ తండా యువ నాయకుడు ఆకాష్ నాయక్, చందు నాయక్ ,నర్సింలు, మోనాచారి, నరేష్, గోవింద్, చందర్, కృష్ణ, రాహుల్ , తండా యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కేపీహెచ్‌బీ ఆలయ దొంగతనం కేసులో అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

-రూ.26 లక్షల విలువైన నగలు స్వాధీనం..డిసిపిలు రితిరాజ్, ముత్యం రెడ్డి, రామరావు







సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పరిధిలోని కుకట్‌పల్లి జోన్ సీసీఎస్ పోలీసులతో కలిసి కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ లా అండ్ ఆర్డర్ సిబ్బంది సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో కేపీహెచ్‌బీ కాలనీ, సర్దార్ పటేల్ నగర్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన దొంగతనం కేసును ఛేదించారు. ఈ ఘటనకు సంబంధించిన అంతర్రాష్ట్ర ఆలయ దొంగల ముఠాను అరెస్ట్ చేసి, సుమారు రూ.26 లక్షల విలువైన బంగారు, వెండి, రాగి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.2026 జనవరి 7న ఆలయ మేనేజర్ కందుల మారుతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆలయ గర్భగుడిని విరిచి గుర్తుతెలియని వ్యక్తులు ఆభరణాలు అపహరించినట్లు పోలీసులు గుర్తించారు.సీసీఎస్ ప్రత్యేక బృందాలు 200కు పైగా సీసీటీవీ కెమెరాల ఫుటేజీ, సాంకేతిక ఆధారాలు, నేరస్తుల డేటాబేస్ ఆధారంగా దర్యాప్తు చేసి నిందితులను గుర్తించారు. ఈ కేసులో పలువురు నిందితులను అరెస్ట్ చేయగా, ఇద్దరు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ప్రధాన నిందితుడు నీలపు నీలయ్య అలియాస్ అనిల్‌పై గతంలో 15కి పైగా ఆస్తి నేరాలు నమోదై ఉన్నట్లు వెల్లడించారు. నిందితుల నుంచి దొంగతనానికి ఉపయోగించిన ద్విచక్రవాహనం, ఐదు మొబైల్ ఫోన్లు, ఆలయానికి చెందిన నగలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును సమర్థవంతంగా ఛేదించిన పోలీస్ అధికారులను డీసీపీ కుకట్‌పల్లి జోన్ రితిరాజ్, డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, అదనపు డీసీపీ కే.రాంరావు తదితరులు అభినందించారు. కేసు విచారణలో కీలక పాత్ర పోషించిన సిబ్బందికి తగిన బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిపి, సిఐ, డిఐ, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ముత్యాల ముగ్గుల పోటీలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించు కొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలోని 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు. ప్రతి కాలనీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, ఐదు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం మియాపూర్‌లోని టీఎన్ నగర్, స్టాలిన్ నగర్, వేముకుంట మహిళా భవన్‌లలో ముగ్గుల పోటీలు నిర్వహించగా సుమారు 60 మంది మహిళలు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ..పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు. ఈ పోటీల ద్వారా మహిళల సృజనాత్మకత వెలుగులోకి వస్తుంది. పట్టణీకరణ నేపథ్యంలో కనుమరుగ వుతున్న భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను యువతరం కొనసాగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళాలు చంద్రకళ, రాణి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలలో గెలుపోటములు సహజం మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

ఇప్పలపల్లి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని బహుమతులు ప్రధానం చేసిన అంజన్న



( లోకల్ గైడ్ షాద్ నగర్ )క్రీడలలో గెలుపోటములు సహజమని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారు అన్నారు. బుధవారం కేశంపేట మండలం ఇప్పలపల్లి గ్రామంలో గత మూడు రోజుల నుండి జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని బహుమతులు ప్రధానం చేశారు. గెలుపు ఓటములు సమానంగా తీసుకొని క్రీడలలో ముందుకు సాగాలని తెలియజేశారు. అధికారంలో ఉన్న లేకున్నా క్రీడాకారులకు తన సహాయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ నర్సింగరావు, స్థానిక సర్పంచ్ మంజుల జంగయ్య, మాజీ సర్పంచ్ ఆంజనేయులు తదితరులు, గ్రామ బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి -పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం నింపే పండుగ అని పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించు కుని బుధవారం ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పఠాన్ చేరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో నిర్వహించిన రంగోలి, కైట్ ఫెస్టివల్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గత ఆరు సంవత్సరాలుగా పఠాన్ చేరు కేంద్రంగా సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్న ఎండిఆర్ ఫౌండేషన్‌ను అభినందించారు. తన బాల్యంలో సంక్రాంతి పండుగ అంటే పండుగ ముందు, పండుగ తర్వాత గాలిపటాలు ఎగురవేస్తూ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపిన మధుర జ్ఞాపకాలను గుర్తు చేశారు. నేటితరం సెల్‌ఫోన్‌లు, సోషల్ మీడియా ప్రభావంతో మన సంప్రదాయాలను మరిచిపోతున్న పరిస్థితి ఆవేదన కలిగిస్తోందన్నారు. ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా సంప్రదాయాలను కాపాడటం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, ఎండిఆర్ ఫౌండేషన్ చైర్మన్ పృథ్వీరాజ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పట్టణ ప్రముఖులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గోదాదేవి కళ్యాణం




శంషాబాద్ జనవరి; 14 (లోకల్ గైడ్); శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి నామొచ్చారణ...వేద పండితుల మంత్రోచ్చారణలు... జై శ్రీమన్నారాయణ సంకీర్తనలు... మంగళ వాయిద్యాలు నడుమశంషాబాద్



మున్సిపాలిటీలోని కుమ్మరి బస్తి లో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారము అంగరంగ వైభవంగా శ్రీ గోదాదేవి రంగనాథుల కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు రాపోల్ పెంటన్న ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు శేషాచారి ఇక నేతృత్వంలో అశేష భక్తజనం స్వామివారి కళ్యాణం జరిపారు. ఈ కార్యక్రమానికి రాజేందర్ నగర్ బిజెపి నాయకులు శ్రీధర్, కొమురయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు.

## : బీరంగూడ గుట్టపై అయ్యప్ప స్వామి ఆలయ తొలి స్లాబ్ పనులను

-ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించిన మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి





పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పఠాన్ చేరు నియోజకవర్గం పరిధిలోని బీరంగూడ గుట్టపై నిర్మించ తలపెట్టిన శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ తొలి స్లాబ్ నిర్మాణ పనులను బుధవారం ఉదయం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఘనంగా ప్రారంభించారు. సుమారు మూడు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న ఈ దేవాలయ నిర్మాణ పనులలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నేటి తరం యువత భక్తి భావాన్ని పెంపొందించు కొని, సంస్కృతి సంప్రదాయా లను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## నివాళులు అర్పించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్ : సింగరేణి మండలం మంగళ్ తండా గ్రామానికి చెందిన బి అర్ ఎస్ పార్టీ నాయకులు పిల్లల మర్రి వెంకటేష్ నాయనమ్మ పిల్లలమర్రి అనసూర్యమ్మ దిశ దిన కర్మలకు హాజరై నివాళులర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కొత్త తండా బి అర్ ఎస్ పార్టీ సర్పంచ్ గారైన దారావత్ మంగీలాల్, తెలంగాణ ఉద్యమకారుడు మండల నాయకులు సోమందుల నాగరాజు,గోవింద్ తండా గ్రామ నాయకులు బర్మావత్ కోటి, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు గాలిపటాల పంపిణీ
## -మియాపూర్‌లో బీజేపీ నేతల సంక్రాంతి సేవా కార్యక్రమం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మియాపూర్ లో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించు కుని శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్‌లో బీజేపీ సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిన్నారులకు గాలిపటాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మియాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై గాలిపటాలను అందజేశారు. ఈ సందర్భంగా గుండె గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. పండుగలను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. అయితే కొందరు తమ ఆర్థిక పరిస్థితుల కారణంగా గాలిపటాలు, మాంజా ధారాలను కొనలేక పోతున్నారని పేర్కొన్నారు. అలాంటి కుటుంబాలకు తనవంతుగా సహాయంగా గాలిపటాలను అందజేసి, చిన్నారుల ముఖాలలో చిరునవ్వులు చూడటం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ప్రతి ఒక్కరూ సంక్రాంతి పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పారునంది నాగులు, రాము, మల్లేష్, కాసాని రాములు, శ్రీధర్, నరేష్, సోనూ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఏసిరెడ్డి జనార్ధన్ మరణం చాలా బాధాకరం
## అల్లం రాజేశ్ వర్మ, అధ్యక్షులు
## డాక్టర్ బరుపాటి గోపి, గౌరవ అధ్యక్షులు... వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి జనవరి 14(లోకల్ గైడ్ న్యూస్):ఖిలా వరంగల్ వాస్తవ్యుడు స్వాతంత్ర్య సమరయోధుడు, సీనియర్ పొలిటీషియన్ కీ.శే. ఏసిరెడ్డి ఈశ్వరయ్య సోదరుడు, సీనియర్ పొలిటీషియన్, పెరిక కుల ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్య సలహాదారు, అచ్చ వీరేశ్ బాబు మామ , మాజీ కార్పొరేటర్ అచ్చ లక్ష్మీ తండ్రి , ఏసిరెడ్డి లక్ష్మీనారాయణ, రమేశ్ తండ్రి ఏసిరెడ్డి జనార్దన్ మరణం చాలా బాధాకరం. జనార్దన్ వ్యవసాయ రంగంలో, పౌల్ట్రీ రంగంలో అహర్నిశలు శ్రమించి అత్యుత్తమమైన ఫలితాలను సాధించారు. వారి సేవలు నేటి యువ రైతులకు స్ఫూర్తిదాయకం. జనార్దన్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పెరిక కుల వరంగల్ జిల్లా కమిటీ తరఫున భగవంతుడిని ప్రార్థిస్తున్నాం. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లం రాజేశ్ వర్మ, అధ్యక్షులు డాక్టర్ బరుపాటి గోపి, గౌరవ అధ్యక్షులు,బెడిద వీరన్న , ముఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి, ఎంబాడి అమరేందర్, ప్రధాన కార్యదర్శి, వనపర్తి ధర్మరాజు, కోశాధికారి తదితరులు పాల్గొన్నారు.

## కీ. శే. శ్వేత లక్ష్మారెడ్డి
## జ్ఞాపకార్థంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం.




జడ్చర్ల జనవరి 14 లోకల్ గైడ్.జడ్చర్ల మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్వర్గీయ కీ. శే. శ్వేత లక్ష్మారెడ్డి జ్ఞాపకార్థంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది.



ఈ క్రికెట్ టోర్నమెంటును మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రఘుపతి రెడ్డి, కూడా డైరెక్టర్ ఇంతియాజ్ ఖాన్, కరాటే శ్రీను, చిన్న పల్లి సర్పంచ్ విష్ణు, బండమీదిపల్లి సర్పంచ్ పాండు, పోదండాపూర్ సర్పంచ్ శేఖర్, మండల బి ఆర్ ఎస్ పార్టీ యువత అధ్యక్షులు వల్లూరు వీరేష్, పెద్దపల్లి మాజీ సర్పంచ్ మల్లేష్, వల్లూరు మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచులు రమేష్, నరేష్, నరేందర్ యువత అధ్యక్షులు తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన అడ్డగోడ ఐలన్న



ఖమ్మం జిల్లా : కారేపల్లి : లోకల్ గైడ్ రిపోర్టర్ : ఈ రోజు భోగి, సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు శ్రీ మాలోతు రాందాస్ నాయక్ కి శు భాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ అభివృద్ధి కోసం నిధులు కేటాయించి నందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కు కృతజ్ఞతలు తెలుపుతూ,మండలంలో నూతనంగా గెలిచినటువంటి సర్పంచులు ఉపసర్పులు మండలంలో ఉన్నటువంటి రైతు సోదరులందరికీ కూడా భోగభాగ్యాలు పాడిపంటలు బాగుండాలని ఈ 2026 సంవత్సరం మండల ప్రజలు మరియు పార్టీ నాయకులు అందరూ బాగుండాలని మనస్ఫూర్తిగా ఆ పరమశివుని ప్రార్థిస్తూ అందరికీ మరోసారి భోగి మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి సదా మీ సేవలో అంటున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డగోడ ఐలయ్య.

## లక్ష్మీదేవుని పల్లిలో బోగీ మంటలతో పండుగ సంబరాలు

యువతగ్రామ పెద్దల పాల్గొనడంతో బోగీ మంటల కార్యక్రమం విజయవంతం



( లోకల్ గైడ్ షాద్ నగర్)లక్ష్మీదేవుని పల్లి గ్రామంలో బోగీ పండుగను పురస్కరించుకొని బోగీ మంటల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సంప్రదాయబద్ధంగా బోగీ మంటలు వేసి, పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువతతో పాటు గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని పండుగకు ప్రత్యేక శోభను తీసుకువచ్చారు. పాతదాన్ని విడిచిపెట్టి, కొత్త ఆశయాలతో ముందుకు సాగాలని సూచించే బోగీ పండుగ ప్రాముఖ్యతను ఈ సందర్భంగా గ్రామ పెద్దలు వివరించారు. బోగీ మంటల చుట్టూ గ్రామస్తులు సమూహంగా చేరి, సంప్రదాయ పద్ధతుల్లో పండుగను జరుపుకోవడం ద్వారా గ్రామ ఐక్యతను చాటుకున్నారు. యువత సైతం పెద్దలతో కలిసి ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనడం విశేషం. ఈ బోగీ పండుగ కార్యక్రమం లక్ష్మీదేవుని పల్లి గ్రామంలో సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిందని గ్రామస్తులు పేర్కొన్నారు.

## మున్నూరు కాపు పొదుపు,పరపతి
## పరస్పర సహాయక సహకార సంఘం సమావేశం

అధ్యక్షులుగా కోరబోయిన సాంబయ్య, చైర్మన్‌గా మంద ఐలయ్య... వెల్లడి.



హనుమకొండ జిల్లా ప్రతినిధి జనవరి 14(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండమున్నూరు కాపు పొదుపు, పరపతి పరస్పర సహాయక సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులకు ఉద్దేశించిన మొదటి సమావేశం జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడింది అన్నారు. ఈ సమావేశంలో సంఘ లక్ష్యాలు, భవిష్యత్ కార్యాచరణ, సభ్యుల సంక్షేమ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చ జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా కోరబోయిన సాంబయ్య, చైర్మన్‌గా మంద ఐలయ్య వ్యవహరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీఓ సంజీవ రెడ్డి హాజరై మాట్లాడుతూ, సహకార సంఘాలు గ్రామీణ, సామాజిక అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. సభ్యుల పొదుపు అలవాట్లు పెంపొందించడం, తక్కువ వడ్డీతో రుణ సదుపాయాలు కల్పించడం ద్వారా ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందని తెలిపారు. సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రతి సభ్యుడు ఐక్యతతో, బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ సహకార విధానాలు, రుణ సౌకర్యాలు, సభ్యులకు అందించాల్సిన సేవలపై ఆయన విలువైన సూచనలు, మార్గనిర్దేశనం చేశారు. అధ్యక్షులు కోరబోయిన సాంబయ్య మాట్లాడుతూ, సంఘ అభివృద్ధికి సభ్యులందరి సహకారం ఎంతో అవసరమని, సభ్యుల సంక్షేమమే సంఘ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి సభ్యుడు సంఘ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొని, సంఘాన్ని ఆదర్శవంతంగా నిలబెట్టాలని కోరారు. చైర్మన్ మంద ఐలయ్య మాట్లాడుతూ, సంఘం చేపడుతున్న ప్రస్తుత కార్యక్రమాలను వివరించి, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ, ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. సభ్యుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సంఘాన్ని ముందుకు తీసుకెళ్లడం తమ బాధ్యతగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అపెక్స్ కమిటీ, పాలకమండలి సభ్యులు డాక్టర్ కాళీప్రసాద్, డాక్టర్ అప్పల సుధాకర్, డాక్టర్ సుదీప్, పుప్పాల కిషన్, పుప్పాల తిరుమల్, ఇ.వి. శ్రీనివాస్ రావు, ఆకుల రాజేందర్, గంటా రవికుమార్, మర్రి జనార్దన్, కటకం పెంటయ్య, గైనేని రాజన్, ఇనుగాల శ్రీధర్, తోట వెంకన్న, ఏనుగుల మానస రాంప్రసాద్, కందుల సృజన్, పెంచాల గోపాల్, పిట్టల వెంకన్న తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేశారు. సమావేశం చివర్లో సంఘ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని నిర్ణయించడంతో పాటు, కార్యక్రమం విజయవంతంగా ముగిసింది అన్నారు.



## పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల బరిలో జనసేన పార్టీ.



పెద్దపల్లి ,జనవరి. 14 (లోకల్ గైడ్)తెలంగాణలో జనసేన పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తుందని జనసేన పార్టీ అధిష్టానం ప్రకటించడంతో, పెద్దపల్లి నియోజకవర్గ నాయకులు రాసురి హరిక్రిష్ణ గారు తెలిపారు. జనసేన పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడం, పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి భావజాలాన్ని, ఆయన ఆశయాలను, సరికొత్త రాజకీయ వేదికకు బలమైన పునాది వేయడమే లక్ష్యంగా ఎన్నికల్లో పోటీ చేస్తుందన్నారు. ఈ మేరకు జనసేన అభ్యర్థులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి నియోజకవర్గ నాయకులు రాసురి హరిక్రిష్ణ, మెరుగు నరేష్, కనుకుంట్ల శివ, పెరక నీరాజ్, సిర్రా సాయి, ఈర్ల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## భవాని నగర్ అభివృద్ధి
## కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

కాలనీ అధ్యక్షుడు ప్రకాష్ రావు, వైస్ ప్రెసిడెంట్ నందికొండ తిరుపతి రెడ్డి...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి జనవరి 14(లోకల్ గైడ్ న్యూస్):బుధవారం రోజున 59వ డివిజన్లోని భవాని నగర్ కాలనీలో గల రోడ్ నెంబర్ 2/3 నందు భవాని నగర్ అభివృద్ధి కమిటీ వారు ముగ్గుల పోటీ



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రంగవల్లులను ఎంతో అందంగా తీర్చి దిద్దారు. ఈ పోటీలో విజేతలకి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతి తో పాటు పాల్గొన్న అందరికీ కన్సోలేషన్ ప్రైస్ ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ప్రకాష్ రావు, వైస్ ప్రెసిడెంట్ నందికొండ తిరుపతి రెడ్డి, కమిటీ సభ్యులు పాపి రెడ్డి, వీరయ్య, లక్ష్మారెడ్డి, రిటైర్డ్ ప్రొఫెసర్ రామ్ రెడ్డి, భాస్కర్, మురళీధర్ రావు, కరుణాకర్ రెడ్డి, టీచర్ రామ్ రెడ్డి, కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగిందని అన్నారు

## కీర్తిశేషులు డి.శ్రీనివాసులకు
## ఘనంగా నివాళులు అర్పించిన ప్రముఖులు



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఖర్మాన్‌ఘాట్ లో నివసించిన కీర్తిశేషులు డి.శ్రీనివాసులు 11వ రోజు పెద్దకర్మ కార్యక్రమం మనోహర్ డీఎస్పీ (రిటైర్డ్), ఆధ్వర్యంలో జనవరి 14న జానకి ఎన్‌క్లేవ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం శాంతియుతంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. ఈ పెద్దకర్మ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి.నారాయణ, కె.చెన్నారెడ్డి తదితర ప్రముఖులు హాజరై దివంగతుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తలు మాట్లాడుతూ..సర్వత్రా మన్ననలు పొందిన డి. శ్రీనివాసులు అకాల మరణం, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులలో తీరని లోటును మిగిల్చిందని పలువురు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. దివంగతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చారు. జానకి ఎన్‌క్లేవ్, ప్లాట్ నెంబర్ 32/ఏ, ఖర్మాన్‌ఘాట్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బి.నారాయణ, కి.చెన్నారెడ్డి తో పాటు బి.శ్రీనివాస్, ఎం.రంగారెడ్డి, బి.కృష్ణ, జి.మధుసూదన్ రెడ్డి, బి.బాలయ్య, అంజయ్య గౌడ్, మహబూబ్, బి. నారాయణ, జగదీష్, డి. వెంకట, మహిళలు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొని దివంగతులకు నివాళులు అర్పించారు.

## ఏకశిల పార్కు వాకర్స్ నూతన కమిటీ ఎన్నిక
## ప్రధాన కార్యదర్శిగా చెన్నం రవీందర్రెడ్డి,
## కోశాధికారి బిల్లా రాజిరెడ్డి...వెల్లడి





హనుమకొండ జిల్లా ప్రతినిధి జనవరి (లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, బాలసముద్రంలోని ఏకశిల పార్కు వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పదాల సోమయ్య, ఈసీ మెంబర్లుగా కుందారపు అరుణ, పట్నంశెట్టి సుమతి ఎన్నుకోగా మిగతా పదవులకు ఎన్నికలు నిర్వహించారు. ఉపాధ్యక్షుడిగా బోనాల వీరస్వామి, ప్రధాన కార్యదర్శిగా చెన్నం రవీందర్రెడ్డి, కోశాధికారిగా బిల్లా రాజిరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా దేశిని సిద్ధార్థ గౌడ్ ఎన్నుకున్నారు. మొత్తం 725 సభ్యులకు 600 మంది సభ్యులు ఎన్నికల్లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించు కున్నట్లు ఎన్నికల అధికారి లెక్కల జలేందర్ రెడ్డి తెలిపారు. గెలుపొందిన కార్యవర్గ సభ్యులకు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షు డిగా వంగా రాజిరెడ్డి, ప్రధాన సలహాదారుడిగా పచ్చిమట్ల ఎల్లగౌడ్ నియమించినట్లు తెలిపారు. ఈసందర్భంగా అధ్యక్షుడు సోమయ్య మాట్లాడుతూ రెండు సంవత్సరాల తమ పదవికాలంలో పార్కు అభివృద్ధికి, అసోసియేషన్ సభ్యుల సంక్షేమానికి, సామాజిక కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు.

## ఆర్టీసీ బస్సు డ్రైవర్ లు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలి

రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా

రాజేంద్రనగర్ డిపోలో ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం



రాజేంద్రనగర్ జనవరి 14 ( లోకల్ గైడ్ ): ఆర్టీసీ బస్సు డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ సురక్షిత ప్రయాణాన్ని కొనసాగించాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజు సూచించారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా బుధవారం రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపోలో ట్రాఫిక్ నిబంధనలపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సీ హెచ్ రాజు మాట్లాడుతూ.. మోహనాలను నడిపేటప్పుడు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. బస్సులను రోడ్లపైన కాకుండా బస్ బేలలో సురక్షితమైన స్టాపింగ్లలో మాత్రమే ఆపాలని సూచించారు. అతివేగం ఏమాత్రం పనికిరాదన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు, ఆపేటప్పుడు లేన్ క్రమశిక్షణ తప్పక పాటించాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలు, ప్రమాద నివారణ చర్యలు అందరి బాధ్యత అన్నారు. కొందరు డ్రైవర్లు బస్సులను రోడ్లపై, సిగ్నల్ ళ్ల వద్ద ఇష్టానుసారంగా నిలుపుతున్నారని, ఇది సరైన విధానం కాదన్నారు. దీనివల్ల ట్రాఫిక్ స్తంభించుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ డిపో మేనేజర్ కూడా ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటిస్తూ జీరో–యాక్సిడెంట్ రికార్డ్ కలిగిన డ్రైవర్లకు అధికారిక "ప్రొఫెషనల్ డ్రైవర్" అనే ప్రశంసా పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో50 మంది డ్రైవర్లు పాల్గొని రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేశారు.

## అభయాంజనేయ స్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణం

కాలనీ అధ్యక్షులు నరసింహారావు, ఆలయ కమిటీ అధ్యక్షులు బాలరాజు...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి జనవరి 14(లోకల్ గైడ్ న్యూస్):బుధవారం రోజున 59 డివిజన్లోని స్నేహ నగర్ కాలనీ లో అభయాంజనేయ స్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు నరసింహారావు, ఆలయ కమిటీ అధ్యక్షులు బాలరాజు, కమిటీ సభ్యులు శశికాంత్ రెడ్డి, వెంకటేశ్వర్, జనార్దన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది అన్నారు.

## ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి సురేఖ,కె ఆర్ నాగరాజు



హనుమకొండ జిల్లా ప్రతినిధి జనవరి 14(లోకల్ గైడ్ న్యూస్):భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం రోజున హన్మకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలో గల ప్రసిద్ధ శైవ క్షేత్రం ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. తొలుత బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన మంత్రి సురేఖ కి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మంత్రి కొండా సురేఖ కి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారి ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలు అందజేశారు.తదనంతరం బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు పరిశీలించారు. భక్తులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయా లేదా అని భక్తులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు.అదేవిధంగా ఐనవోలు జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన బస్ బస్టాండ్ ను ప్రారంభించి బస్సులో ప్రయాణించిన మంత్రి కొండా సురేఖ ఎమ్మెల్యే నాగరాజు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతు భోగి పర్వదినం సందర్భంగా ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఐనవోలు ఆలయం భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి, బ్రహ్మోత్సవాలు, జాతరల నిర్వహణకు అన్ని విధాలా సహకారం అందిస్తోందని స్పష్టం చేశారు.బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, వైద్య సేవలు, భద్రత వంటి అన్ని సౌకర్యాలు కల్పించేలా అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. స్వామివారి కృపతో రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, శ్రేయస్సు, సుభిక్షం కలగాలని ఆకాంక్షించారు.



## సంక్రాంతి వేడుకలలో బీఆర్ఎస్ నేతల ఐక్యత -మారబోయిన రవి యాదవ్‌కు శుభాకాంక్షలు వెల్లువ



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించు కుని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మస్జీద్ బాండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మారబోయిన రవి యాదవ్ కు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ శ్రేణుల మధ్య ఐక్యత, సమన్వయానికి ప్రతీకగా నిలిచింది. ప్రజలతో నేరుగా మమేకమై పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం ద్వారా బీఆర్ఎస్ నాయకత్వం సామాజిక బాధ్యతను మరోసారి చాటింది. సాంస్కృతిక సంప్రదాయా లకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగను ప్రజలతో కలిసి జరుపు కోవడం ద్వారా పార్టీ ప్రజల మధ్య మరింత బలమైన బంధాన్ని నెలకొల్పుతోందని పాల్గొన్న నేతలు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు రానున్న రోజులలోను కొనసాగు తాయని వారు స్పష్టం చేశారు. ఈ వేడుకలలో శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కె.ఎన్. రాములు, వాకిటి శంకర్, సురేష్, సురేష్ యాదవ్, సాయి నందన్ ముదిరాజ్, నర్సింహా, శ్రీశైలం యాదవ్, శ్రీకాంత్ యాదవ్, వెంకట్ యాదవ్, వినయ్ రెడ్డి, చందు, శంకర్, వడ్డే శ్రీనివాస్, దివ్య, నిరూపలతో పాటు పలువురు కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతో పేదల సొంతింటికల సాకారం.

సుల్తానాబాద్ పట్టణానికి వచ్చే

అన్ని రహదారులను ఆధునీకరణ చేస్తున్నాం..

కాంగ్రెస్ సర్కారులో పేదలకు ఘనంగా సంక్షేమ ఫలాలు..

అర్హులందరికీ ఇండ్లు మంజూరు..

– పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు

..



సుల్తానాబాద్, జనవరి .14 :(లోకల్ గైడ్)సుల్తానాబాద్ పట్టణంలోని 2,3,4,5 వార్డుల్లో అర్హులైన 47 మంది లబ్దిదారుల ఇందిరమ్మ ఇండ్ల నూతన నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసి బుధవారం రోజున భూమి పూజ శంకుస్థాపనలు చేసి వారికి ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వంతో పేదల సొంతింటి కళ సాకారం అవుతోందని తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పట్టణంలో సొంతిల్లు లేని పేద ప్రజలు అనేక మంది ఉన్నారని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఇంటి ఓనర్లను చేస్తామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పేరిట పేదలను మోసం చేసిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ పేదలకు ఒక్క ఇల్లు కూడా అందించలేదని, ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ సర్కార్ అండగా ఉంటుందని తెలిపారు. సుల్తానాబాద్ పట్టణంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని సుల్తానాబాద్ పట్టణం సుందరంగా మారుతుందని పేర్కొన్నారు. పట్టణ సుందరీకరణకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. గతంలో నిర్వీర్యమైన అభివృద్ధి పనులు కాంగ్రెస్ హయంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం సుల్తానాబాద్ పట్టణాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. సుల్తానాబాద్ పట్టణంలో పాత తాలూకాలో ఉన్న కార్యాలయాలు, టీబీ హాస్పిటల్ మరియు పలు కార్యాలయాలు ఇతర ప్రాంతాలకు బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయంలో తరలి వెళ్లిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పాలకులు కొత్త కార్యాలయాలు సుల్తానాబాద్ కు తీసుకురావడం మానేసి పట్టణంలో పాత తాలూకాలో ఉన్న కార్యాలయాలు ఇతర ప్రాంతాలకు తరలింపు ద్వారా సుల్తానాబాద్ పై అప్పటి బి.ఆర్.ఎస్ ప్రభుత్వానికి సవతి తల్లి ప్రేమ కనిపిస్తుందని తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతన బస్సు డిపో, బైపాస్ రోడ్డు, సుల్తానాబాద్ లో సెంట్రల్ లైటింగ్లు, డబల్ లైన్ రోడ్లు మరియు అనేక అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో చేస్తున్నట్లు తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని గుర్తు చేశారు. వాటిని ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సుల్తానాబాద్ పట్టణం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని గుర్తు చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి మరింత అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రమేష్, మున్సిపల్ అధికారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పలు వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

## పాలమూరుకు ద్రోహం చేసిన కెసిఆర్..

అందుకే గత ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీకి డిపాజిట్ రాలేదు.. బి ఆర్ ఎస్ పార్టీపై మంత్రి కోమటిరెడ్డి ఫైర్..

గత పదేళ్ల పాలనలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు పాలమూరుకు ద్రోహం చేశారని అందుకోసమే గత ఎన్నికల్లో ఆ పార్టీకి డిపాజిట్లు కూడా రాలేదని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బి ఆర్ఎస్ పార్టీపై విరుచకబడ్డారు. బుధవారము నియోజకవర్గ పరిధిలోని భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు మరో మంత్రివాకిటి శ్రీహరితో కలిసి స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులపై బి ఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు 80 వేల కోట్ల అంచనా ఉన్న ప్రాజెక్టుకు 27, వేల కోట్లు నిధులు ఖర్చు చేస్తే ప్రాజెక్టు 90 శాతం ఎలా పూర్తి అవుతుందని ఆయన ప్రశ్నించారు. పాలమూరుకు కెసిఆర్ ద్రోహం చేసినందుకు గత పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీకి డిపాజిట్లు కూడా రాలేదని ఆయన అన్నారు. ప్రజలు చీకొట్టిన ఓడించిన ఇంకా ఆ పార్టీలో మార్పు రాలేదని ఆయన అన్నారు. మంత్రి వాకిటీ శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ప్రభుత్వ వచ్చాకనే రాష్ట్రం ఎంతో అభివృద్ధి జరిగిందని ఆయన అన్నారు. ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ త్వరలో జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పార్టీ సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భూత్పూర్ మున్సిపాలిటీ లో 15 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రులు..

దేవరకద్ర నియోజకవర్గం భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో 15 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు బుధవారము తెలంగాణ రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, శంకుస్థాపనలు చేశారు.50 లక్షల నిధులతో హోల్ సెల్ కం రిటైల్ మార్కెట్ నిర్మాణానికి. శంకుస్థాపన చేశారు. 10 కోట్ల 50 లక్షల నిధులతో నాగర్ కర్నూల్ రోడ్డు వద్ద సీతమ్మ కాంప్లెక్స్ నుండి స్ట్రోమ్ వాటర్ డైన్ నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు.భూత్పూర్ చెరువు సుందరీకరణ అభివృద్ధి పనుల నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు.ఘన వ్యర్థాలు ప్రాసెసింగ్ యూనిట్ అభివృద్ధి పనుల నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు.1వ వార్డు నుండి 10వ వార్డులలో వివిధ ఏరియాలో వి.డి.సి.సి. రోడ్డు మరియు సి.సి. డ్రైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు.సారిక టౌన్షిప్ వద్ద పార్కు అభివృద్ధి నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు.అమిస్తాపూర్ వద్ద 1వ వార్డు నుండి 10వ వార్డులలో వివిధ ఏరియాలో వి.డి.సి.సి. రోడ్డు మరియు సి.సి. డైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి . వాకిటి శ్రీహరి , దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్ కి ఘన స్వాగతం పలికిన భూత్పూర్ మున్సిపాలిటీ మరియు భూత్పూర్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు. తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర మున్సిపాలిటీ లో 25 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రులు ఎమ్మెల్యే

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారము 25 వేల కోట్ల రూపాయలు నిధులతో తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పశువర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. 10 కోట్ల రూపాయల నిధులతో ఆర్ ఓ బి క్రింద సి.సి. రోడ్లు మరియు పార్కింగ్ సుందరీకరణ ఫుట్ పాత్, ల్యాండ్ స్కేపింగ్ మరియు మెయిన్ రోడ్ అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.10 కోట్ల నిధులతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.5 కోట్ల నిధులతో మున్సిపాలిటీలో వివిధ ప్రదేశాలలో స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజి జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, టిపిసిసి అరవింద్ కుమార్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, అంజన్ కుమార్ రెడ్డి, సయ్యద్ ఫరూక్ అలీ, రామాంజనేయులు, రాంపండు, జవహర్, హనుమంత్ రెడ్డి, చంద్రమౌళి, వేణుగోపాల్ రెడ్డి, అర్జున్ చారి, రఘువర్మ, వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, అధికారులు అన ధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు పండ్ల పంపిణీ

హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు, జనరల్ వార్డులో చికిత్స పొందుతున్న పేషెంట్లకు ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు వన్నాల శివాజీ ఆధ్వర్యంలో బ్రెడ్, పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బీసీ జేఏసీ అధ్యక్షులు సంధ్యల వెంకన్న, రంగాపూర్ ఉప సర్పంచ్ బండి నరేష్, తాళ్లపల్లి శ్రీనివాస్, వడ్లకొండ కిరణ్, గండికోట సంపత్,

## టాటి నగర్ గ్రామంలోని మాజీ సర్పంచ్ రత్నం సోమయ్య కుటుంబంపై బహిష్కరణ

న్యాయం కోరుతున్న రత్నం సోమయ్య

కుల బహిష్కరణ చేసిన కొంతమంది వ్యక్తులపై త్వరలో పోలీస్ స్టేషన్లలో కేసు పెడతాను అంటున్న రత్నం సోమయ్య

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని టాటి నగర్ గ్రామంలో రోజుకో కొత్త ఘటన వెలుగులోకి వస్తూ గ్రామ రాజకీయాల్లో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. గ్రామ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి గత ఐదు సంవత్సరాలుగా సేవలందించిన మాజీ సర్పంచ్ రత్నం సోమయ్య కుటుంబం తాజాగా కుల వివక్షకు గురైందంటూ ఆయన మీడియా ముందుకు వచ్చి వాపోయారు.కొన్ని నెలల క్రితం రత్నం సోమయ్య మనవడు ప్రమాదవశాత్తు రెండవ అంతస్తు భవనం నుంచి కింద పడిపోవడంతో కొన్ని గాయాలు అయ్యాయి. పరిస్థితి బాగా లేకపోవడంతో అతడిని వెంటనే హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఆ సమయంలో మనవడు త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ టాటి నగర్ గ్రామంలోని పోచమ్మ తల్లికి గుడి కడతానని రత్నం సోమయ్య మొక్కుకున్నారు.దైవ కృపతో మనవడు త్వరగా కోలుకోవడంతో, తాను చేసిన మొక్కును నెరవేర్చుతూ టాటి నగర్ గ్రామంలో పోచమ్మ తల్లికి గుడిని నిర్మించారు. రత్నం సోమయ్య అయితే ఇదే విషయం కొందరు గ్రామస్తులకు ఆగ్రహాన్ని కలిగించిందని, దాని ఫలితంగానే తనపై మరియు తన కుటుంబంపై కుల బహిష్కరణకు పాల్పడ్డారని రత్నం సోమయ్య అన్నాడు గ్రామానికి తాను ఎంతోమందికి ఎన్నో సేవలు అందించిన తమ కుటుంబాన్ని మరియు ఇంకా కొంతమందిని లక్ష్యంగా చేసుకుని నలుగురు వ్యక్తులు కావాలనే తమను టార్గెట్ చేసుకుంటూ కుల భావిష్కరణకు పాల్పడ్డారని ఆయన వేదన వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి కోసం తాను చేసిన సేవలను మరిచి, అవిశ్వాసంతో వ్యవహరించడం తనను తీవ్రంగా బాధించిందని తెలిపారు. ఈ ఘటన వల్ల తమ కుటుంబం మానసికంగా తీవ్రంగా కుంగిపోయిందని చెప్పారు.ఈ విషయంపై త్వరలోనే పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేస్తానని రత్నం సోమయ్య స్పష్టం చేశారు. పోలీస్ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని, కుల వివక్షకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు

## పాలమూరుకు కెసిఆర్ చేసింది గుండు సున్నా.. అభివృద్ధి పేరుతో కుటుంబం లాభం.. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి..

రాష్ట్ర మంత్రులు వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి

గత పది ఏళ్లలో అధికారంలో ఉన్న బి ఆర్ఎస్ పార్టీ పాలమూరుకు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు చేసింది గుండు సున్న మాత్రమేనని అభివృద్ధి పేరుతో వారి కుటుంబమే లాభ పొందని తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పశువర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, అన్నారు. బుధవారము దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. అభివృద్ధి పేరుతో కెసిఆర్ మోసం చేశారని వారన్నారు. ప్రాజెక్టుల పేరుతో ధనాన్ని దుర్వినియోగం చేశారని వారు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చాకనే పాలమూరు ముద్దుబిడ్డ అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని వారు అన్నారు. త్వరలో జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని అందుకు ప్రతి కార్యకర్త నాయకులు గెలిపే లక్ష్యంగా పనిచేయాలని వారు కోరారు. స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి మున్సిపాలిటీ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం నిరంతరంగా కృషి చేయాలని కోరారు. నియోజకవర్గంలో అన్ని మున్సిపాలిలను కైవసం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మాజి జెడ్పి చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, టిపిసిసి ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంజి ల్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, అంజన్ కుమార్ రెడ్డి, సయ్యద్ ఫరూక్ అలీ, రాంపండు, రఘువర్మ, అర్జున్ చారి, రామాంజనేయులు, వేణుగోపాల్ రెడ్డి, ఆది హనుమంత్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, వెంకటేష్, బాలస్వామి, సాయి, వివిధ గ్రామాల పార్టీ సర్పంచులు గ్రామ కమిటీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దారుణం.. మరో వ్యక్తి ప్రాణం తీసిన చైనా మాంజా.. ఇకనైనా మారండ

చైనా మాంజా దారాలు కోసుకుపోతూ.. జనాల ప్రాణాలమీదకు వస్తున్నాయి. కొన్నిరోజులుగా వాహనదారుల పీకల మీదకు వస్తున్నాయి చైనా మాంజా దారాలు.. చైనా మాంజాను వాడొద్దు అని పోలీసులు పదేపదే చెబుతున్న..వివిధ షాపుల పై దాడులు చేస్తూ.. కేసులు పెడుతున్నా.. కూడా కొందరిలో మార్పు మాత్రం రావడం లేదు.. ఈ మంజాను వాడడం వల్ల ఎంతో మంది గాయాలపాలు అవ్వడమే కాకుండా.. మరి కొంతమంది మృత్యువాత పడుతున్నారు. మొత్తంగా సంక్రాంతి పండుగ వేళ ఈ మాంజా దారం వల్ల కొన్ని కుటుంబాల్లో తీరని శోకం మిగులుతుంది.తాజాగా సంగారెడ్డి జిల్లా పరిధిలో ఓ ఘటన అందరిని కలిచి వేసింది. సంగారెడ్డి మండలం ఫసల్వాది గ్రామంలో చైనా మంజా మెడకు కోసుకుపోయి ద్విచక్రవాహనదారుడు మృతి చెందాడు. మృతుడు బీహార్ కు చెందిన అద్వైక్ గా గుర్తించారు పోలీసులు.. బైక్ పై సంగారెడ్డి సైడ్ వస్తుండగా తెగిన మాంజా దారం అతని గొంతు వద్ద కోసుకుపోయింది..బైక్ స్పీడ్ గా ఉన్న నేపథ్యంలో గాయం పెద్దగా అయ్యి.. తీవ్ర రక్తస్రావం జరిగి మృతి చెందాడు.. కాగా అద్వైక్ పసల్వాది లో ఓ పరిశ్రమలో పని చేస్తున్నాడు.. అతనిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారౌ ఇలా మాంజా దారం వల్ల ప్రమాదాలు జరుగుతూ మృతి చెందిన కూడా కొంతమంది ఇంకా వాటిని వాడుతూ

ఇకనైనా మారండి..

పతంగుల పండగ నేపథ్యంలో చాలా చోట్ల పంతంగులు ఎగురవేస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. అయితే వారంరోజులుగా చూస్తున్న ఘటనలు మనసులను కలచివేస్తున్నాయి. చాలా మంది చైనా మాంజాలతో అల్లాడిపోతున్నారు. చైనా మాంజా దారాలు కోసుకుపోతూ.. జనాల ప్రాణాలమీదకు వస్తున్నాయి.. మొన్న ఓ బైకర్ చేయి తీసేసినంత పనైంది. నిన్న ఉప్పల్‌లో ఓ ~~~× మెడకు చుట్టుకోవడంతో ఆయన గొంతు కట్ అయింది. అల్మాస్‌గూడలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న వృద్ధురాలి కాలికి చుట్టుకోవడంతో తీవ్ర గాయమైంది. 70శాతం కాలు తెగిపోయింది. ఇటీవల గచ్చిబౌలిలో చైనా మాంజాతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి హాస్పిటల్ పాలయ్యాడు. ఇలా వరుస ఘటనలు సామాన్యులను.. ముఖ్యంగా వాహనదారులను కలవరపెడుతున్నాయి.ఈ నేపథ్యంలో ఇకనైనా చైనా మాంజా లు ఉపయోగించకుండా మారాలంటూ సూచిస్తున్నారు పోలీసులు..

## విశ్వకర్మ కాప్రా అధ్యక్షురాలుగా వరలక్ష్మి.



కుషాయిగూడ జనవరి 14 .కాప్రా సర్కిల్ అఖిలభారత విశ్వకర్మ తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాప్రా మండల అధ్యక్షురాలుగా ఉప్రోజు ఎన్నుకున్నట్టు అఖిలభారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం ఒక ప్రకటనలో తెలిపారు వరలక్ష్మికి నియామక పత్రాన్ని జగన్నాథం అందజేశారు ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ గంగాధర్ ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి కోశాధికారి అవాంఛ మురళీధర్ చారి కాసోజి శ్రీనివాస్ చారి కొల్లోజి శ్రీనివాస్ చారి మహిళా అధ్యక్షురాలు సావిత్రి ఇంద్రాల అశ్విని బోనాల ఇంద్ర లక్ష్మణ చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంట సంక్రాంతి వెలుగులు వెలగాలి:

ఎన్ఎస్ఆర్



జనవరి 14నార్వలప్రతి ఇంట సంక్రాంతి వెలుగులు వెలగాలి,సుఖశాంతులు వర్ధిల్లాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి నార్వల సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.భారత్ రిపోర్టర్ దినపత్రిక క్యాలెండర్ను బుధవారం రోజు ఆయన స్వగృహంలో వైసీపీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.సంక్రాంతి పర్వదినం రైతులు జరుపుకునే ముఖ్యమైన పండుగ అని తెలిపారు.పంటలు ఇళ్లకు చేరాక రైతన్నలు సంక్రాంతిని ఆనందంగా జరుపుకుంటారని అయితే రాష్ట్రంలో రైతుల ఇంట సంతోషం లేకుండా కూటమి ప్రభుత్వం చేసిందని తెలిపారు. గిట్టుబాటు ధరలు లేక,పండిన పంటలు అమ్ముకోలేక రైతాంగం కూదెలవుతోంది అని తెలిపారు.కూటమి ప్రభుత్వం రైతులకు రైతు భరోసా రూపేణ 30వేలు బాకీ పడిందని తెలిపారు.ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను చంద్రబాబు సర్కార్ అమలు చేయాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి నార్వల సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి సాకే రామాంజనేయులు,తుంపెర పక్కిరెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రభుదాస్,ఉప సర్పంచ్ శ్రీరాములు,వైసిపి యువజన విభాగం కార్యదర్శి గవ్వల సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చక్రిపురం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గోదాదేవి మహా కల్యాణోత్సవం . ఆలయ నిర్మాణ కర్త ములుగు స్వర్ణలత ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో.



కాప్రా జనవరి, 14 ౯.కుషాయిగూడ చక్రిపురం కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీదేవి భూదేవి సమేతంగా ఆలయంలో అంగరంగ వైభవంగా గోదాదేవి కల్యాణం ఘనంగా జరిగింది ఆలయ నిర్మాణ కర్త మలుగు ప్రతాపరెడ్డి వారి సతీమణి స్వర్ణలత కుమారులు చక్రధర్ రెడ్డి కుటుంబ సమేతంగా వారితోపాటు భక్తులు భారీ సంఖ్యలో గోదాదేవి కల్యాణోత్సవంలో పాల్గొని రెండు గంటలపాటు వేద ఆశీర్వాదాలు కళ్యాణోత్సవాన్ని ఘనంగా జరిపారు భక్తులు అట్లే కూర్చుండి శ్రీహరి గోవిందా శ్రీహరి గోవిందా నమో నారాయణాయ ఓం నమో భగవతే వాసుదేవాయ ఓం నమో భగవతే మహా సుదర్శనాయ ఓం నమో భగవతే వాసుదేవాయ ధనవంతురియే అంటూ నామ స్మరణలతో గోవింద నామాలతో చక్రిపురం కుషాయిగూడ నాగారం ధమ్మాయిగూడ ఇతర కాలనీలా నుండి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు కళ్యాణోత్సవం అనంతరం ఆలయ ధర్మకర్తలు ఏర్పాటుచేసిన అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు భక్తులకు ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లను ఆలయ నిర్మాణ కర్తలు ధర్మకర్తలు ఏర్పాట్లను చేసినారు ఆలయ వేద పండితులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా కుషాయిగూడ లోని శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కోరిన కోరికలు తీర్చే కలియుగ వైకుంఠ దేవుడు శ్రీ వెంకటేశ్వర స్వామి సంతానం లేని వారికి సంతానం కలిగిందని పెళ్లి కాని వారికి పెళ్లి అయ్యిందని ఉద్యోగం లేని వారికి ఉద్యోగం దొరికిందని మనశ్శాంతి ప్రశాంతత ఇక్కడే ఉంటుందని వేలాదిమంది భక్తుల ఆపదల మొక్కులవాడు ఆపద్బాంధవుడు శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి అని ఆలయ నిర్మాణ కర్త ఫౌండర్ మోలుగు ప్రతాప్ రెడ్డి కీర్తించారు శ్రీ వెంకటేశ్వర స్వామిని ఏది మొక్కుకున్నా కొల్చిన వారికి కొంగు బంగారం అని అందరి దేవుడని అని అన్నారు.

## పిన్న వయసులోనే మిమిక్రీ లో అద్భుత ప్రతిభ కనబరుస్తున్న సుష్మ కు గ్రామస్తుల సన్మానం



ములుగు జిల్లా ఇంచర్ల గ్రామానికి చెందిన బయ్య రమేష్ కూతురు బయ్య గౌతమి. 9వ తరగతి చదువుతున్న సుష్మ చిన్న వయసులోనే మిమిక్రీ లో అద్భుతమైన ప్రతిభను కనబరుస్తూ మండల జిల్లా స్థాయిలను దాటి రాష్ట్రస్థాయి మిమిక్రీ పోటీలలో పాల్గొని గుర్తింపు పొంది నేరెళ్ల వేణుమాధవ్ మిమిక్రీ ట్రస్ట్ నుండి ప్రశంస పత్రాన్ని పొందిన సందర్భంగా సర్పంచ్ మునినిపెల్లి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ మామిడి అశోక్. వార్డు సభ్యులు కొట్టేపాక శ్రీనివాస్ ఉసికెమళ్ళ మనోహర్ కడాసుల లక్ష్మణ్ నక్క రోజా రాణి శానవేణి లావణ్య నాగపురి విజయ. ముంజ రజిత నాయకులు మాదాసు శ్రీనివాస్ మట్టివాడ తిరుపతి వేముల సమ్మిరెడ్డి. తంగళ్ళపల్లి శ్రీను మోర రాజమౌళి. గ్రామపంచాయతీ కార్యాలయ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొని అభినందించి భవిష్యత్తులో తను ఎంచుకున్న రంగంలో ఇంకా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించి సన్మానించడం జరిగింది

## అయ్యప్ప ఆలయంలో 14వ ఇరుముడి కార్యక్రమం



వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో బుధవారం శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మకర సంక్రాంతి సందర్భంగా 14వ ఇరుముడి కార్యక్రమానికి విచ్చేసిన ఆత్మకూరు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గాయత్రి రవి కుమార్ యాదవ్ కి, అయ్యప్ప ఆలయ ధర్మకర్త గాడి లక్ష్మీనారాయణకి, గురు స్వాములు కూరగాయల రఘు, చందు గౌడ్, దివాకర్, మాజీ అయ్యప్పలు ఎస్టిడి శ్రీనివాస్ కి జిన్నారం శ్రీనివాస్, బాలు మొబైల్, ఖానాపురం గోవర్ధన్ గౌడ్, సందీప్ రెడ్డి, చక్రి, జూరాల నరసింహ, శ్రావణ్ లకు సన్మానించిన అయ్యప్ప స్వాములు. అదేవిధంగా బుధవారం ఇరుముడి సందర్భంగా అయ్యప్ప స్వాములకు, శివ స్వాములకు, సద్దల వెంకట రాములు అన్నదానం చేయడం జరిగింది.

## ఉచిత విద్యుత్ గృహలక్ష్మి పత్రాలు పంపిణీ చేసిన సర్పంచ్




మక్తల్ జనవరి 14౯ నియోజకవర్గ ప్రతినిధి నారాయణపేటజిల్లా మాగనూర్ మండల కేంద్రంలో ఉచిత విద్యుత్ గృహలక్ష్మి పత్రాలు పంపిణీ చేసిన సర్పంచ్ దండు. జనార్ధనమ్మ,ఉప సర్పంచ్ పి.రాజు ఈ కార్యక్రమంలో మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్,మాగనూరు మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డి.ఆనంద్,నాయకులు దండుబసవరాజ్, విద్యుత్ సిబ్బంది లక్ష్మణ్ గౌడ్, నరసింహ,పాల్గొన్నారు.అనంతరం ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ మన ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు200 / యూనిట్లు వరకు మీ కుటుంబానికి ఉచిత విద్యుత్తు అందిస్తున్నాం మీరు వాడిన విద్యుత్ బిల్లును ప్రభుత్వం నేరుగా విద్యుత్తు సంస్థకు చెల్లిస్తుంది.ఇప్పుడు విద్యుత్ బిల్లుల కోసం ఖర్చు చేసే డబ్బును మీ పిల్లల చదువు, ఆరోగ్యం మరియు కుటుంబ అవసరాల కోసం ఉపయోగించుకోవచ్చు.మీ కుటుంబంతో పాటు రాష్ట్రంలోని 52,82,498 కుటుంబాలు జీరో విద్యుత్ బిల్లులద్వారాలబ్ధిపొందుతున్నారు.ఈ పథకం ప్రారంభం నుండి నేటి వరకు ప్రజలు చెల్లించాల్సిన సుమారు 3,593 ౯కోట్లు ప్రభుత్వం పూర్తిగా భరించి లబ్ధిదారుల పక్షాన విద్యుత్ సంస్థలకు నేరుగా చెల్లించింది అని అన్నారు.ఇది ప్రజలపై ఆర్థిక భారం తగ్గించడమే కాకుండా ప్రజా ప్రభుత్వం సంక్షేమ పాలనకు నిదర్శనం అని అన్నారు

## చెన్నూరు తూర్పువీధి యూత్ ఆధ్వర్యంలో ఆనందోత్సవాలతో భోగి మంటలు కార్యక్రమం



నెల్లూరు, చెన్నూరు, జనవరి 14 నెల్లూరు జిల్లా, గూడూరు మండలంలోని చెన్నూరు గ్రామంలో సంక్రాంతి కల వచ్చింది.సూర్యుడు ధనస్సు రాశి నుంచి మకర రాశికి ప్రవేశించినప్పుడు మకర సంక్రాంతి పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో మకర సంక్రాంతి పండుగకు ముందు రోజు భోగి పండుగను జరుపుకుంటారు.ఈ క్రమంలో మంగళవారం రోజు రాత్రి చెన్నూరు గ్రామంలోని తూర్పువీధి యూత్ , మరియు ప్రజలు ప్రతిజఇంట ముంగిట భోగి మంటలు వేసి ఆనంద ఉత్సాహాల మధ్య భోగి పండుగను జరుపుకున్నారు.ఈ నేపథ్యంలో బుధవారం తెల్లవారుజామునే ఇంట్లోనే కుటుంబ సభ్యులందరూ నిద్ర నుంచి మేల్కొని అభ్యంగన స్థానం ఆచరించారు.మహిళలు ఇంత ముంగిట ముగ్గు వేసి భక్తిశ్రద్ధలతో కలప పేర్చి భోగి మంటలు వేయడం జరిగింది.అయితే భోగి మంటలు వేయడంలో కూడా ఆరోగ్యకరమైన విషయాలు ఇమిడి ఉన్నట్టు పెద్దలు చెబుతున్నారు.సాధారణంగా జనవరి నెలలో చలి ఎక్కువగా ఉంటుంది.చలి నుంచి రక్షణ పొందేందుకే ఈ సమయంలో భోగి మంటలను వేస్తారు.భోగి మంటల వలన చలి తీవ్రత నుంచి తప్పించుకోవచ్చు. పిడకలను కూడా వాటిలో వేస్తారు.వీటిని కాల్చడం వలన గాలి శుద్ధి అవుతుంది. సూక్ష్మజీవులు తొలగిపోతాయి. శ్వాస సంబంధిత సమస్యలతో పాటు అనేక రకాల అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుందని ప్రతీతి.పైగా దీంతోపాటు భోగిపండ్లను పిల్లల తలపై పోశారు.చెరుకు ముక్కలు,బంతి పువ్వు రేకులు,రేగు పండ్లు, చిల్లరకాసులు కలిపి పిల్లలకు దిష్టి తీసి తలపై పోశారు.అలా చేయడం వలన పిల్లలు ఆయురారోగ్యాలతో ఉంటారని నమ్మకం.కాగా భోగి అనే పదం భుగ్ అనే సంస్కృత పదం నుంచి వచ్చినట్టు తెలుస్తోంది.భోగం అంటే సుఖం. శ్రీరంగనాథస్వామిలో గోదాదేవి లీనమై భోగాన్ని పొందిందని,అలా భోగి పండుగను జరుపుకునే పద్ధతి వచ్చిందని పెద్దలు అంటారు.ఇంకో కథనం ప్రకారం చూసినట్లయితే,విష్ణువు వామన అవతారంలో వచ్చి బలి చక్రవర్తిని పాతాళంలోకి తొక్కింది కూడా ఈ భోగి పండుగ నాడేనని చెబుతారు.అలాగే ఇంద్రుడి పొగరును అణచివేస్తూ గోవర్ధన పర్వతాన్ని ఎత్తిన రోజు కూడా భోగియేనని పెద్దలు అంటారు.అలాగే భోగి నాడే రైతుల కోసం ఈశ్వరుడు నందిని భూమిపైకి పంపించాడని చెప్తున్నారు. ఉత్సాహభరితంగా భోగి పండుగను చెన్నూరు తూర్పు వీధి ప్రజలు జరుపుకున్నారు.

## ముగ్గుల పోటీ విజేతలకు బహుమతుల ప్రధానం.



ములుగు :-ప్రతినిధి సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ములుగు జిల్లా మండలం లోని ఇంచర్ల గ్రామ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ ముశ్నిపెల్లి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రంగురంగుల.ముగ్గుల పోటీలు నిర్వహించగా. ఉత్సాహవంతులైన ఇంచర్ల గ్రామ మహిళలు సంక్రాంతి ముగ్గుల పోటీలోపాల్గొన్నారు. అనంతరం ఈ పోటీల్లో ప్రతిభను కనబరిచిన విజేతలను గుర్తించి బహుమతులను అందజేశారు. ప్రథమ విజేత ముంజ జాబిలి.కి 2000. రూపాయల విలువైన బహుమతిని మునినిపెల్లి కుమార్ గౌడ్. గ్రామ సర్పంచ్ ద్వితీయ విజేతగా తంగళ్ళపల్లి సుష్మ.కు ఉప సర్పంచ్ మామిడి అశోక్. వెయ్యి రూపాయల విలువ చేసే బహుమతిని అందజేయడం జరిగింది తృతీయ విజేత గొట్టేముక్కుల సంధ్య కు వేముల సమ్మిరెడ్డి 500 రూపాయల బహుమతిని అందజేశారు. కన్సిలేషన్ బహుమతులు.ముగ్గురిని సెలెక్ట్ చేసి వారికి అందజేయడం జరిగింది.ముగ్గుల పోటీలో ప్రథమ ద్వితీయ తృతీయ విజేతలుగా నిలిచిన వారికి అదనంగా ముగ్గురు విజయదలకు.ఒక్కొక్కరికి500 రూపాయల నగదు పురస్కారాన్ని స్థానిక బ్రాహ్మణి స్కూల్ యజమాన్యం తరపున. ప్రధానాచార్యులుకర్ర రాజేందర్ రెడ్డి బహుకరించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు. గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలి

ప్రభుత్వ పథకాలను ఇంటింటా ప్రచారం చేయాలని సూచన



మక్తల్ జనవరి 14 నియోజకవర్గ ప్రతినిధి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నియోజకవర్గ పరిధిలోని మూడు మున్సిపాలిటీలైన మక్తల్,ఆత్మకూర్,మరియు అమరచింతలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక శాఖ డైరీ క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కాంగ్రెస్ నాయకులు సూచించారు. మక్తల్ పట్టణంలోని మంత్రి కార్యాలయంలో నిర్వహించిన మక్తల్ మున్సిపాలిటీ సన్నాక సమావేశంలో.మొత్తం 16 వార్డులకు సంబంధించి ఓటర్ లిస్టును ఆయా వార్డు నాయకులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్ మాట్లాడుతూ. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వశీ ఆధ్వర్యంలో స్థానికుడైన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి నేతృత్వంలో మక్తల్ నియోజకవర్గ పరిధిలో కేవలం రెండేళ్లలోనే 1000 కోట్ల పైగా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్న సంగతిని ప్రతి ఒక్క ఓటరుకు చేరే విధంగా ప్రచారం చేయాలని స్థానిక నాయకులు, కార్యకర్తలకు సూచించారు. అదేవిధంగా గత పదేళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా బిఆర్ఎస్ పార్టీ ఇవ్వలేకపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో నియోజకవర్గంలోనే దాదాపు 4వేల వరకు ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చిన సంగతిని అందరికీ గుర్తుచేయాలని అన్నారు. దీంతోపాటు ఏకకాలంలో రైతు రుణమాఫీ, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, ఇతర అన్ని సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు వివరించి రాబోయే రోజుల్లో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా ఇప్పటినుంచి ఓటర్లను సంసిద్ధత చేయాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున, మున్సిపాలిటీలోనూ కాంగ్రెస్ పాలకవర్గం ఉంటేనే అభివృద్ధి జోడెద్ల మాదిరిగా సాఫీగా సాగుతుందని విషయాన్ని అందరికీ అర్థం అయ్యేలా వివరించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడవద్దని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మక్తల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, కట్ట సురేష్, ఆంజనేయులు, వాకిటి శ్యామ్, కల్లూరి గోవర్ధన్, గొల్లపల్లి నారాయణ, బోయ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి జిమ్నాస్టిక్ క్రీడలకు నీలి శివశంకర్ ఎంపిక



మక్తల్ జనవరి 14 నియోజకవర్గ ప్రతినిధిమక్తల్ పట్టణం ఆనంపల్లి గేరి కి చెందిన అతి పేద కుటుంబం కూలి పని చేసే నీలిగిరి వికలాంగురాలు నీలి అంజమ్మ కుమారుడు నీలి శివశంకర్ విశ్రాంత పిఈటి బి.గోపాలం దగ్గర 2019 , మే నెల వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో క్రీడా పాఠశాలకు సంబంధించిన 9 క్రీడ అంశాలలో మెరుగైన శిక్షణ పొంది, 2019లో కరీంనగర్ క్రీడా పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశం పొంది,. అక్కడ జిమ్నాస్టిక్స్ కోచ్ విక్రమ్ దగ్గర జిమ్నాస్టిక్స్ క్రీడలలో మెరుగైన శిక్షణ పొంది, 2021 నుండి రాష్ట్రస్థాయి జిమ్నా స్టిక్స్ క్రీడలలో పాల్గొంటూ, 2024లో కరీంనగర్లో జరిగిన రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ క్రీడలలో వెండి పథకం సాధించి, జాతీయస్థాయి జిమ్నాస్టిక్స్ క్రీడలకు ఎంపికై చెన్నైలో జరిగిన క్రీడలలో పాల్గొన్నాడు. ప్రస్తుతము శివశంకర్ కరీంనగర్ క్రీడా పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. శివశంకర్ గత నవంబర్ లో3 నుండి 5వరకు వరంగల్ హనుమకొండలో జరిగిన స్కూల్ గేమ్స్ అండర్ 19 ఓపెన్ టు ఆల్ బాలుర విభాగంలో జిమ్ నా స్టిక్స్ ( ఆక్రో బెటిక్స్) క్రీడలలో క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను ప్రదర్శించి బంగారు పథకం పొంది, జాతీయస్థాయి జమున స్టిక్స్ క్రీడలకు ఎంపికై, ఈ నెల 16 నుండి 19 వరకు వెస్ట్ బెంగాల్ కలకత్తాలో జరుగు జాతీయ స్థాయి జిమ్నాస్టిక్స్ క్రీడలలో పాల్గొనబోతున్న సందర్భంగా , ఈనెల 13న నీలి శివశంకరును విశ్రాంత పీఈటి బి.గోపాలం మక్తల్ లో ఘనంగా సన్మానించి అభినందించి, శివశంకర్ జాతీయస్థాయిలో రాణించి, అంతర్జాతీయ స్థాయి క్రీడలకు ఎదగాలని ఆశీర్వదించి, క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని బి.గోపాలం తెలిపారు. నీలి శివ శంకర్ మాట్లాడుతూ నా ఆశయం స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సంపాదించి, మా పేద కుటుంబాన్ని పోషించాలని నా ప్రథమ కర్తవ్యం అని అన్నారు.నీలిగిరి మాట్లాడుతూ విశ్రాంత పిఈటి బి. గోపాలం కృషి, సహకారం ఫలితంగా నా కూతురు నందిని, నా కొడుకు శివ శంకర్ క్రీడా పాఠశాలలో ప్రవేశం పొంది, జాతీయ స్థాయి క్రీడలలో అక్క తమ్ముడు రాణిస్తున్నందుకు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, బి.గోపాలం కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## భోగి సంబరాల్లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంపతులు



మక్తల్ జనవరి 14 నియోజకవర్గ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో సంక్రాంతి పండుగ సంబరాలలో భాగంగా జరిగే భోగి సంబరాల్లో మక్తల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పి నరసింహ గౌడ్ వారి సతీమణి మాజీ కౌన్సిలర్ పి ధనలక్ష్మి దంపతులు పాల్గొన్నారు బుధవారం పట్టణంలోని రాఘవేంద్ర కాలనీలో తన నివాసం లో గంగిడి ఎద్దుల ప్రదర్శన చేయించి వాటికి వస్త్ర దానం చేశారు పండగ అందరి ఇండ్లలో సంతోషాన్ని ఆనందాన్ని కలిగించాలని ఈ ప్రాంత ప్రజలు ఎల్లప్పుడూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు ప్రజలు అందరికీ వారు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు

## వాడ బలిజ సేవా సంఘం యూత్ అధ్యక్షుడుగా -బొల్లె ఆదినారాయణ





వాజేడు ప్రతినిధిమండలం ధర్మవరం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం యూత్ అధ్యక్షులుగా ఎన్నికైన బొల్లె ఆదినారాయణ ఘన సన్మానం ధర్మవరం గ్రామ గ్రామస్తులు పెద్దలు యువకులు అలాగే నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ గా సూర్యంకి అన్ని సహకారాల అందిస్తున్న అల్లి సూరిబాబు కి కోశాధికారిసురేష్ కి సన్మానించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం ఉపాధ్యక్షులు గగ్గూరి రమణయ్య,వాజేడు మండల అధ్యక్షులు నాగార్జున, దేవా శ్రీరాములు ఆదినారాయణ ఉపాధ్యక్షులు తోనూరి రఘుబాబు మహేష్ నరేష్ నవీన్ అశోక్ సాయి లక్ష్మణ్ శివకృష్ణ కార్తీక్ వాడ బలిజ యువకులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ గ్రామ పంచాయతీలకు కేంద్ర నిధులు.. వెల్లడించిన కిషన్



తెలంగాణలోని గ్రామ పంచాయతీలు, స్థానిక సంస్థల బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామీణ స్థాయిలో ప్రజాస్వామ్య వ్యవస్థలను మరింత బలపరిచే లక్ష్యంతో నిధులను విడుదల చేయనున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.గత పదేళ్లుగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు, స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం రూ.11 వేల కోట్లకు పైగా నిధులు విడుదల చేసింది. 2015-16 నుంచి 2019-20 మధ్యకాలంలో రూ.5,060 కోట్లను మంజూరు చేయగా, 2020-21 నుంచి 2025-26 కాలానికి నిధులను 80 శాతం పెంచి రూ.9,050 కోట్లకు కేటాయించారు. ఇందులో ఇప్పటికే రూ.6,051 కోట్లను విడుదల చేసినట్లు మంత్రి వెల్లడించారు.గ్రామీణ స్థాయిలో ప్రజాప్రతినిధ్య సంస్థలు బలంగా ఉంటే పాలనలో బాధ్యత, పారదర్శకత పెరుగుతాయని కేంద్ర ప్రభుత్వం గట్టిగా విశ్వసిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. అందుకే స్థానిక సంస్థలకు నిధులను సకాలంలో విడుదల చేస్తోందన్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తవడం, 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వినియోగ ధృవీకరణ పత్రాలు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సమర్పించడంతో, 2024-25 సంవత్సరానికి సంబంధించిన తొలి విడతగా రూ.260 కోట్లను త్వరలోనే కేంద్ర ప్రభుత్వం విడుదల చేయనున్నట్లు తెలిపారు. యూసీలు సమర్పించిన వెంటనే మిగిలిన సుమారు రూ.2,500 కోట్లను దశలవారీగా విడుదల చేస్తామని స్పష్టం చేశారు.కేంద్ర మార్గదర్శకాల ప్రకారం ప్రతి గ్రామ పంచాయతీకి ప్రత్యేక బ్యాంక్ ఖాతా ఉండాలని, ఆ ఖాతా పీఎఫ్ఎంఎస్ (రాఖీమీ) పోర్టల్లో యూనిక్ ఏజెన్సీ కోడ్తో నమోదు అయి ఉండాలని మంత్రి గుర్తు చేశారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీల బ్యాంక్ ఖాతాలను అటాచ్ చేసి, ఆ నిధులను ఇతర అవసరాలకు మళ్లించిందని ఆయన ఆరోపించారు. దీని వల్ల తమ పదవీకాలంలో చేసిన పనులకు డబ్బులు రాక పలువురు సర్పంచులు రాజీనామాలు చేయాల్సి వచ్చిందన్నారు. కొన్ని దురదృష్టకర ఘటనల్లో సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని పేర్కొంటూ, ఇది అత్యంత విచారకరమని తెలిపారు.ఈ నేపథ్యంలో గ్రామీణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధితో పాటు 'వికసిత్ భారత్ణ లక్ష్య సాధనకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలని ఆయన కోరారు.

## తెలంగాణలో మున్సిపల్ హీట్.. పట్టణాలపై పార్టీల స్పెషల్ ఫోకస్.




మొన్నటిదాకా రామీణ ఓటరు పల్స్ పట్టుకోవడంతో తెగ పోటీపడి, పంచాయతీ ఎన్నికల్ని రంజుగా మార్చేశాయి పార్టీలు. ఇక ఇప్పుడు అర్బన్ ఓటరు వంతు. బస్తీ ఓటరును ఫిదా చేయడమెలా?మరో నెలరోజుల్లో వచ్చే మున్సిపల్ వార్లో నెగ్గడం ఎలా?అనే ఆలోచనతో పార్టీలు దూకుడు పెంచాయి. ఈ మేరకు నేతల నుంచి డైనమైట్లు లాంటి డైలాగులు పేలుతున్నాయి.ఫిబ్రవరిలోనే మున్సిపల్ జరిగే అవకాశం ఉంది. స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఏ క్షణంలోనైనా షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది. రాజకీయ పార్టీలు కూడా బస్తీ మే సవాల్ అంటున్నాయి. ఈ నెల 16 నుంచి మున్సిపాలిటీల్లో సీఎం రేవంత్ ప్రచారానికి సిద్ధమయ్యారు. అపోజిషన్ పార్టీ బీఆర్ఎస్ అంతకుముందే మేలుకుంది. జిల్లా స్థాయి సమావేశాలతో లీడర్లను కేటీఆర్ అప్రమత్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేలు, సీనియర్ లీడర్లు, పార్టీ జిల్లా ప్రెసిడెంట్లతో వరుసగా భేటీ ఔతూ వాళ్లలో భరోసా నింపుతున్నారు. 4వేలకు పైగా గ్రామపంచాయతీల్లో గెలిచాం, రెండేళ్లలో ప్రభుత్వంపై వ్యతిరేకత ఏ స్థాయిలో పెరిగిందో దీన్ని బట్టే అర్థమౌతోందంటూ క్యాడర్కి గులాబీ పార్టీ అధిష్ఠానం బూస్ట్ ఇస్తోంది. సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని చేరికల సమయంలో మాజీ మంత్రి హరీశ్ రావు సుతిమెత్తగా తనదైన ట్రీట్మెంట్ మొదలుపెట్టారు.రూలింగ్ పార్టీ కూడా జూబ్లీహిల్స్ ఇచ్చిన జోష్తో రంగంలోకి దిగింది. క్వార్టర్ ఫైనల్స్ కొట్టాం, రేపటిరోజున సెమీఫైనల్స్ కూడా కొట్టబోతున్నాం.. ఫైనల్స్లో కూడా మాదే విక్టరీ అంటోంది . పంచాయతీ ఎన్నికల్లో కంటే మున్సిపల్ పోరులో ఎక్కువ సత్తా చూపుతామన్న ధీమాతో రేవంత్ సర్కార్ ఉంది. పంచాయతీ ఎన్నికల్లో అంతో ఇంతో ఉనికిని చాటుకున్న కమలం పార్టీ.. పట్టణ ఓటుపై ఫోకస్ పెంచింది. మున్సిపాలిటీల్లోని 2వేల 996 వార్డుల్లో మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయింది. మొత్తం 117 మున్సిపాలిటీలు.. 6 కార్పొరేషన్లు, 52 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు. అటు మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లపై కూడా తెలంగాణ సర్కార్ కసరత్తు షురూ చేసింది. వార్డులు, చైర్పర్సన్ స్థానాలకు మున్సిపల్ శాఖ నేడో రేపో రిజర్వేషన్లు ఖరారు చేసి, ఈసీకి పంపనుంది.

# అగ్నిగుండంలా ఇరాన్.. 10 రోజుల్లోనే 2,571 మంది మృతి



ఇరాన్ ఇప్పుడు ఒక యుద్ధ క్షేత్రాన్ని తలపిస్తోంది. గత కొన్ని రోజులుగా సాగుతున్న ప్రజా నిరసనలను అణచివేసేందుకు ప్రభుత్వం చేపట్టిన హింసాత్మక చర్యల్లో ఇప్పటి వరకు 2,571 మంది ప్రాణాలు కోల్పోయారు.వీరిలో 2,403 మంది నిరసనకారులు కాగా.. 147 మంది భద్రతా సిబ్బంది ఉన్నారు. అత్యంత విషాదకరమైన విషయం ఏమిటంటే.. ఈ అల్లర్లతో ఏమాత్రం సంబంధం లేని 12 మంది చిన్నారులు, 9 మంది సాధారణ పౌరులు కూడా తూటాలకు బలయ్యారు. సుమారు 18,000 మందిని భద్రతా బలగాలు అక్రమంగా అరెస్టు చేసినట్లు మానవ హక్కుల సంస్థలు వెల్లడించాయి.

## స్తంభించిన జనజీవనం, నిఘా నీడలో టెహ్రాన్

ప్రస్తుతం ఇరాన్‌లో ఇంటర్నెట్, ఎస్ఎంఎస్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. కేవలం ప్రభుత్వ వెబ్‌సైట్లు మాత్రమే పని చేస్తుండటంతో బ్యాంకింగ్ లావాదేవీలు స్తంభించాయి. టెహ్రాన్ వీధుల్లో హెల్మెట్లు, బాష్పవాయు గోళాలు, ఆయుధాలు ధరించిన భద్రతా బలగాలు నిరంతరం గస్తీ కాస్తున్నాయి. ప్రజలు బయటి ప్రపంచంతో కమ్యూనికేట్ చేయకుండా ఉండేందుకు 'స్టార్‌లింక్ల డిష్‌ల కోసం సైన్యం ఇళ్లను జల్లెడ పడుతోంది. ప్రభుత్వ ఒత్తిడితో కొన్ని దుకాణాలు తెరిచినా, కస్టమర్లు లేక బజార్లన్నీ వెలవెలబోతున్నాయి. పలుచోట్ల బ్యాంకులు, ఏటీఎంలు కూడా అగ్నికి ఆహుతయ్యాయి.ఇరాన్‌లో జరుగుతున్న ఈ మారణహోమంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. "హత్యలు ఆపేవరకు ఇరాన్ అధికారులతో నేను జరిపే అన్ని సమావేశాలను రద్దు చేస్తున్నాను" అని ఆయన ప్రకటించారు. అంతటితో ఆగకుండా నిరసనకారులను ఉద్దేశించి.. "ఇరాన్ పోరాట యోధులారా.. వెనకడుగు వేయకండి, సంస్థలను మీ ఆధీనంలోకి తీసుకోండి. మీకు అందాల్సిన సాయం దారిలోనే ఉంది" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది అమెరికా సైనిక చర్యకు సంకేతమా అన్న చర్చ మొదలవ్వడంతో ఇరాన్ పౌరుల్లో ఆందోళన నెలకొంది.శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై కాల్పులు ఆపాలని యూఎన్ మానవ హక్కుల చీఫ్ వోకల్ టర్క్ సూచించారు. అలాగే నోబెల్ విజేత మలాలా నిరసనకారులకు తన సంఘీభావాన్ని ప్రకటించారు. ఇరాన్ దౌత్యవేత్తలపై నిషేధం విధిస్తామని ఈయూ హెచ్చరించగా.. ఇరాన్ విదేశాంగ మంత్రి అరాగ్చీ ప్రతి చర్య తప్పదని బదులిచ్చారు. మరోవైపు దేశంలో ప్రభుత్వ అనుకూల ప్రదర్శనలు భారీగా జరగడంపై సుప్రీం లీడర్ ఖమేనీ హర్షం వ్యక్తం చేస్తూ.. ఇది అమెరికాకు గట్టి హెచ్చరిక అని పేర్కొన్నారు. తాము అమెరికా ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్‌కు ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తున్నామని, అయితే వారి హెచ్చరికలు తమకు ఆమోదయోగ్యం కాదని ఇరాన్ స్పష్టం చేసింది. అగ్రరాజ్యం జోక్యం చేసుకుంటుందన్న భయాల మధ్య ఇరాన్ పరిస్థితి అత్యంత దారుణంగా మారింది.

# మల్కాజ్ గిరి సఫిల్ గూడ కట్టమైసమ్మ దేవాలయంలో ముస్లిం వ్యక్తి చేసిన అపవిత్ర ఘటనపై మండిపడ్డ కీసర పి హెచ్ పి

మేడ్చల్ మల్కాజ్గిరి జనవరి 14 భారత్ రిపోర్టర్. మల్కాజ్ గిరి సఫిల్ గూడ లోని కట్టమైసమ్మ




దేవాలయంలో గత శనివారం రాత్రి సమయంలో ముస్లిం వ్యక్తి చేసిన అపవిత్ర ఘటనపై కీసర వి హెచ్ పి సభ్యులు మండిపడ్డారు. హిందువుల సహనాన్ని పరీక్షిస్తున్నారని.. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కఠినమైన చర్యలు తీసుకోవాలని వి హెచ్ పి జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి కమల్ పంత్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై దాడులు జరిపే వ్యక్తులు దాదాపుగా అందరూ మతిస్థిమితం లేదని ప్రకటించడం పలు అనుమానాలకు దారితీస్తుందని.. ఇలాంటి మతిస్థిమితం లేని వ్యక్తులకి కేవలం హిందూ దేవాలయాలు మాత్రమే కనిపిస్తాయా అని జిల్లా కార్యదర్శి రజినీకాంత్ ప్రశ్నించారు. ఇప్పటికైనా హిందువులంతా ఆలోచించి సంఘటితం అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బజరంగ్ దళ్ సంయోజక్ కార్తీక్, సహ సంయోజక్ రేవంత్, వి హెచ్ పి కీసర అధ్యక్షుడు బెల్దే రేవంత్ గుప్తా, కార్యదర్శి విశ్వనాథ్ రెడ్డి, బజరంగ్ దళ్ సంయోజక్ యశ్వంత్, సాత్విక్, అభిషేక్,వేణు,రమేష్, స్థానిక బీజేపీ నాయకులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు, రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు..

శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి.



పోలవరం, జనవరి 14 (భారత్ రిపోర్టర్)క్రీడాకారులకు, రాష్ట్ర ప్రజలకు, నాయకులకు, అధికారులకు ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారంసంక్రాంతి సంబరాలు, పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న కొవ్వాసు జగదీశ్వరి ప్రజలతో మమేకమై సరదాగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలనిబెట్టింగులు జోలికి పోకుండా పందాలను ఆస్వాదించాలని సూచించారు. సంక్రాంతి పండుగకు గత దశాబ్దాల కాలం నుండి కోడిపందాలు ఆనవాయితీగా వస్తున్నాయని వాటిని జూదంగా కాకుండా ఒక వినోదంగా మాత్రమే చూడాలని ఆమె కోరారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగ రోజులు ప్రజలు కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని సూచించారు.

# ఇది ప్రజాస్వామ్యమా ఎమర్జెన్సీ పాలనా ?

ఎన్ టీవీ. జర్నలిస్టుల. అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా ఖండించిన బడే నాగజ్యోతి !!

ములుగు :-ప్రతినిధి (భారత్ రిపోర్టర్)కాంగ్రెస్ ప్రభుత్వం తమయొక్క రాజకీయ క్రీడలో భాగంగా



మంత్రులను బదునామ్ చేయడానికి టీవీ చానెళ్లకు లీకులు ఇచ్చి ఉపయోగించుకోవడం మరల వారిమీదనే సిట్ వేసి అర్ధరాత్రి అక్రమంగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా తలుపులు బద్దలు కొట్టి ఇంట్లోకి వెళ్లి అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము జరుగుతున్న పరిణామాలన్నీ డ్రామాలన్ని యావత్ తెలంగాణ ప్రజలు చూస్తున్నారని. ఎమర్జెన్సీని తలపించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలు ఉన్నాయనిఫోర్త్ స్టేట్ లో ఒక్కరైనా జర్నలిస్టులను అరెస్టు చేయడం పూర్తిగా అప్రజాస్వామ్యమని ఈ చర్యను బిఆర్ఎస్ పార్టీ తరఫున పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు. వెంటనే బేషరతుగా విడుదలచేయాలి డిమాండ్ చేసిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జిబడే నాగజ్యోతి.

## అందరికీ సకల శుభాలు కలగాలి

# ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రావణి శ్రీ



(భారత్ రిపోర్టర్) జనవరి 14శింగనమల నియోజకవర్గము : సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, సంక్రాంతి సకల శుభాలు అందించాలని కోరుతూ, ప్రజలకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఒక ప్రకటన లో శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, విస్తారంగా వర్షాలు కురిసి అన్నదాతలు పాడి పంటలు,భోగ భాగ్యాలు,సిరి సంపదలతో తుల తూగాలని, అందరి కుటుంబాలలో ఆనందం వెల్లి విరియాలని రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే శ్రావణిశ్రీ ఆకాంక్షించారు.

## ఆదివాసి నాయకపోడు

# ఆధ్వర్యంలో గట్టమ్మ తల్లికి శుద్ధి( గుడి మేలుగు )పండగ.

ఆదివాసి నాయకపోడ్ గట్టమ్మ ప్రధాన పూజారి కొత్త సురేందర్



ములుగు :-ప్రతినిధి (భారత్ రిపోర్టర్) ఆదివాసీ నాయకపోడు ములుగు గట్టమ్మ తల్లి పూజారుల సంఘం అధ్యక్షులు కొత్త సదయ్య ఆధ్వర్యంలో గట్టమ్మ తల్లి దేవాలయం వద్ద శుద్ధి పండగ (గుడి మెలిగే)



ను ఆదివాసి నాయకపోడు గట్టమ్మ పూజారులు వారి కుటుంబం కుటుంబంతో సహా ఉదయాన్నే లేచి ఇంటిల్లిపాది శుభ్రం చేసుకుని ఘటన దేవాలయం వద్దకు చేరి మొదటి మొక్కల తల్లి పూర్వపు ఘట్టం వద్ద ఆదివాసి నాయక పోడు ఆచార సంస్కృతి సంప్రదాయమూల ప్రకారం పూజలు నిర్వహించి అడవిలో నుండి పాలపురుగును తీసుకువచ్చి పందిరి వేసి రంగులు వేసి పసుపు కుంకుమతో బొట్లు బోనాలతో పూర్వపు గట్టమ్మ తల్లిని ఐదుకుండల నీళ్లతో అమ్మవారికి అలంకరణ చేసి శివశక్తులతో కట్టమ్మ తల్లికి కావలసిన నైవేద్యాలు ఏర్పాటు చేసి నేటి నుండి శుద్ధి పండగను నిర్వహించడం జరుగుతుంది పూర్వపు ఘట్టమ్మ ను అలంకరించిన అనంతరం ప్రస్తుతం ఉన్న గట్టమ్మ తల్లికి సమ్మక్క- సారలమ్మ గద్దెల చుట్టు గుడి ఆవరణము శుభ్రం చేసి అనంతరం అమ్మవారి అలంకరణ చేసి పూజారులు వారి కుటుంబ సభ్యులు మొక్కులు అప్పజెప్పడం జరుగుతుంది నేటి నుండి జాతర ప్రారంభమై మేడారం సమ్మక్క సారలమ్మ జాతరతో ముగుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గట్టమ్మ ప్రధాన పూజారులు కొత్త లక్ష్మయ్య అరిగెల సమ్మయ్య ఆకుల మొగిలి మోట్లపల్లి సరోజన ఈర్పిరెడ్డి సారక్క చిర్రా స్వరూప ఆకుల రఘు కొత్త రవి కొత్త నీలయ్య కొత్త సమ్మయ్య అరిగెల సంజీవ అచ్చ రాజు అచ్చ లక్ష్మణ్ మండపు అర్జయ్య మండప సురేష్ కొత్త రాజ్ కుమార్ కొత్త రమేష్ చిర్రా చిరంజీవి అరిగెల సారయ్య చిర్రా రాజ్ కుమార్ మోట్లపల్లి స్రవంతి తదితరులు ఆదివాసీ నాయకుడు ప్రధాన పూజారులు పాల్గొనడం జరిగింది

# 18న మేడారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల రాక.

భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి. రాష్ట్ర మంత్రి సీతక్క.



ములుగు :-ప్రతినిధి (భారత్ రిపోర్టర్ )ఈ నెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు రాష్ట్ర మంత్రులు మేడారానికి రానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు.ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై బుధవారం మేడారం హరిత హోటల్‌లో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మేడారం చేరుకున్న అనంతరం అక్కడే బస చేయనున్నారని 19వ తేదీన శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెలు ప్రాంగణ పునరుద్ధరణ పనుల ప్రారంభోత్సవం చేయనున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు.18వ తేదీన రాష్ట్ర స్థాయి యంత్రాంగం మొత్తం మేడారంలోనే ఉండనున్నందునఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అధికారులను కోరారు. 18వ తేదీ ఆదివారం కావడం, పాఠశాలలకు సంక్రాంతి సెలవులు



ముగియడంతో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని, ఆ దృష్టితో ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.మేడారం అభివృద్ధి పనుల్లో సహకరిస్తున్న జిల్లా అధికారులు, వారి బృందాలకు, జిల్లా ప్రజలకు ఈ సందర్భంగా భోగి సంక్రాంతి శుభాకాంక్షలు మంత్రి తెలిపారు.ముందుగా జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ ముఖ్యమంత్రి రాక సందర్భంగా ప్రోటోకాల్, బందోబస్తు, వసతి, సాంస్కృతిక కార్యక్రమాలు, జాతర ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. హెలిప్యాడ్ నిర్వహణ పనులను ఆర్ అండ్ బీ శాఖకు అప్పగించారు. మేడారం జాతరతో పాటు గద్దెల ప్రాంగణ పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీపీఓను ఆదేశించారు.ముఖ్యమంత్రి, వీఐపీ ప్రోటోకాల్ బాధ్యతలను ఆర్డీఓ వెంకటేష్కు అప్పగించారు. అలాగే ఆదివాసీ సంస్కృతి ప్రతిబింబించేలా ధింసా కోయ, గుస్సాడి కొమ్ము కోయ తదితర సాంస్కృతిక కళా ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.ముఖ్యమంత్రి భద్రత రూట్ మ్యాప్, పార్కింగ్ గార్డ్ ఆఫ్ ఆనర్ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్ పర్యవేక్షించనున్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మహేందర్ జీ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని ఆబ్కారి శాఖ పరిధిలో కల్తీ కల్లు విక్రయం ప్రజారోగ్యానికి ముప్పు



ఆదోని 14 జనవరి భారత్ న్యూస్ ఆదోని ఆబ్కారి శాఖ పరిధిలో ఇటీవల కాలంగా కల్తీ కల్లు విక్రయం విస్తృతంగా జరుగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతులు లేకుండా, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా విక్రయిస్తున్న ఈ కల్తీ కల్లు వల్ల సామాన్య ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు.ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ధరకు లభిస్తున్న కల్తీ కల్లు అనేక మందిని ఆకర్షిస్తోంది. అయితే ఇందులో హానికర రసాయనాలు కలపడం వల్ల తాగినవారికి తల తిరగడం, వాంతులు, చూపు మందగించడం వంటి లక్షణాలు కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. కొన్నిచోట్ల పరిస్థితి మరింత తీవ్రమై ఆసుపత్రి పాలయ్యే సంఘటనలు కూడా చోటు చేసుకున్నట్లు సమాచారం.ఆబ్కారి శాఖ అధికారులు అప్పుడప్పుడూ దాడులు నిర్వహిస్తున్నప్పటికీ, కల్తీ కల్లు వ్యాపారం మాత్రం ఆగడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొందరు అక్రమ వ్యాపారులు రాత్రివేళ, తెల్లవారుజామున గుట్టుచప్పుడు కాకుండా కల్లు విక్రయిస్తూ అధికారుల కంటపడకుండా తప్పించుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి.ఈ పరిస్థితిపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కల్తీ కల్లు విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమంగా కల్లు తయారు చేసి విక్రయించే వారిపై కఠిన శిక్షలు విధించాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే పేద ప్రజలు నివాసముండే ప్రాంతంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, కల్తీ కల్లు వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలను చైతన్యవంతులను చేయాలని పలువురు సూచిస్తున్నారు.ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉన్న నేపథ్యంలో, ఆదోని అబ్కారి శాఖ మరింత అప్రమత్తంగా వ్యవహరించి కల్తీ కల్లు విక్రయాలను పూర్తిగా అరికట్టాలని ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు కోరుతున్నారు.

# మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసిన...

టిడిపి మండల అధ్యక్షులు మంగిన వెంకటరమణ (కొండ)..



పోలవరం, జనవరి 14 (భారత్ రిపోర్టర్)సంక్రాంతి పండగకు తమ స్వగ్రామైన పోలవరం మండలం పోలవరం గ్రామానికి విచ్చేసిన మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్, ప్రముఖ వ్యాపారవేత్త పెంటపాటి లక్ష్మణస్వామి నిఆయన నివాసంలో పోలవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంగిన వెంకటరమణ (కొండ) బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పండ్లు అందించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో పోలవరం మండలానికి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గా పెంటపాటి లక్ష్మణ్ స్వామి చేసిన సేవలను మంగిన కొండ కొనియాడారు. పోలవరం పంచాయతీని అభివృద్ధి పథంలోకి తీసుకెళుతున్న మంగిన కొండాను అభినందిస్తూ పంచాయతీని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని లక్ష్మణ స్వామి కోరారు.

# స్వగ్రామంలో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న...

ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు..



పోలవరం, జనవరి 14 (భారత్ రిపోర్టర్) పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు స్వగ్రామమైన పోలవరం మండలం ప్రగడపల్లి పంచాయతీ మామిడిగుంది స్వగ్రామంలో బుధవారం సంక్రాంతి సంబరాలు ఆనందంగా ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు పాల్గొని భోగిమంట వెలిగించి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. గ్రామస్తులకు, ప్రజలకు, నాయకులకు, అధికారులకు అందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండగకు స్వగ్రామానికి విచ్చేసిన బొరగం శ్రీనివాస్ కు గ్రామస్తులు, మహిళలు పూలతో ఘనస్వాగతం పలికారు. గిరిజన సాంప్రదాయ నృత్యాలతో, డాన్సులతో, ఆటపాటలతో గ్రామస్తులతో ఆనందంగా గడిపారు. సంక్రాత్రి పండగ సొంత గ్రామానికి చెందిన ప్రజలతో బంధుమిత్రులతో కుటుంబ సభ్యులతో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ,తన చిన్ననాటి రోజులు గుర్తుకొచ్చాయని బొరగం శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, గ్రామ పెద్దలు, పిల్లలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, డ్రగ్స్ ను అంతం చేయాలి ....పెంచలయ్య....



కావలి జనవరి 14(భారత్ రిపోర్టర్)కావలి పట్టణంలో సిపిఎం రాష్ట్రకమిటీ పిలుపుమేరకు గంజాయి, డ్రగ్స్ ను అంతం చేయాలని బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కావలి పట్టణం వెంగళరావు నగర్, బుడం గుంట శాఖల ఆధ్వర్యంలో గంజాయి, డ్రగ్స్ కు సంబంధించిన పత్రాలను భోగి మంటలలో వేసి తగులబెట్టారు . ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ గంజాయి ,డ్రగ్స్ ఇతర మాదక ద్రవ్యాల వలన యువత పెడదారి, చెడు అలవాటులకు గురి అవుతున్నారని గంజాయి మత్తులో ఆకతాయులు ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నారని దీనివలన ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం గంజాయి , డ్రగ్స్ లాంటిమాదక ద్రవ్యాలను అంతం చేయాలని యువత చెడు అలవాట్లకు లోను కాకుండా ఉండాలని డ్రగ్స్, గంజాయి నీ అంతం చేసే వరకు యువత, విద్యార్థులు, ప్రజలు కలసి ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు బి. కృష్ణయ్య నాయకులు సిహెచ్ లక్ష్మయ్య డివైఎఫ్ఐ నాయకులు కే చెన్నయ్య మహిళా నాయకులు సిహెచ్ సుశీల కార్యకర్తలు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్, జి రాం జీ చట్టం, విద్యుత్ సవరణ బిల్లు లను రద్దు చేయాలి.

సిఐటియు, రైతు సంఘం డిమాండ్.




ములుగు:- ప్రతినిధి (భారత్ రిపోర్టర్) ఇటీవల కేంద్ర బిజెపి ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్, జి రాం జీ చట్టం, విద్యుత్ సవరణ బిల్లు జాతీయ విత్తన బిల్లులను వెంటనే రద్దు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో సిఐటియు రైతు సంఘం ముఖ్య కార్యకర్తల కుర్ర రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి వెంకటరెడ్డి, రాజేందర్ హాజరై మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాడమే కాక రాష్ట్రాల హక్కులను హరిస్తూ రాష్ట్రాలతో ఎలాంటి సంప్రదింపులు జరుపుకుండానే కొత్త చట్టాలను బడా కార్పొరేట్లకు అనుకూలంగా తీసుకువచ్చిందని అన్నారు.29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కనీస వేతనాలు అమలు గాకుండా కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా కార్పొరేట్ల ఇష్టానికి వదిలేసే విధంగా నాలుగు లేబర్ కోడ్లు ఉన్నాయని అన్నారు.2005లో వామపక్షాల పోరాటాల ఫలితంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రూపొందింది అన్నారు. ఈ చట్టాన్ని ఏకపక్షంగా రద్దుచేసి కొత్తగా వికసిత్ భారత్ జి రామ్ జి పేరుతో అమలు చేయడానికి చట్టం చేశారని అన్నారు ఈ చట్టం వలన కేంద్ర బడ్జెట్లో గతంలో 10% రాష్ట్ర వాటా ఉంటే ఇప్పుడు 40% భరించాలని నిర్ణయించారని దీనివలన రాష్ట్రాలు ఇబ్బంది పడే పరిస్థితి ఉందని అన్నారు. అదేవిధంగా కార్పొరేట్ బహుళ జాతి విత్తన కంపెనీలకు అనుకూలంగా కొత్తగా జాతీయ విత్తన బిల్లును తీసుకువచ్చారని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు ఇప్పటికే ఐటిసి, డు పాంట్, సింజంట, బేయర్ లాంటి బహుళ జాతి సంస్థలు 80% విత్తన రంగాన్ని తమ అధీనంలో పెట్టుకున్నాయని ఈ నూతన విత్తన బిల్లుతో మరిన్ని లాభాలు సంపాదించి రైతులను కార్పొరేటు శక్తుల దోపిడీకి హద్దే లేకుండా పోతుందని అన్నారు. ఇటీవల కేంద్ర బిజెపి ప్రభుత్వం విద్యుత్ సవరణ చట్టం 2025ను ఆమోదించారని ఈ చట్టం ప్రకారం ఇకనుండి విద్యుత్ ఉత్పత్తి సరఫరా పంపిణీ బాధ్యతలు కేంద్ర ప్రభుత్వం చూస్తుందని రాష్ట్రాలకు ఎలాంటి హక్కులు ఉండవని అన్నారు. ఈ చట్టం వలన స్మార్ట్ మీటర్లు పెట్టి టారిఫ్ ముందుగానే వసూలు చేస్తారని, ఉచిత విద్యుత్తు రద్దు చేస్తారని అన్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్లో స్మార్ట్ మీటర్లు పెట్టే కార్యక్రమం జరుగుతుందని అన్నారు.కేంద్ర బిజెపి ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా జరిగే ఆందోళన పోరాటాలలో కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు భాగస్వాములు కావాలని కార్మికకర్షగా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని వారు పిలుపునిచ్చారు. జనవరి 19న జరిగే కార్మిక , కర్షక ఐక్యత దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగే నిరసన ప్రదర్శనలో అధిక సంఖ్యలో కార్మికులు, రైతులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఓఈ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు రత్నం ప్రవీణ్ గుండెబోయిన రవి గౌడ్ కలువల రవీందర్ కొడపాక చంటి తదితరులు పాల్గొన్నారు.

# భారీ స్థాయిలో కోడిపందాలు, కోత ముక్క



పెడన భారత్ రిపోర్టర్ జనవరి 14 :. పెడన నియోజకవర్గంలో కోడి పందాలు,జూదం భారీ స్థాయిలో నిర్వహిస్తున్నారు. బుధవారం భోగి పండుగ ను పురస్కరించుకుని ఉదయం నుండే కోడిపందాలు,జూదం ప్రారంభించారు. కోడిపందాల బర్రెలు వివిధ అలంకరణలు, షామియానా ల తో ట్యూబ్లైట్ల కాంతులతో పెండ్లి పందిరి మాదిరి ముస్తాబు చేసి, గ్యాలరీ ఏర్పాటు చేసి కోడి పందాలు, జూదం నిర్వహిస్తున్నారు. మంచినీళ్లు దొరకని గ్రామం ఉందేమో గాని, మందు పేకాటలేని గ్రామం పెడన నియోజకవర్గంలోనే లేదు. విచ్చలవిడిగా బెల్ట్ షాపుల ద్వారా గ్రామాల్లో మందు లభ్యమవుతుంది. మెయిన్ రోడ్ అనిగాని,హైవే అని గాని తేడా లేకుండా కోడిపందాలు, కోతముక్క లక్షల్లో నిర్వహిస్తున్నారు. ఇంత జరుగుతున్న కన్నెత్తి కూడా చూడని పోలీసులు. మూడు రోజుల కోడిపందాలకు పేకాట్లకు ఆయా గ్రామాలను బట్టి రేట్లు నిర్ణయించి పరిమిషన్లు ఇస్తున్నారు. పెడన నియోజకవర్గంలోనే పెడన,గూడూరు,బంటుమిల్లి ,కృత్తివెన్ను మండలాలతో పాటు మున్సిపాలిటీ పరిధిలో 10 నుంచి 15 కోట్ల రూపాయలు కోడి



పందాలు,కోతముక్కజరిగినట్లుఅంచనావేస్తున్నారు. పేకాట, కోడిపందాలు వద్ద బౌన్సర్లను దించారు. మైక్ అనౌన్స్మెంట్ తో పాటు స్క్రీన్లు కూడా ఏర్పాటు చేశారు. యాక్టివాలు, బుల్లెట్లు పందెగాలను గ్రూపులుగా పెట్టి నాలుగు పందాలు గెలిచిన గ్రూపు వాళ్లకే వీటిని ప్రైజులుగా అందజేస్తున్నారు.మూడు రోజుల సంక్రాంతి పండుగకు కోట్లాది రూపాయల చేతులు మారనున్నాయి.

# నియోజకవర్గ ప్రజలందరికి సంక్రాతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అమిలినేని

**కళ్యాణదుర్గం జనవరి 14**



లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేని ఆహ్వానించిన కుందుర్పి గ్రామస్థులు అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో సంబరంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని పాడి పంటలతో ప్రతి ఇల్లు కళకళ లాడుతూ ప్రతి కుటుంబం సంతోషంగ ఉండాలని సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తెలిపారు. అనంతరం కుందుర్పి మండల కేంద్రంలో జరగబోయే లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ని ఆహ్వానించిన కుందుర్పి టీడీపీ నాయకులు, గ్రామస్థులు..

# కళ్యాణదుర్గం లో గరికపాటి నరసింహారావు ఆధ్యాత్మిక ప్రవచనం

**కళ్యాణదుర్గర్ జనవరి 14**



ఏర్పాట్లను పరిశీలించిన టీడీపీ యువ నాయకుడు అవినాష్ మరియు చిత్రదుర్గం గోపి.వేదిక:కరణం చిక్కప్ప ప్రభుత్వ పాఠశాల మైదానం.కళ్యాణదుర్గం:స్థానిక శ్రీపట్టాభిరామస్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని,ఫిబ్రవరి 7వ తేదీన నిర్వహించనున్న బ్రహ్మశ్రీ గరికపాటి నరసింహారావు ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ ప్రవచన కార్యక్రమం కోసం కళ్యాణదుర్గం పట్టణంలోని కరణం చిక్కప్ప పాఠశాల మైదానాన్ని వేదికగా ఖరారు చేశారు.క్షేత్రస్థాయిలో ఏర్పాట్ల పరిశీలనబుధవారం నాడు టీడీపీ యువ నాయకుడు అవినాష్ మరియు చిత్రదుర్గం గోపి తమ అనుచరులతో కలిసి పాఠశాల మైదానాన్ని సందర్శించారు. ప్రవచన కార్యక్రమం నిర్వహించే స్థలాన్ని, భక్తుల రాకపోకలకు వీలుగా ఉండే మార్గాలను వారు క్షుణ్ణంగా పరిశీలించారు.

**కార్యక్రమ వివరాలు:**

తేదీ: ఫిబ్రవరి 7, 2026.సమయం: సాయంత్రం 6:00 గంటల నుండి ప్రారంభం.వేదిక:కరణం చిక్కప్ప పాఠశాల మైదాన , కళ్యాణదుర్గం పట్టణంలో.భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.గరికపాటి ప్రవచనం వినడానికి అనంతపురం నగరం నుండే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా:ప్రశాంతంగా కూర్చునేలా గ్యాలరీల ఏర్పాటు.తాగునీటి సౌకర్యం.వాహనాల పార్కింగ్ మరియు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నిర్వాహకులకు సూచించారు.అన్ని ముందస్తు ఏర్పాట్లను త్వరగా పూర్తి చేసి, ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు.భక్తుదాదులందరూ హాజరై విజవంతం చేయాలని కోరుతున్నాం.. ఇట్లు దేవినేని అవినాష్ శ్రీ శ్రీ శ్రీ పట్టాభి రామస్వామి దేవాలయం చైర్మన్,టీడీపీ యువ నాయకులు కళ్యాణదుర్గం నియోజకవర్గం

# వైభవంగా శ్రీ శ్రీ శ్రీ భంభం బాబా దీక్షా విరమణ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నశ్రీ భం భం బాబా భక్తులు

**కళ్యాణదుర్గర్ జనవరి 14**




కళ్యాణదుర్గం.స్థానిక భం భం బాబా సేవా సమితి ఆధ్వర్యంలో గత 21 రోజులుగా అత్యంత నిష్ఠతో కొనసాగిన శ్రీ శ్రీ శ్రీ భంభం బాబా మాలధారణ దీక్ష నేటితో దిగ్విజయంగా ముగిసింది.మాలధారణ చేసిన స్వాములు నియమ నిబద్ధతతో దీక్షను విరమించారు. కఠిన దీక్ష – ఆధ్యాత్మిక నిష్ఠఈ దీక్షలో భాగంగా భం భం బాబా మాలధారణ స్వాములు గత 21 రోజులుగా కఠిన నియమాలను పాటించారు. ప్రతిరోజూ కేవలం ఒక పూట మాత్రమే భోజనం మరియు తాగునీరు సేవించి, ఆధ్యాత్మిక చింతనలో గడిపారు.జీడిపల్లి కృష్ణ జలాల వద్ద విరమణదీక్షా విరమణలో భాగంగా స్వాములు జీడిపల్లి కృష్ణ జలాల వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాము దీక్షా కాలంలో ఉపయోగించిన మట్టి ప్లేట్ మరియు మట్టి చెంబులను జలాల్లో నిమజ్జనం చేసి, శాస్త్రోక్తంగా మాల విరమణ చేశారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం శ్రీ భం భం బాబా సేవా సమితి ప్రతినిధుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న వారు:నరసింహమూర్తి (గౌరవ అధ్యక్షులు, భం భం బాబా సేవా సమితి)తిమ్మప్ప (అధ్యక్షులు)మురళి (కోశాధికారి)వెంకటేశులు (కార్యదర్శి)సభ్యులు: వెంకట్ రాజు, పూజారి నాగరాజు, పూజారి శివప్ప, జందు రఘు, జందు సిద్దప్పబంగి కుళ్లాయప్ప (సెంట్రల్ ట్రస్ట్ మెంబర్)సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తిభావంతో దిగ్విజయంగా ముగిసింది.

# శ్రీ.శ్రీ.శ్రీ కొల్లాపురమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని, ముత్తినేని రాజగోపాల్, టీడీపీ సీనియర్ నాయకులు

**కళ్యాణదుర్గం స్ జనవరి 14**



అడుగడుగునా ఘన స్వాగతం పలికిన గ్రామస్థులుకొల్లాపురమ్మను దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు అందుకున్న ఎమ్మెల్యేఅనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం పాలవెంకటాపురం గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ కొల్లాపురమ్మ దేవి జాతర మహోత్సవానికి గ్రామస్థుల ఆహ్వానం మేరకు జాతరకు విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కి, వారి మిత్రుడు ముత్తినేని రాజగోపాల్ కి టీడీపీ సీనియర్ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలకు అడుగడుగునా ఘన స్వాగతం గ్రామస్థులు, టీడీపీ నాయకులు. అనంతరం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, ముత్తినేని రాజగోపాల్, టీడీపీ నాయకులు అమ్మవారి ఆలయానికి చేరుకుని శ్రీశ్రీశ్రీ కొల్లాపురమ్మ అమ్మవారికి పట్టు చీర, పూలమాలలు సమర్పించి మొక్కులు చెల్లించి అమ్మవారికి దర్శనం చేసుకొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి గ్రామంలోని మండల పార్టీ అధ్యక్షుడు పాలబండ్ల శ్రీరాములు, పాలబండ్ల సురేంద్ర బీఎస్ ఎన్ ఎల్ అడ్వైజరీ కమిటీమెంబర్ అమర రామ్మోహన్ చౌదరి, అమర పాతిరెడ్డి, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు అమర గంగిరెడ్డి, పాలబండ్ల లోకేష్, అమర చెన్నకేశవ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వడ్డే నారాయణ, బోయ నారాయణ, గొల్ల శివ యాదవ్ తదితరులు ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను ఆప్యాయంగ పలకరించి వారి ఆతీత్యం స్వీకరించారు.మండల పార్టీ అధ్యక్షులు శ్రీరాములు ఇంట్లో విందు ఆరగించారు

# జీరాయితీ భూములు పై కన్నేసిని భూ చోరులు.... లబో దిబోమంటున్న భూ యజమాన్యలు

అమ్మేసిన భూమి పై కబ్జా కు తెగబడ్డ కబ్జారాయుళ్ళు

**విశాఖపట్నం జనవరి 14**



మొన్నటు వరకు ప్రభుత్వ భూములకే రక్షణ లేదనుకుంటే ఇప్పుడు అన్ని పత్రాలు ఉన్న రెవిన్యూ రికార్డ్స్ ఉన్నప్పటికి జిరాయితీ భూములకు కూడ రక్షణ లేకుండా పోతుంది. గ్రేటర్ విశాఖపట్నం నగర పరిధి లో రాను రాను భూమికి రెక్కలు రావడంతో కబ్జారాయుళ్లు బరితెగిస్తున్నారు. ఇటీవల నాడు అమ్మిసిన భూమి పై మాకు హక్కు ఉందని తెగబడుతున్న గంట్ల ముసలయ్య వారసులు రమణమూర్తి తో పాటు ఇతర కబ్జా రాయుళ్ళు గెద్దల్ల వాలిపోతు బరితెగిస్తున్నారు.., వివరాల్లోకి వెళ్తే గాజువాక మండలం దువ్వాడ సమీపంలోని మంగళపాలెం ప్రాంతంలో నివాసం ఉంటున్న తాము చట్టబద్ధంగా కొనుగోలు చేసిన భూమిలోకి వెళ్లనీయకుండా అడ్డుకుంటున్నారని బాధితులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని సిరసపల్లి అప్పారావు, అమరపిన్ని తాతారావు, వెంకట రమణ, మడక వరహాలు వాపోయారు.దువ్వాడ గ్రామం సర్వే నెం.130/6 లోని భూమిని ఈ ఏడాది మార్చి 19న తాము 800 చదరపు గజాల మేర అగ్రిమెంట్ చేసుకున్న అనంతరం గంట్ల ముసలయ్య కుటుంబసభ్యులు పూర్వం కొన్న భూమి ఎంత, అమ్మిని భూమి ఎంత.., అనే విషయం పై నకలు, ఇ సి లు తదితర పత్రాలు పరిశీలించి, లీగల్ వెరిఫికేషన్ చేసుకొని తదుపరి రిజిస్ట్రేషన్ చేసుకున్నామని బాధితులు తెలిపారు. ఈ ప్రక్రియలో అక్కడ ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు వెళ్తే కొందరు వ్యక్తులు తమను అడ్డుకుంటున్నారని చెప్పారు. ఈ విషయమై గత డిసెంబర్ 8న కమిషనర్ ఆఫ్ పోలీస్ (సి పి)) కు వెళ్లి పిర్యాదు చేసామన్నారు, బాధితుల పత్రాలను పరిశీలించిన అనంతరం సి పి వెంటనే స్థానిక సీ ఐ కు ఫోన్ చేసి గాజువాక రెవెన్యూ తహసిల్దార్ చే కబ్జాదారులకు 145 నోటీసులు ఇవ్వాలని తెలిపారని చెప్పారు, పలు మార్లు కబ్జాదారులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని అటు పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశామని, అధికారుల సర్వేలో భూమి తమదేనని తేలినప్పటికీ, సమస్యకు పరిష్కారం కోసం వేచి చూస్తున్నామని చెప్పారు. గత జనవరి 3 తారీకు శనివారం తిర్ధ యాత్ర నిమిత్తం వెళ్ళటం జరిగిందని మరల వచ్చేసరికి ఆ కబ్జా రాయుళ్ళు రాత్రులు దొంగ తనంగా వచ్చి సిమెంట్ ఫోల్స్ వేసి గుండాయిజం చేస్తున్నారని వాపోయారు..ఈ విషయం పై బాధితులు కబ్జా దారులకు బయపడి వెంటనే 112 ఫోన్ చేసామన్నారు.వెంటనే స్పందించిన దువ్వాడ లా అండ్ ఆర్డర్ పోలీస్ సిబ్బంది సంఘటా స్థలానికి ఆ నాడు వచ్చి దర్యాప్తు చేశారని చెప్పారు. 113/1976 పూర్వం అమ్మేసి చాలా రిజిస్ట్రేషన్ లు దాఖలు పడినప్పటికీ భూమి పై మరల వచ్చి గంట్ల ముసలయ్య వారసులమని మాపై దౌర్జన్యం, గుండాయిజం చేయటం తగదని ఆవేదన వ్యక్తం చేశారు.

# అంగరంగ వైభవంగా గోదా రంగనాయకుల కళ్యాణం

**గాజువాక జనవరి 14**



జీవీఎంసీ 65వ వార్డు బానోజీ తోట గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసం నెలరోజులు తిరుప్పావై నిర్వహించి భోగి రోజు గోదా రంగనాయకుల కళ్యాణం ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ఈరోజు అత్యంత కడు రమణీయంగా వేద పండితులు శ్రీమత్ కందాడ విజయ సారధి గారు ఎంతో రమణీయంగా కళ్యాణం నిర్వహించారు. కళ్యాణం లో పాల్గొన్న భక్తులకు గోదాదేవి కళ్యాణ ఘట్టం అంత వివరంగా తెలియజేశారు. కళ్యాణ అనంతరం స్వామి వారికి తీర్థ ప్రసాదాలు వితరణలో జరిగినది. ప్రతి సంవత్సరం ధనుర్మాసంలో గోదాదేవి కళ్యాణం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు



తెలియజేశారు. ఉత్తర ఆంధ్రాలో ఉత్తర ద్వారంలో వెలసిన దేవాలయం ఇది రెండవది. స్వామివారిని ఏడు వారాలు మూడు పులి కట్టి పూజించిన వారికి కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ పోషకాలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు, రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు..శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి.

**పోలవరం జనవరి 14**



క్రీడాకారులకు, రాష్ట్ర ప్రజలకు, నాయకులకు, అధికారులకు ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారంసంక్రాంతి సంబరాలు, పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న కొవ్వాసు జగదీశ్వరి ప్రజలతో మమేకమై సరదాగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలనిబెట్టింగులు జోలికి పోకుండా పందాలను ఆస్వాదించాలని సూచించారు. సంక్రాంతి పండుగకు గత దశాబ్దాల కాలం నుండి కోడిపందాలు ఆనవాయితీగా వస్తున్నాయని వాటిని జూదంగా కాకుండా ఒక వినోదంగా మాత్రమే చూడాలని ఆమె కోరారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగ రోజులు ప్రజలు కుటుంబ సభ్యులతో సాంప్రదాయ క్రీడలు ఆడుకుంటూ ఆనందంగా గడపాలని సూచించారు.

# మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ని కలిసిన టిడిపి మండల అధ్యక్షులు మంగిన కొండ..

**పోలవరం జనవరి 14**



సంక్రాంతి పండగకు తమ స్వగ్రామైన పోలవరం మండలం పోలవరం గ్రామానికి విచ్చేసిన మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్, ప్రముఖ వ్యాపారవేత్త పెంటపాటి లక్ష్మణస్వామి నిఆయన నివాసంలో పోలవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంగిన వెంకటరమణ (కొండ) బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పండ్లు అందించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో పోలవరం మండలానికి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గా పెంటపాటి లక్ష్మణ్ స్వామి చేసిన సేవలను మంగిన కొండ కొనియాడారు. పోలవరం పంచాయతీని అభివృద్ధి పథంలోకి తీసుకెళుతున్న మంగిన కొండాను అభినందిస్తూ పంచాయతీని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని లక్ష్మణ స్వామి కోరారు

# స్వగ్రామంలో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు..

**పోలవరం జనవరి 14**

పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు స్వగ్రామమైన



పోలవరం మండలం ప్రగడపల్లి పంచాయతీ మామిడిగుంది స్వగ్రామంలో బుధవారం సంక్రాంతి సంబరాలు ఆనందంగా ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు పాల్గొని భోగిమంట వెలిగించి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. గ్రామస్తులకు, ప్రజలకు, నాయకులకు, అధికారులకు అందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండగకు స్వగ్రామానికి విచ్చేసిన బోరగం శ్రీనివాస్ కు గ్రామస్తులు, మహిళలు పూలతో ఘనస్వాగతం పలికారు. గిరిజన సాంప్రదాయ నృత్యాలతో, డాన్సులతో, ఆటపాటలతో గ్రామస్తులతో ఆనందంగా గడిపారు. సంక్రాత్రి పండగ సొంత గ్రామానికి చెందిన ప్రజలతో బంధుమిత్రులతో కుటుంబ సభ్యులతో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ,తన చిన్ననాటి రోజులు గుర్తుకొచ్చాయని బొరగం శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, గ్రామ పెద్దలు, పిల్లలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తుగ్గలి మండల ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు .తెలిపిన



. తెదేపా యువ నాయకులు మిద్దె వెంకటేష్ యాదవ్..

**తుగ్గలి జనవరి 14**

మకరసంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో ఆనందంగా సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని తెదేపా యువ నాయకులు మిద్దె వెంకటేష్ యాదవ్ , అన్నారు. భోగభాగ్యాలు ఇచ్చే భోగి, సరదాలను పంచే మకర సంక్రాంతి, కమ్మనైన కనుమను సరదాగా సంతోషంగా జరుపుకోవాలని కోరుతూ నాయకులకు, అధికారులకు, మండల ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మకరసంక్రాంతి వేళ ప్రజాలం దరికీ మంచి జరగాలని, రైతులకు పాడి పంటలు అభివృద్ధి కావాలని కోరారు.

# సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళకు ముగ్గుల పోటీలు...



మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా మహిళలకు ఎర్రగుడి గ్రామానికి యోగి నంద స్వామీజీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు, మహిళలు యువతలు ఈ పోటీలో ఉత్సాహంగా ముగ్గులు వేసి పోటీల్లో గెలుపొందిన మహిళలకు 1500 రూపాయలు విలువచేసే చీరలను ముగ్గుల పోటీల్లో గెలిపిన వారికి 15 మందికి మహిళలకు చీరలు అందజేసిన నట్లు ఆయన తెలిపారు.

# భోగిమంటల్లో కార్మిక జీవోలు దగ్ధం..

**పత్తికొండ జనవరి 14**



పత్తికొండ పట్టణంలో బుధవారం స్థానిక మడ్డి గేరి నందు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బజ్జులు , సికామని, ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టాన్ని మార్చి విబి జి రాంజీ పేరున కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోలను మరియు పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర, ఆధ్వర్యంలో 29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకువచ్చిన జీవోలను భోగిమంటల్లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో వలసలు వెళ్లకుండా నియంత్రించాలన్న సదుద్దేశంతో వామపక్షాల ఆధ్వర్యంలో చేసిన పోరాటాల వల్ల 2005 లో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టం రూపకల్పన చెందిందని అది కాస్త విబి జి రాంజీ పేరుతో పతకంగా మార్చడం అలాగే 29 చట్టాలను రద్దుచేసి చికాగో నగరంలో కార్మికుల రక్తంలో నుండి పుట్టిన ఎనిమిది గంటల పని విధానాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకువచ్చిన జీవోలను మాకు వద్దు అంటూ భోగిమంటల్లో కాల్చి వేయడం జరిగిందని ఇలాంటి జీవోలను కేంద్ర ప్రభుత్వం వెనక్కు తీసుకోకుంటే దేశవ్యాప్తంగా కార్మికులు కర్షకుల ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఉరుకుందు, రామాంజనేయులు, బజారు హమాలీలు గ్రామీణ ఉపాధి హామీ పథకం మహిళలు పాల్గొన్నారు.

## శబరిమలలో మకరజ్యోతి దర్శనం




తిరువనంతపురం: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శబరిమలలో మకరజ్యోతి దర్శనం ఇచ్చింది. పొన్నాంబల మేడుపై మకరజ్యోతి దర్శనమిచ్చింది. మకరజ్యోతి దర్శనానికి భక్తులు భారీగా తరలి వచ్చారు. దాంతో శబరిమల స్వామియే శరణం అయ్యప్ప శరణుఘోషతో మార్మోగిపోయింది. శబరిమలలో ప్రతి ఏడాది దర్శనమిచ్చే మకరజ్యోతికి ప్రత్యేకత ఉంది. ప్రతి ఏడాది సంక్రాంతి వేళ శబరిమల కొండలకు ఎదురుగా ఉన్న పొన్నాంబలమేడుపై మకరజ్యోతి దర్శనమివ్వనుంది. ఈ ఏడాది జనవరి 14న మకరజ్యోతి దర్శనం ఇవ్వనుంది. ఈరోజు సాయంత్రం 6:30 నుంచి 6:45 గంటల మధ్య మకరజ్యోతి కనిపించింది.. అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు పొందడానికి ఇది అత్యంత అనుకూలమైన సమయం. మకరజ్యోతిని ప్రత్యక్షంగా చూసేందుకు లక్షలాది అయ్యప్ప భక్తులు శబరిమలలో ఎదురుచూస్తుండగా, కోట్లాది మంది భక్తులు వివిధ మాధ్యమాల ద్వారా పరోక్షంగా వీక్షించారు.

## ప్రముఖ సింగర్ జుబీన్ గార్గ్ కేసులో బిగ్ ట్విస్ట్



సింగపూర్: అస్సాంకు చెందిన ప్రముఖ గాయకుడు జుబీన్ గార్గ్ ఇటీవల సింగపూర్‌లో ప్రమాదవశాత్తూ మరణించిన సంగతి తెలిసిందే. ఆయన మృతిపై అనుమానాలు వ్యక్తమవుతోన్నవేళ ఈ కేసు కీలక మలుపు తిరిగింది. జూబీన్ గార్గ్‌ది హత్య కాదని సహజమరణమేనని సింగపూర్ పోలీసులు కోర్టుకు తెలిపారు. లైఫ్ జాకెట్ ధరించకపోవడం వల్లే దుర్ఘటన చోటు చేసుకుందని పేర్కొన్నారు. గతేడాది జుబీన్ నార్త్ ఈస్ట్ ఇండియా ఫెస్టివల్ కోసం సింగపూర్ పర్యటనకు వెళ్లారు. పర్యటనలో భాగంగా యాట్ పార్టీకి ఒకరోజు ముందు స్విమ్మింగ్ చేస్తుండగా ప్రాణాలు కోల్పోయారు. అయితే, జుబీన్‌ది సహజ మరణం కాదని, హత్య చేసి ఉంటారని పలువురు అనుమానం వ్యక్తం చేశారు. ఇదే అంశంపై భారత్‌లోని అస్సాం పోలీసులు,సీఐడీ విభాగం పలువురిని అదుపులోకి తీసుకుంది. సింగపూర్ పోలీసులు సైతం కేసు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో తాజాగా, కేసు దర్యాప్తు పూర్తి చేసిన సింగపూర్ పోలీసులు కరోనర్ కోర్టుకు రిపోర్టును అందించారు. రిపోర్టులో 'యాట్ పార్టీకి ముందు రోజు జూబీన్ స్విమ్మింగ్‌కి వెళ్లి ప్రాణాలు కోల్పోయినట్లు నిర్ధారించారు. స్విమ్మింగ్‌కు ముందు లైఫ్ జాకెట్ ధరించారు. కానీ స్విమ్మింగ్ వెళ్లిన తర్వాత లైఫ్ జాకెట్‌ను వద్దన్నారు. రెండు సార్లు లైఫ్ జాకెట్ ధరించాలని నిర్వాహకులు కోరారు. అందుకు జుబీన్ తిరస్కరించారని, స్విమ్ చేస్తూ ప్రాణాలు కోల్పోయినట్లు కోర్టుకు తెలిపారు.

## వెంటనే ఇరాన్ వీడండి.. భారత పౌరులకు హెచ్చరిక..



**న్యూఢిల్లీ,:** ఇరాన్‌లో కొనసాగుతున్న రాజకీయ అస్థిరత, హింసాత్మక నిరసనలు మరియు భద్రతా పరిస్థితుల దృష్ట్యా, భారత ప్రభుత్వం తన పౌరులకు ఒక హెచ్చరిక జారీ చేసింది. ఇరాన్‌లోని అన్ని భారతీయ పౌరులు-విద్యార్థులు, యాత్రికులు, వ్యాపారవేత్తలు లేదా పర్యాటకులు-అందుబాటులో ఉన్న మార్గాలను ఉపయోగించి వీలైనంత త్వరగా దేశం విడిచి వెళ్లాలని టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం కోరింది. జనవరి 5, 2025న భారత ప్రభుత్వం జారీ చేసిన సలహాకు ఈ సలహా పొడిగింపు అని రాయబార కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది.. ఇరాన్‌లో నిరంతరం మారుతున్న పరిస్థితుల దృష్ట్యా , వాణిజ్య విమానాలు సహా అందుబాటులో ఉన్న ఏదైనా రవాణా మార్గం ద్వారా భారతీయ పౌరులు ఇరాన్‌ను విడిచి వెళ్లాలని సూచించారు. ఇరాన్‌లో ఉన్న అన్ని భారతీయ పౌరులు మరియుౠ×ూలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, ఎటువంటి నిరసనలు లేదా రద్దీగా ఉండే ప్రాంతాలకు దూరంగా ఉండాలని మరియు పరిస్థితిపై తాజా పరిస్థితుల కోసం స్థానిక మీడియాను ఫాలో కావాలని భారత రాయబార కార్యాలయం తెలిపింది.. భారత పౌరులు తమ ప్రయాణ మరియు ఇమ్మిగ్రేషన్ పత్రాలన్నింటినీ -- పాస్‌పోర్ట్‌లు మరియు గుర్తింపు కార్డులు వంటివి -- ఎల్లప్పుడూ తమ వద్ద ఉంచుకోవాలని.. తక్షణమే అందుబాటులో ఉండాలని రాయబార కార్యాలయం కోరుతోంది. వారికి ఏదైనా సహాయం అవసరమైతే వెంటనే భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని కూడా వారు కోరారు. ఇక, భారత రాయబార కార్యాలయం కూడా అత్యవసర నంబర్లను జారీ చేసింది. రాయబార కార్యాలయం ప్రకారం, భారత పౌరులు ఈ క్రింది మొబైల్ నంబర్లను సంప్రదించవచ్చు: ౦989128109115, ౦989128109109, ౦989128109102, మరియు ౦98932179359 నంబర్లను సంప్రదించాలని పేర్కొంది.. కాగా, ఇటీవలి ఇరాన్‌లో విస్తృత నిరసనలు, హింస మరియు భద్రతా చర్యలు జరిగాయి, దీనివల్ల విదేశీ పౌరుల భద్రత గురించి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇరాన్‌పై సైనిక చర్య తీసుకుంటామని అమెరికా బెదిరిస్తూనే ఉన్న విషయం విదితమే..

## వాణిజ్య ఒప్పందంపై శుభవార్త.. జైశంకర్ కీలక ట్వీట్



**న్యూఢిల్లీ,:** భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై కీలక అడుగులు పడుతున్నట్లుగా తెలుస్తోంది. గత కొద్ది రోజులుగా వాణిజ్య ఒప్పందంపై రెండు దేశాల మధ్య చర్చలు తర్జన భర్జన జరుగుతున్నాయి. చర్చలు ఫలించకపోవడంతో ఇరు దేశాల మధ్య దూరం నడుస్తోంది. ప్రస్తుతం అంతంత మాత్రంగానే సంబంధాలు ఉన్నాయి. ఇలాంటి తరుణంలో విదేశాంగ మంత్రి జైశంకర్ ఆసక్తికర ట్వీట్ చేశారు. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోతో మంచి సంభాషణ జరిగినట్లుగా జైశంకర్ పేర్కొన్నారు. వాణిజ్యం, కీలక ఖనిజాలు, అణు సహకారం, రక్షణ, ఇంధనం గురించి చర్చించినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా ఇతర విషయాలపై కూడా ఒకరితో ఒకరు సంప్రదింపులు జరుపుతూ ఉండాలని అంగీకరించినట్లుగా స్పష్టం చేశారు. త్వరలోనే రెండు దేశాలు ఒక కీలక నిర్ణయం తీసుకోబోతుందని వెల్లడించారు. వాణిజ్య అంశాలపై ఇరుపక్షాలు చర్చిస్తామని అమెరికా రాయబారి సెర్గియా గోర్ వెల్లడించిన ఒక రోజు తర్వాత జైశంకర్-మార్కో రూబియో మధ్య వాణిజ్య చర్చలు జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవలే భారత్‌లో అమెరికా రాయబారిగా సెర్గియా గోర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ.. ట్రంప్-మోడీ మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని.. త్వరలోనే ట్రంప్ భారత్‌కు వస్తారని పేర్కొన్నారు. మొత్తానికి రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడుతున్నట్లుగా కనిపిస్తోంది. గతేడాది ట్రంప్ రెండోసారి అధికారంలోకి రాగానే ప్రపంచ దేశాలపై వాణిజ్య యుద్ధం ప్రకటించారు. తొలుత భారత్‌పై 25 శాతం సుంకం విధించగా.. అనంతరం రష్యా దగ్గర చమురు కొనుగోలు చేస్తున్నందుకు మరో 25 శాతం సుంకం విధించారు. దీంతో భారత్‌పై 50 శాతం సుంకం విధించినట్లు అయింది. తాజాగా ఇరాన్‌తో సంబంధాలు కొనసాగించే దేశాలపై అదనంగా మరో 25 శాతం సుంకం విధించారు. దీంతో భారత్‌పై 75 శాతం సుంకం విధించినట్లైంది. ప్రస్తుతం రెండు దేశాల మధ్య వాణిజ్య చర్చలు నడుస్తున్నాయి.

# భారత ప్రజలమైన మేము...



## పుస్తక ప్రపంచం

1946 డిసెంబర్ 9న సరిగ్గా 11 గంటలకు న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ హాల్‌లో రాజ్యాంగ సభ మొదటి సారిగా సమావేశమైంది. ఈ సభలోని సుమారు 300 మంది సభ్యులు నేరుగా ప్రజల ద్వారా ఎన్నికైనవారు కాదు. బ్రిటిష్ ఇండియా ప్రావిన్సుల్లోని శాసనసభలు ఎంపిక చేసినవారు. మూడేళ్లలో 5,546 పేజీల చర్చలు జరిపి, ఈ రాజ్యాంగ సభ 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆమోదించింది. 1950 జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చింది. అప్పుడు ఈ మొత్తానికైన ఖర్చు రూ.47 లక్షలు. అయితే ఈ రాజ్యాంగ సభకు వెలుపల రాజ్యాంగం కోసం పడిన భిన్న ఆరాటాలను వివరించే పుస్తకం: 'అసెంబ్లింగ్ ఇండియాస్ కాన్‌స్టి ట్యూషన్'. ఈ 400 పేజీల పుస్తకం ఒకప్పుడు దేశాన్ని పట్టిన రాజ్యాంగ జ్వరాన్ని కళ్లకు కడుతుంది. రాజ్యాంగ ప్రక్రియలో కేవలం మేధావులు మాత్రమే పాల్గొనలేదనీ, ఇంకా 'ఇండియా'గా రూపు దిద్దుకోని భారత నేల నలుమూలలలో ఉన్న సకల జనాలు చురుగ్గా పాలుపంచుకున్నారనీ చెబుతారు రచయితలు. స్వతంత్ర భారతంలో తామెలాంటి పాలన కోరుకుంటున్నారో బలూచిస్తాన్ నుంచి బెజ వాడ వరకు వేలాది మంది పౌరులుగా, సంఘాలుగా, పార్టీలుగా, అధికార ప్రతినిధులుగా, ట్రేడ్ యూనియ న్లుగా తమ సంతకాలతో, వేలిముద్రలతో పంపిన అభ్యర్థనలను, అభిప్రాయాలను తవ్వితీసి, ఈ ఉత్సాహపూరిత ప్రజా కోణాన్ని అంతే ఆసక్తికరంగా వెల్లడించారు రచయితలు. ఉదాహరణకు గౌహతి నుంచి నలిన్‌కాంత బర్కాకటి పంపిన చిన్న కాగితం రాజ్యాంగ సభ సచివాలయానికి 1947 జనవరి 8న అందింది.'రాజ్యాంగ విషయాల్లో తన అజ్ఞానాన్ని మన్నించమంటూనే', ఏ శాసనసభ్యుడినైనా ఎప్పు డైనా 'రీకాల్' చేసే హక్కు ఓటర్లకు ఉండాలని అతడు రాశాడు. అంటరానితనాన్ని నిర్మూలించకుండా సమైక్య భారతదేశం సాధ్యం కాదని వజీరిస్తాన్‌లోని బన్నూ నుంచి ప్రజా ప్రతినిధి కోటూ రామ్ కోరాడు. మహిళలకు సమాన హక్కులు; మరణశిక్ష రద్దు; జైనులు, బేనె ఇజ్రాయెలీ యూదులతో సహా మైనా రిటీల హక్కులు; నగర బాలురతో సమానంగా గ్రామీణ పిల్లల హక్కుల లాంటివే కాదు, 'చెవిటి మూగ' వారికి ప్రత్యేక గ్యారంటీలు, విశ్వకర్మలకు ఫీజుల్లో రాయితీలు కోరుతూ కూడా లేఖలు అందాయి. విచిత్రంగా తమ లేఖల ద్వారా రాజ్యాంగ సభకు జనమే చట్టబద్ధత కల్పించారంటారు రచయితలు.

### 'ఆచరణాత్మక' కారణాల వల్ల, తొలుత

రాజ్యాంగ చర్చలను రహస్యంగానే ఉంచదలిచిన పెద్దలు ఈ ప్రజాబాహుళ్యపు ఒత్తిడితో రాజ్యాంగం ఏ రూపం తీసుకుంటుందో బహిరంగపరచదలిచారు. 1948 ఫిబ్రవరి 26న ప్రచురించిన డ్రాఫ్ట్ కాన్‌స్టిట్యూ షన్(ఆంగ్లం) బెస్ట్‌సెల్లర్‌గా నిలిచింది. వెల: ఒక్క రూపాయి. ఇది చెల్లించలేనివాళ్లు అణాతో 24 పేజీల సారాంశం చదువుకోవచ్చు. వారంలోనే దీన్ని దాదాపు అన్ని భారతీయ భాషల్లోకి అనువదించడానికి అనుమ తులు కోరుతూ లేఖలు రాసాగాయి. కె.జి.చౌబాల్ అనే మరాఠీ జర్నలిస్టు 'మాతృదేశ సేవ' కోసం తన సేవలను వాడుకోవాలని రాశాడు. ఈ పుస్తకం వెల్లడించే మరో కోణం, 'ఇండియన్ యూనియన్'కు సమాంతరంగా, అప్పటికి స్వతంత్రంగానే ఉండదలిచిన సంస్థానాల్లో కూడా రాజ్యాంగ రచన ఎలా జరిగిందో వివరించడం. సంస్థానాలకు రాజ్యాంగ సభ 93 ప్రాతినిధ్య స్థానాలను ఇచ్చిన ప్పటికీ, తమను తాము ప్రజాస్వామీకరించుకోవడంలో భాగంగా అవి ఈ ప్రక్రియ చేపట్టాయి. రాంపూర్ పాలకుడు తన ప్రజలకు భావస్వేచ్ఛతో సహా తొమ్మిది ప్రాథమిక హక్కులను ప్రసాదించాడు. రత్‌లామ్ రాజ్యాంగం ఉచిత ప్రాథమిక విద్యను రాజ్య బాధ్యతగా పేర్కొంది. 'మేము ఇప్పటివరకు తమ సొంత రాజ్యాంగాన్ని రూపొందించుకున్న 75 సంస్థా నాలను గుర్తించాం' అంటారు రచయితలు. ఇంకా న్యాయమూర్తులు ఎలా భాగమయ్యారు; ట్రూమన్‌తో సహా అమెరికా, యూకే, ఐర్లాండ్, కెనడా నాయకులు, న్యాయనిపుణుల ఫీడ్‌బ్యాక్ తీసు కోవడం ద్వారా రాజ్యాంగపు ఫస్ట్ డ్రాఫ్ట్ రూపొందించిన సర్ బి.ఎన్.రావు ఇండియా రాజ్యాంగాన్ని 'ప్రపంచ వేదిక'కు ఎలా పరిచయం చేశారు; ఈశాన్య రాష్ట్రాల్లోని గిరిజనులు తమ హక్కుల కోసం ఎలా నిల బడ్డారు లాంటి అంశాలను విపులంగా చర్చించిన ఈ పుస్తకం రాజ్యాంగపు బహుముఖ పార్శ్వా?వలను తెలుసు కోగోరేవారికి ఆసక్తి కలిగిస్తుంది. కోట్ల మంది ఆశలను ఒక దగ్గర గుదిగుచ్చడం ఎంత దుర్భరమో, అబ్బు రమో కూడా అర్థమవుతుంది. తర్వాతి రాజ్యాంగ సవరణలు ఈ ప్రజా చైతన్యపు కొనసాగింపే!

# అగ్నిజ్వాల... శబ్దఘోష!

కోనసీమ గడ్డపై మళ్లీ మంటలు ఎగసిపడుతున్నాయి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండ గ్రామంలో సోమవారం ఉదయం మోరి--5వ నంబర్ బావి వద్ద బీభత్సమైన శబ్దంతో బ్లోఅవుట్ ఉబికి, గ్యాస్ ఎగదన్నుతూ భారీ ఎత్తున మంటలు వ్యాపించటంతో సమీప గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనల్లో పడ్డారు. మంగళవారం మధ్యాహ్నానికి బ్లోఅవుట్ తీవ్రత తగ్గినా మరికొన్ని రోజులు ఇది కొనసాగుతుందని ఓఎన్‌జీసీ అధికారులు చెబుతున్న మాట. సహజ వాయువు వెలికితీత కోసం ఇనుప గొట్టాలతో డ్రిల్లింగ్ చేస్తున్నప్పుడు రాతిపొర తగిలితే ఆ గొట్టం ద్వారా బాంబింగ్ జరపడం అలవాటు. ఆ క్రమంలోనే ఒక్కసారిగా సహజ వాయువు పెల్లుబికి ప్రమాదానికి దారితీస్తుంది. ఇది మొదటిసారేమీ కాదు. చిన్నవో, పెద్దవో ఇలాంటి ఉదంతాలు అడపా దడపా చోటుచేసుకుంటూనే ఉన్నాయి. 1993లో కొమరాడలో తొలిసారి ప్రమాదం జరగ్గా 1995 జనవరిలో పాశర్లపూడి 19ఏ బావిలో డ్రిల్లింగ్ సమయంలో బ్లోఅవుట్ సంభవించి 65 రోజులపాటు కోనసీమను హడలెత్తించింది. 2014లో మామిడికుదురు మండలం నగరం గ్రామంలోని గెయిల్ కంపెనీ పైపులైన్ పగిలి గ్యాస్ విడుదలై 22 మంది ప్రాణాలు కోల్పోగా, 18 మంది తీవ్రంగా గాయపడ్డారు. చిన్నవే కావొచ్చుగానీ... అటుతర్వాత కూడా ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. అదృష్టవశాత్తూ ప్రస్తుత ఉదంతంతో సహా దాదాపు అన్నీ జనం అప్రమత్తంగా ఉన్న వేళ సంభవించినవే. కానీ ఆదమరిచి నిద్రిస్తున్నవేళ జరిగితే జనం ప్రాణాలు ఏం కావాలి? మంగళవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో డ్రిల్లింగ్ చేస్తుండగా ఒక్క సారిగా సహజ వాయువు ఎగదన్నిందనీ, ఆకాశాన్నంటేలా మంటలు వ్యాపించాయనీ మీడియా కథనం. క్షణాల్లో ఆ ప్రాంతంలో గ్యాస్ అలుముకోవటంతో చుట్టూ ఉన్న గ్రామాల్లోనివారు ఇళ్లకు తాళాలేసి ప్రాణభయంతో పిల్లాపాపల్ని తీసుకుని పరుగులు పెట్టారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో వెంటనే పోలీసులొచ్చినా ఓఎన్‌జీసీ సిబ్బంది మాత్రం గంటన్నర తర్వాతగానీ రాలేదని జనం చెబుతున్నారు. తరచు సమస్యలెదురవుతున్నా, ప్రమాదం జరిగే ప్రాంతాలు జనావాసాలకు దగ్గరగా ఉంటున్నా ఏటా వేలకోట్ల రూపాయల విలువైన చమురు, సహజ వాయువులను తోడేస్తున్న సంస్థలు భద్రత విషయంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. సమస్య ఉత్పన్నమైనప్పుడు తక్షణం తీసుకోవాల్సిన వరస చర్యలేమిటో సిబ్బందికి కనీస అవగాహన ఉందా? అక్కడి నుంచి మాయంకావటం తప్ప ఇంకేమీ తెలియదా? వెంటనే ఎవరెవరికి సమాచారం అందించాలో, నిపుణులైనవారు అనుసరించాల్సిన విధివిధానా



లేమిటో రూపొందాయా? అవసరమైన ఉపకరణాలేమైనా అక్కడ అందుబాటులో ఉన్నాయా? జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం(ఎన్‌డీఆర్ఎఫ్)ను ఈ కార్యకలాపాలు జరిగే ప్రాంతాలకు సమీపంగా ఉంచారా? స్థానికులకు ఎప్పటికప్పుడు తగిన సమాచారం ఇచ్చే వ్యవస్థలుండాలి. గోప్యత పాటిస్తే అనవసర వదంతులు వ్యాపిస్తాయి. ఒకప్పుడు ఓఎన్‌జీసీ ఆధ్వర్యంలోనే కార్యకలాపాలన్నీ సాగేవి. ఇప్పుడు ప్రైవేటు సంస్థల ప్రమేయం పెరిగింది. చేసేది ఎవరైనా నిర్లక్ష్యం సహించరానిది. కోనసీమ గర్భంలో అపురూపమైన సహజ వనరులు నిక్షిప్తమై ఉన్నాయని తెలిశాక స్థానికులు సంతోషించారు. ఉద్యోగావకాశాలతోపాటు, అభివృద్ధి పనులు కూడా చకచకా మొదలవుతాయని ఆశించారు. కానీ జరిగిందంతా వేరు. అంతంతమాత్రంగా ఉన్న రహదారులు భారీ వాహనాల రాకతో దెబ్బతిన్నాయి. సున్నితమైన పర్యావరణం కొంచెం కొంచెంగా దెబ్బతింటూ కొబ్బరి, వరి దిగుబడి తగ్గిపోయిందని రైతులు చెబుతున్న మాట. చమురు, గ్యాస్ వెలికితీశాక ఆ ఖాళీలోకి సముద్ర జలాల ఊట చేరి బావుల్లో నీరు ఉప్పగా మారిందంటున్నారు. జల, వాయు కాలుష్యాలు ప్రజారోగ్యంపై కలగజేస్తున్న ప్రభావం ఏమిటో ప్రభుత్వాలు ఆరా తీసినట్టు లేదు. తెలంగాణలోని సింగరేణిలో తవ్వే బొగ్గుపై వచ్చే ఆదాయంలో 50 శాతం వాటా రాష్ట్ర ప్రభుత్వానికిస్తుండగా చమురు, సహజవాయువుల నుంచి లభించే ఆదాయంలో ఆంధ్రప్రదేశ్‌కి ఇస్తున్నదెంత? కోనసీమకు దక్కుతున్నదేమిటి? ఈ బ్లోఅవుట్ చల్లారిన తర్వాతైనా ప్రభుత్వమూ, ప్రజాప్రతినిధులూ దీనిపై దృష్టి పెట్టాలి. భవిష్యత్తులో ఇలాంటి ఉదంతాలు చోటుచేసుకోకుండా చూడాలి.

# కాలుష్యం కోరలు తీసేదెలా?

సంకల్పం ఉంటే దేన్నయినా సాధించవచ్చంటారు. అది కొరవడటం దేశ రాజధాని నగరానికి శాపంగా మారింది. కనుకనే కాలుష్యం అక్కడి నుంచి కదలనంటున్నది. ఈ సంగతి తెలిసే సుప్రీంకోర్టు ధర్మాసనం బుధవారం వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ (సీఏక్యూఎం)ను తీవ్రంగా తప్పుబట్టింది. ప్రధాన కాలుష్య కారకాలను గుర్తించి, ఏయే పరమాణువులు ఏ మేరకు కారణమవుతున్నాయో, వాటిని అరికట్టడానికి ఏం చేయాలో చెప్పాలని కోరింది. మనం పీల్చే గాలితోపాటే నైట్రేట్‌లూ, సల్ఫేట్‌లూ, కర్బనాలు, కాడ్మియం, పాదరసం వంటి అత్యంత ప్రమాదకర పరమాణువులు ఊపిరితిత్తుల్లో ప్రవేశిస్తున్నాయి. నెత్తురుతోపాటే శరీరమంతటా ప్రవహిస్తున్నాయి. ఇవన్నీ గుండెపోటు, ఊపిరితిత్తుల క్యాన్సర్, నవజాత శిశు మరణాలూ తదితర దారుణాలకు కారణమవు తున్నాయి. అయినా అన్ని వ్యవస్థలూ కాలుష్యాన్ని ఆషామాషీగా తీసుకుంటున్నాయి. వివిధ అధ్యయనాలు చెబుతున్న దాన్నిబట్టి ఢిల్లీ వరకూ చూస్తే వాహనాల కాలుష్యమే అధికం. ఆ తర్వాత వరసగా పారిశ్రామిక ఉద్గారాలు, నిర్మాణరంగం వల్ల వెలువడే ధూళి, పంట వ్యర్థాలు తగలబెట్టినందువల్ల వచ్చే పొగ ఉంటాయి. కానీ నిర్దిష్టమైన డేటా లేనందువల్ల అరికట్టడం విషయంలో వెనకబడిపోతున్నాం. రెండు దశాబ్దాల క్రితం చైనా రాజధాని నగరం బీజింగ్ పరిస్థితి ఇదే. 2008లో బీజింగ్ ఒలింపిక్స్ జరుగుతున్న సందర్భంగా ఆ దేశం తొలిసారిగా కాలుష్యంపై రణభేరి మోగించింది. పలు తాత్కాలిక చర్యలు ప్రారంభించారు. అటుతర్వాత అయిదేళ్లపాటు అధ్యయనాలు నిర్వహించారు. వాటితోపాటే ప్రయోగాత్మకంగా వివిధ రకాల విధానాలు అమల్లోకి తెచ్చారు. ప్రధాన కాలుష్య కారకాలను గుర్తించారు. వాటి తీవ్రత ఆధారంగా వర్గీకరించారు. వాతావరణంలో అతి సూక్ష్మ ధూళి కణాల(పీఎం 2.5)ను సాధ్యమైనంత మేర తగ్గించాలని సంకల్పించారు. అటు తర్వాత 2013లో అయిదేళ్ల జాతీయ కార్యాచరణ పథకం రంగప్రవేశం చేసింది. బొగ్గు ఆధారిత బాయిలర్లను మూసివేయాలని నిర్ణయించటంతోపాటు ప్రజా రవాణా వ్యవస్థను అంచెలంచెలుగా మెరుగుపరిచారు. వివిధ పరిశోధనల ద్వారా కొత్త సాంకేతికతల్ని ఆవిష్కరించారు. హరిత ఇంధన వాడకమే వీటన్నిటి ధ్యేయం. కనుకనే అత్యంత కాలుష్య ప్రాంతాలుగా గుర్తించినవి కాస్తా నాలు గేళ్లలో గణనీయంగా మెరుగుపడ్డాయి. ఈ మెరుగుదల 35 శాతంపైగా ఉంది. మధ్యలో కరోనా మహమ్మారి



విరుచుకుపడినా కాలుష్యంపై పోరు ఎక్కడా తగ్గలేదు. చైనా మాత్రమే కాదు... మనకన్నా బాగా వెనకబడిన ఫిలిప్పీన్స్, పెరూ, ఉరుగ్వే వంటి దేశాలు సైతం కాలుష్యాన్ని అరికట్టడంలో మెరుగైన విజయాలు సాధించాయి. ఒక్క ఢిల్లీ అనేమిటి... హైదరాబాద్ మొదలుకొని పది నగరాల వరకూ దాదాపు ప్రతిచోటా ఏడాది పొడవునా కాలుష్యం బుసలు కొడుతోంది. ఢిల్లీలో గురువారం సాయంత్రానికి వాయు నాణ్యత సూచీ(ఏక్యూఐ) 328 (విపత్కరం)గా ఉన్నదని వెల్లడైందంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉన్నదో ఊహించుకోవచ్చు. 2022 జూలైలో సీఏక్యూఎం వెలువరించిన నివేదిక రవాణారంగం, పారిశ్రామిక ఉద్గారాలు, విద్యుత్ ప్లాంట్‌లు, వ్యర్థాల్ని తగలబెట్టడం, నిర్మాణరంగ పనుల వల్ల వెలువడే ధూళి వగైరాలు ప్రధానంగా కాలుష్యానికి కారణమవుతున్నాయని గుర్తించింది. కానీ వాటిని అరికట్టడానికి లేదా వాటి తీవ్రత తగ్గించటానికి జరిగిన కృషేమీ లేదు. ఈ విషయంలో తీసుకోవాల్సిన చర్యలేమిటో సూచించాలంటూ గత నెల 17న సీఏక్యూఎంను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇప్పుడు మళ్లీ మరోసారి చెప్పాల్సివచ్చింది. సీఏక్యూఎం ఒక్కటే దీన్ని సాధించటం సాధ్యంకాదు. అన్ని విభాగాలూ కలిస్తేనే సమస్యపై పోరాడటానికి వీలవుతుంది. కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని సీఏక్యూఎం పర్యవేక్షణలో ట్రాఫిక్ పోలీస్, రవాణా విభాగం, మున్సిపాలిటీలు, కాలుష్య నియంత్రణ సంస్థలు సమన్వయంతో పనిచేసేలా నిర్దిష్టమైన విధానం రూపొందించాలి. పకడ్బందీ కార్యాచరణ ఉండాలి. పొరుగునున్న చైనా నిర్దిష్టమైన కాలపరిమితి పెట్టుకుని లక్ష్యాన్ని సాధించగలిగినప్పుడు... మనకన్నా వెనకబడిన దేశాలు సైతం చేసి చూపిస్తున్నప్పుడు మనం ఎందుకు విఫలమవుతున్నామని ప్రశ్నించుకోవాలి. ఎక్కడ లోటుపాట్లున్నాయో సమీక్షించుకుని సరిచేసుకోవాలి.

## అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండాలి



టెహ్రాన్ : ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం బుధవారం తాజా ఉత్తర్వులు జారీ చేసింది. భారత పౌరులు ఇరాన్‌లో అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండాలని హెచ్చరించింది. యాత్రికులు, విద్యార్థులు సహా భారత పౌరులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నిరసనలు మరియు ప్రదర్శనలు జరిగే ప్రాంతాలకు దూరంగా ఉండాలని హెచ్చరించింది. అందుబాటుల్లో ఉన్న మార్గాల్లో దేశాన్ని వీడాలని సూచించింది. అత్యవసరమైన సమాచారం కోసం భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని పేర్కొంది. పాస్‌పోర్ట్స్, గుర్తింపు కార్డులు సహా ప్రయాణ, ఇమ్మిగ్రేషన్ పత్రాలను వెంట తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేసింది. తాజా పరిణామాలపై అప్‌డేట్ కోసం స్థానిక మీడియాను అనుసరించాల్సిందిగా సూచించింది. భారత విదేశాంగ శాఖ సైతం హెచ్చరికలు జారీ చేసింది. భారత పౌరులను ఇరాన్‌కు ప్రయాణించవద్దని సూచించింది. తదుపరి నోటీసు వచ్చేవరకు ఈ ఆ దేశానికి ప్రయాణించవద్దని కోరింది. దేశవ్యాప్తంగా ఆందోళనల్లో 2,000మందికి పైగా మరణించిన సంగతి తెలిసిందే.

## సంక్రాంతి, మాఘబిహు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ : ప్రధాని మోడీ ప్రజలకు మకరసంక్రాంతి, మాఘ బిహు మరియు పొంగల్ శుభాకాంక్షలు తెలిపారు. మకర సంక్రాంతి శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ.. భారతీయ సంస్కృతి – సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే నువ్వులు, బెల్లం తీపితో నిండిన ఈ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం,శ్రేయస్సు, విజయం నింపాలని కోరారు. సూర్యుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన ప్రార్థించారు. అస్సాంతో పాటు ఈశాన్య రాష్ట్రాలు నేడు మాఘ బిహు పండుగను జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. పొంగల్ పర్వదినం సందర్భంగా తమిళనాడు ప్రజలకు కూడా శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ పండగ రైతులు, వారి కుటుంబాల జీవితాల్లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. ఈ పండగ మనల్ని పోషించే వారికి కృతజ్ఞతలు తెలియజేయడం, తద్వారా మన సమాజాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రజలు ఆత్మవిశ్వాసం, ఆశావాదాన్ని కలిగివుండాలని పేర్కొన్నారు. ఈసంవత్సరం ప్రజలందరికీ శ్రేయస్సు, సానుకూలత మరియు మంచి ఆరోగ్యం కలిగి ఉండాలని తెలిపారు.

## ఎక్కడున్నా పట్టుకొస్తాం..
## తప్పు చేయకపోతే ఎందుకు భయపడుతున్నారు?



హైదరాబాద్ : ఒక మహిళా ఐఏఎస్ అధికారిపై వ్యక్తిగత విమర్శలు చేసిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఈ కేసులో మీడియా ప్రతినిధుల అరెస్టుపై సీపీ స్పందించారు. "మీడియా ప్రతినిధులు విచారణకు సహకరించాలి. నిందితులు ఎక్కడున్నా పట్టుకొస్తాం. ఓ టీవీ ఛానెల్ సీఈవో ఎక్కడ ఉన్నారు? పిలిస్తే.. విచారణకు రావాలి కదా. రిపోర్టర్లు ఎందుకు పారిపోతున్నారు. అప్పటికప్పుడు ఫ్లైట్ టికెట్లు బుక్ చేసుకుని బ్యాంకాక్ పారిపోయేందుకు ప్రయత్నిస్తేనే అదుపులోకి తీసుకున్నాం. మరో రిపోర్టర్ విచారణకు వస్తానని చెప్పి సెల్ ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకున్నారు. అందుకే వారిని అరెస్ట్ చేసి విచారిస్తున్నాం. త్వరలోనే అన్ని వివరాలు వెల్లడిస్తాం అంతా చట్ట ప్రకారమే చేస్తాం. చట్టం తనపని తాను చేసుకుపోతుంది. ప్రజా జీవితంలో విమర్శలు సహజం. విమర్శలు సహేతుకంగా ఉండాలి. ఎలాంటి ఆధారాలు లేకుండా మహిళా అధికారిపై వ్యక్తిగత విమర్శలు చేయడం క్రూరత్వమే. మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తున్నారు. మహిళా అధికారులపై అసత్య కథనాలు ప్రసారమైతే వాళ్లు సమాజంలో ఎలా పనిచేయగలుగుతారు. మహిళా అధికారులను కించపరుస్తూ వార్తలు ఎలా రాస్తారు. అందరూ ఆత్మ విమర్శ చేసుకోవాలి.సీఎంపై అవమానకర వార్తలు వేయడంతో మరో కేసు నమోదైంది. ఈ రెండు కేసులకు సంబంధించి సిట్ విచారణ జరుపుతోంది"అని సీపీ తెలిపారు.

## బాబూ.. ఓటుకు నోటు కేసు భయమా?: కాకాణి



నెల్లూరు: చంద్రబాబు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నిలిపివేయడం నిజమా కాదా? అని ప్రశ్నించారు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ విషయంలో రైతుల్లో గందరగోళం నెలకొన్నదని కాకాణి చెప్పుకొచ్చారు. ప్రశ్నిస్తే ఓటుకు నోటు కేసు తిరిగి లోడుతారు అని చంద్రబాబుకు భయం పట్టుకుంది అంటూ విమర్శలు గుప్పించారు మాజీ మంత్రి కాకాణి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'రహస్య ఒప్పందంతో చంద్రబాబు రైతు ప్రయోజనాలు తాకట్టు పెట్టి ద్రోహిగా మారాడు. కలత చెందిన రైతులను మరింత రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు. టీడీపీ నేతలను సూటిగా ప్రశ్నిస్తున్నాం. చంద్రబాబు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నిలిపివేయడం నిజమా..? కాదా?. రేవంత్ రెడ్డి అడగటంతో చంద్రబాబు ఈ చర్యలకు పాల్పడటం నిజం కాదా?. అసెంబ్లీ వేదికగా రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఖండిస్తారు ఏమో అనుకుంటే సమర్థించుకునే పరిస్థితికి వచ్చారు. 20 టీఎంసీల నీళ్ళు పోతే ఏంటి అని రివర్స్ లో మాట్లాడటం విడ్డూరంగా వుంది. రాయలసీమ లిఫ్ట్ రైతులకు ఒక ఇన్సూరెన్స్ లాంటిది అని ఆలోచించి వైఎస్ జగన్ ఆ ప్రాజెక్టు చేపట్టారు. నేడు సంజీవనీ లాంటి రాయలసీమ లిఫ్ట్ ను స్వప్రయోజనాల కోసం చంద్రబాబు తాకట్టు పెట్టాడు. పోతిరెడ్డిపాడు నుండి పూర్తి స్థాయిలో నీటిని ఉపయోగించున్న పరిస్థితి లేదు. రైతులు చంద్రబాబు, కూటమి ప్రభుత్వంపై ఉమ్మేస్తున్నా పట్టించుకోవడం లేదు. కల్వకుర్తి సామర్థ్యం పెంచుకుంటే నోరు మెదపలేదు. తెలంగాణ ప్రభుత్వం 8 టీఎంసీలు అధికంగా వినియోగించుకుంటున్నా నోరు మెదపటం లేదు. ప్రశ్నిస్తే ఓటుకు నోటు కేసు తిరిగి లోడుతారు అని చంద్రబాబుకు భయం. చంద్రబాబు సీఎం అయ్యాక తెలంగాణ ప్రభుత్వం ఏపీ రైతులకు ద్రోహం తలపెట్టడం ప్రారంభించారు. అడ్డదారుల్లో నీటి ప్రాజెక్టు నిర్మాణాలు చేపడుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నుండి నీటిని తరలించుకుంటున్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ నిలుపుదలతో రాయలసీమతో పాటు నెల్లూరు, కొంత ఒంగోలు రైతాంగం కూడా నష్టపోతున్నారు ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ కు మూడు సార్లు అవకాశం వచ్చినా ఉపయోగించుకోలేదు. రాయలసీమ, మిట్ట ప్రాంతాల రైతాంగం కోసం ఆలోచన చేసిన నాయకులు వైఎస్సార్, జగన్ మాత్రమే' అని చెప్పుకొచ్చారు.

# మరో ప్రపంచం పిలుస్తోంది



నిన్నటితో పాత సంవత్సరం ముగిసింది. నేడు మన జీవితంలోకి కొత్త ఏడాది ప్రవేశించింది. ఎప్పటిలాగే పేద, మధ్య తరగతి మదిలో ఉదయించే ప్రశ్నలెన్నో- ఈసారైనా దేశం ఊపిరి పీల్చుకుంటుందేమోనన్న చిన్న ఆశ. ప్రజలే కేంద్రంగా పాలన మారుతుందేమోననే ఆశ. రాజ్యాంగం, ప్రజా స్వామ్యం, న్యాయం వంటి మౌలిక సూత్రాలకు మళ్లీ అర్థం దొరుకుతుందే మోననే ఆశ. ప్రజలెదుర్కొంటున్న సమస్యలు యాదృచ్ఛికం కాదు. అవి ఏలికలు అనుసరిస్తున్న విధానాల ఫలితం. ఆ వాస్తవ పరిస్థితులను ఎదుర్కోకుండా ముందుకు నడవడం అసాధ్యం. ఈ కొత్త సంవత్సరం మన ముందుంచిన సత్యం కఠినమే. ప్రజాస్వామ్యం పేరుతో అధికారిక కేంద్రీ కరణ బలపడుతోంది. మతం పేరుతో విభజన రాజకీయం రాజ్యమేలు తోంది. పేదల 'ఎజెండా' వెనక్కిపోతోంది. కార్పొరేట్ ప్రయోజనమే ముందుకొస్తోంది. ఈ పరిస్థితుల్లో దేశం ఎలా నడవాలి? ఇదే కొత్త సంవత్సరపు అసలు ప్రశ్న. ప్రతిఒక్కరూ నిల్చున్నచోటే ఉండకూడదు. ప్రశ్నతో, సంఘీ భావంతో, ఆశయాన్ని భుజాన వేసుకుని కదలాలి ముందుకు. ఇవాళ దేశం నిలిచిన మలుపులో భయం అలవాటుగా మారింది. అన్యాయం సాధారణమయ్యింది. అస మానత అభివృద్ధిగా ముస్తాబయింది. ప్రశ్న దేశద్రోహంగా ముద్రించ బడింది. వీటన్నింటిని ఎదిరించి నిల బడాలి. విద్యార్థులు తమ భవిష్య త్తును కేవలం పోటీపరీక్షల గదుల్లో వెతకడం మానాలి. ఆలోచించే శక్తిని, ప్రశ్నించే ధైర్యం పెంచుకోవాలి. మేధావులు, బుద్ధిజీవులు తటస్తత ముసు గులో దాగిపోవడం సరికాదు. మౌనం కూడా రాజకీయ వైఖరేనన్న నిజాన్ని గుర్తించాలి. మహిళలు భద్రత కోసం వేడుకునే స్థితి ఉండకూడదు. ఉద్యో గులు, కార్మికులు, తమ హక్కులు దయాదాక్షిణ్యాలు కాదని, అవన్నీ పోరా టాలతోనే సాధ్యమని గుర్తించాలి. రైతులు విధానాల ముందు తలవంచ కుండా సంఘటితంగా నిలబడాలి. ప్రజాస్వామ్యంలో మార్పు పైనుంచి కిందికి రాదు, కిందినుంచే పైకి వస్తుంది. ప్రజాస్వామ్యం ఓటుతో ముగిసేది కాదు, అది ప్రతిరోజూ జరిగే పోరాటం. ఈ పోరాటం విధ్వంసం కోసం కాదు, ఇది రాజ్యాంగాన్ని కాపాడుకునే యాత్ర. ఇది రైతు మద్దతు ధరకు, కార్మికుని హక్కుకు, విద్యార్థి చైతన్యానికి, మహిళా గౌరవానికి అర్థం చేకూర్చే ప్రస్థానం. దేశం తీవ్రమైన అసమానతల మధ్య ఊగిసలాడుతోంది. ఒక సామాన్య కుటుంబం కొత్త ఏడాదిని సంబరాలతో కాదు- లెక్కలతో స్వాగతిస్తోంది. జీతం ఎంత పెరిగిందో కాదు, ఖర్చులు ఎంత పెరిగాయో ముందు చూసుకుంటున్నది. పిల్లల ఫీజులు, ఇంటి అద్దె, కరెంటు బిల్లు, నిత్యావసర ధరలు- ఇవే వారి ఆర్థిక బడ్జెట్. ప్రభుత్వాల అభివృద్ధి మాటలు టీవీల్లో కనిపిస్తాయి, వేదికలపై వినిపిస్తాయి. కానీ, ఈ కుటుంబానికి బడ్జెట్ అంటే ప్రభుత్వాలు వల్లించే గణంకాలు కాదు, నెలవారి ఖర్చు. ఉద్యోగ భద్రత, ఆరోగ్య వ్యయం, చదువుకు రుణం, పింఛన్ మీద అనిశ్చితి. ఏ చిన్న జబ్బు వచ్చినా మొత్తం బడ్జెట్ కూలి పోతుందన్న ఆందోళన. అయినా ఈ కుటుంబమే పన్నులు కడుతోంది. చట్టాన్ని పాటి స్తోంది. దేశం బాగుండాలని ఆశిస్తోంది. ఆశలు వ్యక్తిగతం కావు, ఇవి దేశపు ఆరోగ్య సూచికలు. ఒక పేదవాడు మరింత పేదరికంలోకి కూరుకుపోవడం పాలనావైఫల్యం. ఒక కుటుం బం భయంతో, అప్పులతో, అభద్రతతో బతుకుతుంటే- అది అభివృద్ధి కానే కాదు. పెట్టుబడిదారి సమాజం మనిషిని కేవలం వినియోగదారునిగా మార్చిన దుస్థితికి అద్దం. అభివృద్ధి అనే మాట దేశంలో ఎంతగట్టిగా వినిపిస్తున్నా, పేదరికం మాత్రం మౌనంగా కేకలు వేస్తూనేవుంది.నిరుద్యోగుల కల చెదిరి పోతోంది. రైతుకు రుణభారమే మిగిలిపోతోంది. దళితులు, ఆదివాసులు, మైనార్టీలపై 'అభద్రత' కత్తి వేలాడుతూనే ఉంది. రాజ్యాంగం స్థానంలో రాజకీయ అహంకారం పెరుగుతోంది. ఈ సమయంలో కొత్త సంవత్సరం సంఘీభావం, సంస్కరణలను కోరుతోంది. దేశ భవిష్యత్తు వ్యక్తిగత కలలతోనే కాదు, సామూహిక చైతన్యంతో నిర్మితమవు తుంది. ప్రశ్న.. నేరం కాదు. నిరసన.. దేశద్రోహం కాదు. ఇవి మనకు రాజ్యాంగమిచ్చిన హక్కులు. వాటిని వినియోగించు కోకపోతే ప్రజాస్వామ్యం కాగితాలకే పరిమితమవుతుంది. అందుకే ప్రజలు ఓటేసి మౌనంగా ఉంటామంటే కుదరదు, ఆ దశను దాటాలి. ప్రశ్నించడం, నిరసించడం, ఐక్యంగా నిలబడ టం- ఇవే దేశాన్ని ముందుకు నడిపే శక్తులు. మీడియా కూడా కార్మికుడి చెమటను, రైతు కన్నీటిని, యువత ఆశలను, మహిళల శ్రమను వార్తలుగా కాదు- విలువలుగా చూపిస్తూ ముందుకు పోవాలి. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికీ ఒకేలా రావచ్చు.కానీ, బాధ్యతలు మాత్రం ఒక్కోవర్గానికి ఒక్కోలా ఉంటాయి. కొత్త ఏడాదంటే పాత అన్యాయాలను మర్చిపోవడం కాదు, వాటిని మార్చే సంకల్పం. ఈ సందర్భంగా శ్రీశ్రీ మాటల్ని ఒక్కసారి మననం చేసుకోవాలి.

## పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ దాడి!





నాటో కూటమి దేశాల మద్దతు చూసుకొని రెచ్చిపోతున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఏకంగా రష్యా అధ్యక్షుడు పుతిన్ నివాసాలలో ఒకదాని మీద డ్రోన్లతో దాడికి ప్రయత్నించాడు. ఒక వైపు శాంతికి తాను సిద్ధమంటూనే పరిస్థితిని మరింత సంక్లిష్టం కావించేందుకు పూనుకున్నాడు. పశ్చిమ దేశాలు సృష్టించిన ఉక్రెయిన్ సంక్షోభం గురువారం నాడు 1,407వ రోజులో ప్రవేశించింది. ఆది-సోమవారాలలో 91 దీర్ఘశ్రేణి డ్రోన్లను కూల్చివేసినట్లు మాస్కో పేర్కొన్నది. దీనికి ప్రతీకారంగా దాడుల తీవ్రత పెంచుతామంటూ రష్యా స్పందించింది. దీన్ని ఉక్రెయిన్ ఉగ్రదాడిగా పేర్కొన్నది. యుద్ధంలో ఎవరు గెలుస్తారన్నది పక్కన పెడితే ఇరుపక్షాలకూ తీవ్ర-నష్టమని యుద్ధాల గత చరిత్ర చెబుతున్నది. శాంతిప్రతిపాదనల్లో తొంభైశాతం ఆమోదించటానికి సిద్ధంగా ఉన్నాయని, అయితే పది శాతం అంశాలు విఫలం కావటానికి కూడా దోహదం చేయవచ్చని జెలెన్‌స్కీ చెప్పాడు. ఆ పదిశాతంలోనే తమ దేశంతో పాటు ఐరోపా భవితవ్యం ఆధారపడి ఉందని కూడా అన్నాడు. 'సావిత్రీ..నీ పతి ప్రాణం తప్ప వరాలు కోరుకోమని" యమ ధర్మరాజు చెప్పిన కథ తెలిసిందే. పదిశాతం ప్రతిపాదనలు కూడా అలాంటి కీలకమైనవే. తమ భద్రతకు ముప్పు కలగకుండా తమ షరతుల మీద శాంతి ఒప్పందం జరగాలని రష్యా పట్టుబడుతున్నది. ఒప్పందానికి అంగీకారమే గాని తమ దేశ భూభాగాన్ని ఫణంగా పెట్టటానికి సిద్ధం కాదని జెలెన్‌స్కీ చెబుతున్నాడు. అదే పదిశాతంలో కీలకాంశం. ఉక్రెయిన్ మిలిటరీని పరిమితం చేయాలని, దాని గడ్డపై ఏ విదేశీ బూట్ల చప్పుళ్లు వినిపించకూడదని పుతిన్ కరాఖండిగా చెప్పాడు. కనీసం 30 నుంచి 50ఏండ్ల పాటు అమెరికా సేనలు తమదేశంలో తిష్టవేసి రక్షణ కల్పించాలని ట్రంప్‌ను జెలెన్‌స్కీ కోరినట్లు వార్తలు.మరోవైపు ఉక్రెయిన్ ప్రాధాన్యతల జాబితా పేరుతో అమెరికా నుంచి ఆయుధాలు కొనుగోలు చేసేందుకు ఇప్పటికే 24దేశాలు 4.3బిలియన్ డాలర్ల మేర చందాలు ఇచ్చాయని, ఒక్క డిసెంబరు లోనే 150 కోట్ల మేర వచ్చా యని జెలెన్‌స్కీ చెప్పాడు. ఒప్పందం చేసుకోవటానికి సిద్ధ పడుతూ ఇదేం పని? మంటను మరింతగా ఎగదోసేందుకు ఐరోపా పూనుకుందన్నది స్పష్టం. నెపాన్ని పుతిన్ మీద నెట్టేందుకు పెద్ద ఎత్తున పశ్చిమ దేశాల మీడియా ఎంతగా ప్రచారం చేసినా ఇలాంటి చర్యలతో అది వృథాప్రయాసే అవుతుంది. పుతిన్ నివాసంపై తాము దాడి చేసినట్లు రష్యా చెప్పటం దాడులను మరింతగా పెంచేందుకు సాకు అని జెలెన్‌స్కీ గుండెలు బాదుకుంటున్నాడు.తాము దాడి చేయలేదని కావాలంటే అమెరికా, ఐరోపా దేశాలను అడగండని అమాయకత్వం నటిస్తున్నాడు. గత నాలుగేండ్లలో నాటో కూటమి దేశాల ఆయుధాలు, సమాచారంతో రష్యా భూభాగాలపై అనేక దాడులు చేసినట్లు ఈ పెద్దమనిషే ప్రకటనలే కాదు, దృశ్యాలను కూడా లోకానికి చూపించిన సంగతి తెలిసిందే. గతంలో ఉక్రెయిన్ చేసిన దాడులు, రష్యా తిన్నదెబ్బలు నిజమే అని ప్రచారం చేసిన వారు ఇప్పుడు జెలెన్‌స్కీ సేనలు ఏమీ చేయ లేదంటే ఎవరైనా నమ్ముతారా? తన నివాసంపై దాడి యత్నం తర్వాత పుతిన్ దెబ్బకు దెబ్బతీయాలని తన సేనలను ఆదేశించాడు. దానికి ప్రతిగా రష్యాపై మరిన్ని దాడులకు పాల్పడితే అడ్డుకొనేందుకు, కీలక మౌలిక సదుపాయాల రక్షణకు రిజర్వు బలగాలను రప్పించేందుకు మిలిటరీకి అధికారమిచ్చాడు. చలికాలం ముగిసిన తర్వాత భారీ ఎత్తున దాడులకు పాల్పడే అవకాశం ఉంది. బలహీనమైన శాంతి ఒప్పందం మీద తాను సంతకం చేసేది లేదని, అది పోరును మరింతగా ఎగదోసేందుకే దారి తీస్తుందని నూతన సంవత్సర సందేశంలో జెలెన్‌స్కీ చెప్పాడు. జరుగుతున్న పోరులో విజయం తమదేనని, యుద్ధవీరులకు మద్దతివ్వాలని పుతిన్ కొత్త ఏడాది సందేశంలో పిలుపునిచ్చాడు. జెలెనెస్కీ, బ్రిటన్, జర్మనీ, ఫ్రెంచి అధికారులతో ఫలవంతమైన చర్చలు జరిపినట్లు అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ బుధవారం నాడు చెప్పాడు. ఒకవైపు సంప్రదింపులు జరుగుతుండగానే దాడులు, ప్రతిదాడులు జరిగాయి, ఎవరూ తగ్గలేదు. పొమ్మనకుండా పొగపెట్టి నట్లుగా విద్యుత్ వంటి వ్యవస్థలను ధ్వంసం చేయటం, మెల్లమెల్లగా ఉక్రెయిన్ ప్రాంతాలను స్వాధీనం చేసుకొనే ఎత్తుగడలతో రష్యా ముందుకు పోతున్నది.నాటో దేశాల కూటమి మరింతగా ఉక్రెయిన్‌కు ఆయుధాలు ఇచ్చి పోరును కొనసాగించాలని చూస్తున్నది.రెండవ ప్రపంచపోరు తర్వాత ఐరోపా గడ్డమీద ఇంతటి దీర్ఘయుద్ధం జరగలేదు, ఎలా ముగుస్తుందో, ఈ ఏడాదిలో ఏ పరిణామాలకు దోహదం చేస్తుందో అనూహ్యమనే చెప్పాలి!

# శీతకాలం కోత పెట్టగ...




చల్లదనం గురించీ, వేడి గురించీ ఒక్కోసారి మన ఊహల్ని తలకిందులు చేస్తూ, మాటలకు మనమిచ్చే అర్థాలను సవరించుకోవలసిన పరిస్థితులు ఎదురవుతాయి. ఈ శీత ఋతువులో అదే జరుగుతోంది. శీతవాయువు కోతకత్తిగా మారి శరీరాన్ని నిలువునా కోసి చలికారం అద్దుతోంది. మండువేసవిని మించి, రోజంతా చలి దహిస్తోంది. బతుకైనా, బాగైనా మితిలోనే ఉందనీ, అతి అన్నిటా అనర్థానికే దారి తీస్తుందనీ మళ్ళీ మళ్ళీ గుర్తు చేస్తోంది. ఈ ఏడాది దేశంలో అనేకచోట్ల సాధారణ ఉష్ణోగ్రత గణనీయంగా పడిపోయి చలిగాలుల ఊపేస్తాయని వాతావరణ శాఖ ముందే హెచ్చరించింది. భూమి చరిత్రలోనే కానీ, మానవ చరిత్రలోనే కానీ ఋతుగమనం హఠాత్తుగా తూకం తప్పి బతుకులను తలకిందులు చేసిన ఘట్టాలు అసంఖ్యాకం. చరిత్రకెక్కినవి కొన్నే. సాధారణ శకం 536లో అగ్నిపర్వతాలు బద్దలై యూరప్, మధ్యప్రాచ్యం, ఆసియా లలో ఆకాశాన్ని అంధకారంతో కప్పేసి అతి శీతల వత్సరాలను సృష్టించాయి. అది అసాధారణ స్థాయిలో హిమపాతానికీ, కరవు కాటకాలకూ, మానవ, జంతు మరణాలకూ దారితీసింది. యూరప్‌తో సహా పలుచోట్ల 1300--1850 మధ్యకాలాన్ని చిన్నపాటి మంచుయుగంగా లెక్కించారు. 1709లో యూరప్‌లో విస్తారమైన ప్రాంతాలు మంచు భూములుగా మారిపోయి, అనేక ప్రాణాలకు సమాధులయ్యాయి. 1783--84లో ఉత్తర అమెరికాలో విపరీత శైత్యం తీవ్ర దుర్భిక్షానికీ, చివరికి ఫ్రెంచి విప్లవానికీ దారితీసింది. 1816లో వేసవే లేకుండా పోయింది. 1963లో బ్రిటన్‌లో, 1972లో ఇరాన్‌లో, 2008లో అఫ్గానిస్తాన్‌లో హిమపాతాలూ, చలిగాలులూ పెద్ద సంఖ్యలో ప్రాణాలు హరించాయి. శిశిరం శివతాండవం చేస్తూ కరవు కాటకాలతో జీవజాలాన్ని ఆకుల్లా రాల్చి వేయడం గమనిస్తే శ్రీశ్రీ 'దేశచరిత్రలు' కవిత గుర్తొస్తుంది. అంతా తన ప్రయోజకత్వమే అనుకుంటూ మనిషి స్థాపించిన సామ్రాజ్యాలు... 'ఇతరేతర శక్తులు' లేస్తే పేకమేడల్లా పడిపోయా యంటాడాయన. అలాగే, మౌర్య సామ్రాజ్యంలో తలెత్తినట్టు చెబుతున్న పన్నెండేళ్ళ దుర్భిక్షానికి అతిశీతల వాతావరణమో, లేదా అలాంటి మరేదైనా 'ఇతరేతర' శక్తో కారణం కావచ్చు. అప్పుడు భద్రబాహుడనే జైనముని జైన సంఘాన్ని వెంట బెట్టుకుని దక్షిణ భారతానికి తరలివచ్చాడనీ, చక్రవర్తి చంద్రగుప్తుడు కూడా సింహా సనాన్ని త్యజించి దక్షిణాపథనికి వచ్చాడనీ చరిత్ర చెబుతోంది. సమతూకపు ఋతుగమనానికీ, భూమ్మీద జీవజాలం మనుగడకూ ఉన్న పీటముడి ఎలాంటిదో -- ఆ తూకం హఠాత్తుగా తారుమారైనప్పుడే తెలిసి వస్తుంది. శీతర్తువు కరుణించి తగినంత వెచ్చదనాన్ని జోడించినప్పుడు, పోతన భాగవతంలో వర్ణించినట్టు మన్మథుడు విరహులకు హేమంతం అడుగుపెట్టినట్టు గబ్బున తోపించి అదేపనిగా వేధిస్తూ అర్ధాంగి నులివెచ్చని ఆలింగన సౌఖ్యం వైపు నడిపిస్తాడు. హాలుడు 'గాథసప్తశతి'లో అభివర్ణించినట్టు, ఆ భరోసాతోనే భర్త పశువులను కొనుక్కోడానికి పైబట్టను అమ్ముకుంటాడు. 'చలి వడి కించే శైశిర కాలం వస్తూపోతూ దాగుడుమూతల క్రీడలాడుతవి మీ నిమిత్తమే'నంటూ మహాకవి శ్రీశ్రీ శైశవగీతిని ఆలపిస్తాడు. అదే శీతర్తువు ఒకింత గతి తప్పిందా... అస్తిత్వమే అల్లకల్లోలమైపోతుంది. చలిగాలుల విజృంభణకు శాస్త్రవేత్తలిప్పుడు వివిధ కారణాలు ఎత్తి చూపుతున్నారు. పసిఫిక్ మహాసముద్రంలో సంభవించే వాతావరణ పరిస్థితులూ, మధ్యధరా సముద్ర ప్రాంతంలో సంభవించే అలజడులూ చల్లని ఉత్తరపు గాలుల్ని సృష్టించి హిమాలయాల మీదుగా వ్యాపింపజేస్తాయంటున్నారు. శిలాజ ఇంధనాల విచ్చలవిడి వినియోగం కూడా ఉష్ణోగ్రతను కట్టడి చేసి శీతల వాయువులను సృష్టిస్తోందట. శాస్త్రజ్ఞులు చెప్పిన కారణాలు కొన్ని భాగవత కవికి అనుభవపూర్వకంగా తెలుసు. ఉత్తరపు గాలి విసురుతోందనీ, తామరలు తరిగి అంతటా మంచు నెలకొందనీ అంటాడు. సూర్యుడు శక్తిహీనుడు కావడం వల్ల హిమాలయాల నిండా మంచు పేరుకుని ఆ పేరును సార్థకం చేస్తోందని రామాయణ కవి అంటాడు. వందల కోట్ల సంవత్సరాల అస్తిత్వంలో పుడమితల్లి ఇలాంటి పురిటినొప్పులు ఎన్ని పడిందో! ఎన్ని మంచు యుగాలను చూసిందో! మన మేరకు మనం చేజేతులా వాతావరణ విధ్వంసానికి పాల్పడకుండా జాగ్రత్త పడటమే చేయవలసినదీ, చేయగలిగినదీ!

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\